ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఖమ్మం fb.com/vaartha
PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
23-2-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 23, పేజీలు : 10+4 వెల : 6.50


ఉక్రెయిన్ యుద్ధం ముగింపులో భారత్ సాయం కోరిన ఫ్రాన్స్

కేంద్రంలో వచ్చేది సంకీర్ణమే: మల్లిఖార్జున్ ఖర్గే 5లో

## పోలవరం బ్యాక్‌వాటర్ సర్వేపై జలశక్తి ఆదేశం

### తెలుగు రాష్ట్రాలకు కేంద్రం లేఖలు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి22:** ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న పోలవరం ప్రాజెక్టుపై కీలక ఆదేశాలను కేంద్రం జారీ చేసింది. ఈ మేరకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలకు కేంద్ర జలశక్తి శాఖ లేఖలు రాసింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు పోలవరం నీటిపారుదల ప్రాజెక్టుపై జనవరి 25న ఢిల్లీలో జరిగిన సమావేశాన్ని గుర్తు చేస్తూ పోలవరం ఉమ్మడి ప్రాజెక్టుపై ఇరు రాష్ట్రాలు తీసుకున్న నిర్ణయాన్ని ప్రస్తావిస్తూ పోలవరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్‌పై ఉమ్మడి సర్వే త్వరగా నిర్వహించాలని తెలుగు రాష్ట్రాలకు కేంద్ర జలశక్తి శాఖ ఆదేశించింది. ఈ విషయంలో తెలంగాణ ప్రభుత్వంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమన్వయం చేసుకోవాలని సూచించింది. పోలవరం ప్రాజెక్టును 24 మార్చిలోగా పూర్తి చేయాలని పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర జలశక్తి శాఖ సహాయ మంత్రి బిశ్వేశ్వర్ ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే గోదావరి నదికి ఇటీవల వచ్చిన వరదల కారణంగా కొంత ఆలస్యం అయ్యే అవకాశాలను కూడా ఆయన ప్రస్తావించారు. 2024 మార్చి నాటికి ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ నెట్ వర్క్‌ను జూన్ 2024 నాటికి మిగతా పనులు పూర్తి చేయడానికి షెడ్యూల్డ్ చేశారు. అయితే తెలంగాణ అభ్యంతరాలను పరిగణలోకి తీసుకుని ముంపు సమస్యలకు శాశ్వత పరిష్కారం ఈలోగా కనుగొనాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ఆంధ్ర,తెలంగాణ నీటిపారుదల శాఖ అధికారులు ఉమ్మడి సర్వే నిర్వహించి కేంద్ర జలశక్తికి నివేదికలు సమర్పించాల్సి ఉంది. జనవరి 25న ఉమ్మడి సర్వేకు ఆంధ్ర తెలంగాణ అంగీకరించినప్పటికీ ఇప్పటి వరకు పనుల్లో వేగం పెరగపోవడంతో త్వరగా సర్వే పూర్తి చేయాలని కేంద్ర జలశక్తి ఇరు రాష్ట్రాల నీటపారుదల శాఖలను ఆదేశిస్తూ లేఖలు రాసింది. పోలవరం ప్రాజెక్టు ఆలోచనకు పునాది కొన్ని దశాబ్దాల కిందట ≫2



# అసంతృప్తులకు బుజ్జగింపులు

## తుమ్మలకు ఎమ్మెల్సీ ఛాన్స్

## అభ్యర్థుల ఎంపికపై కెసిఆర్ కసరత్తు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి22:** రెండు ఎమ్మెల్సీ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను ఇప్పటికే ప్రకటించింది. దీంతో రాష్ట్రంలో ఎన్నికల వేడి మొదలైంది. త్వరలో ఖాళీ అవుతున్న వెమ్మెల్సీ స్థానాల భర్తీకి బిఆర్ఎస్ అధినేత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు భారీ కసరత్తు చేస్తున్నట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఈ ఎన్నికపై ఆయన ప్రత్యేక దృష్టి సారించారని సమాచారం. ఎన్నికల ఏడాది కావడంతో ఎమ్మెల్సీ అభ్యర్థుల విషయంలో గులాబీ దళపతి ఆచితూచి అడుగులు వేస్తున్నారు.ఏ జిల్లాలో ఎంత మంది సిట్టింగ్ ఎమ్మెల్సీలు ఉన్నారు. ప్రస్తుతం ఎమ్మెల్సీ రేసులో ఎవరున్నారన్న లెక్కలను తీసే పనిలో ముఖ్యమంత్రి కెసిఆర్ ఉన్నట్లు తెలుస్తోంది. నిజామాబాద్ జిల్లా నుంచి ఎమ్మెల్సీలుగా రాజేశ్వర్ రావు, గంగాధర్‌గౌడ్‌లు కొనసాగుతుండగా వీరిలో గంగాధర్ పదవీకాలం మార్చి నెల చివరన,రాజేశ్వర్‌రావు ఏప్రిల్ చివరన పూర్తవుతుంది. గతంలో వీరిద్దరికి పదవీకాలం రెండో దఫా పొడిగించినా ఈసారి ఆ అవకాశ: లేనట్లు సమాచారం. ఖాళీ అవుతున్న రెండు స్థానాల్లో కెసిఆర్ సిట్టింగ్‌లకు మూడో సారి అవకాశం ఇవ్వబోరని తెలుస్తోంది. అయితే ఆ జిల్లా వారికే ఈ పదవులు వరిస్తాయా? లేక వివిధ సందర్భాల్లో కెసిఆర్ ఇచ్చిన హామీ మేరకు ఇతర జిల్లాలకు ఈ పదవులు బదలా యిస్తారా? అనే అంశంపై సస్పెన్స్ నెలకొంది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ప్రస్తుతం ముగ్గురు ఎమ్మెల్సీలు ఉండగా ఇందులో స్థానిక సంస్థల కోటాలో కల్వకుంట్ల కవిత,గవర్నర్ కోటాలో రాజేశ్వర్‌రావు, ఎమ్మెల్యే కోటాలో గంగాధర్‌గౌడ్ ఎమ్మెల్సీలుగా ఉన్నారు. కవిత మినహా రాజేశ్వర్‌రావు,గంగాధర్‌గౌడ్‌ల పదవీ కాలం ముగియనుంది. ఎమ్మెల్సీలుగా ఎన్నకయ్యే ముందు రాజేశ్వర్‌రావు కాంగ్రెస్ నుంచి రాగా,గంగాధర్ తెలుగు దేశం నుంచి వచ్చి గులాబీ కండువా కప్పుకున్నారు. ఎమ్మెల్సీ హోదాలో పార్టీలో చేరిన వారికి ముందుగా ఇచ్చిన హామీ మేరకు ఈ ఇద్దరికీ సిఎం కెసిఆర్ రెండోసారి తమ పదవీ కాలాన్ని పొడిగించారు. ఇప్పటికే రెండు దఫాలు ఎమ్మెల్సీ పదవులను అనుభవించిన ఈ ఇద్దరు నేతలకు మరోసారి అవకాశం దక్కకపోవచ్చునని ప్రచారం ఉన్నా, సామాజిక బలాలను నమ్ముకున్న వీరిద్దరు తమ పదవీకాలం పొడిగిస్తారని ఇవ్విళూరుతున్నట్లు సమాచారం. కాగా, ఎమ్మెల్సీ పదవులను ఇస్తానని రాష్ట్రంలో ఆయా జిల్లాల్లో కీలకంగా పని చేస్తున్న నేతలకు కెసిఆర్ ఇప్పటికే హామీ ఇచ్చారు. ఆ కోటాలో దాదాపు 20 మందికి పైగా ఉన్నట్లు సమాచారం. ఈ ఎన్నికల సంవత్సరం కావడంతో పార్టీ బలహీనంగా ఉన్న జిల్లాలు, అసెంబ్లీ,పార్లమెంట్ నియోజకవర్గాలను గుర్తించి అక్కడ పార్టీని బలోపేతం చేసేందుకు అవసరమైన నాయకులను ఎంపిక చేసి వారికి ఎమ్మెల్సీ పదవులను ఇవ్వవచ్చునని విశ్వసనీయంగా తెలుస్తోంది. కాగా, మాజీ మంత్రి ఖమ్మం జిల్లాకు చెందిన తుమ్మల నాగేశ్వరరావుకు ఈ దఫా ఎమ్మెల్సీ ≫2



## రాష్ట్ర విభజన పిటిషన్లపై 'సుప్రీం' వాయిదా

**హైదరాబాద్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014 ప్రకారం జరిగిన రాష్ట్ర విభజనపై సుప్రీం కోర్టులో దాఖలైన పిటీషన్లపై విచారణ వాయిదా పడింది. తెలంగాణ వికాస్ కేంద్ర సహా పలువురు దాఖల చేసిన పిటీషన్లు అత్యున్నత న్యాయస్థానంలో బుధవారం విచారణకు వచ్చాయి. రాజ్యాంగ ధర్మాసనాలు కొన్ని ప్రత్యేక కేసులపై విచారణ చేపట్టిన నేపథ్యంలో సుప్రీం ఈ కేసును వాయిదా వేయిసంది. బుధ, గురువారాల్లో కేవలం నోటీసులు ఇచ్చిన పిటీషన్లు, తుది విచారణలో ఉన్న పిటీషన్లపై మాత్రమే వాదనలకు తీసుకోవాలని ఉన్నత న్యాయస్థానం ఇటీవల ప్రత్యేక ≫2



తాండూరులో మీడియాతో బండిసంజయ్

## బిఆర్ఎస్ గుండాల దాడులకు భయపడేది లేదు

### తాండూరులో మరళీకృష్ణగౌడ్ ఇంటిపై దాడి శోచనీయం

### నిందితులపై వెంటనే హత్యాయత్నం కేసు నమోదు చేయాలి: బండి సంజయ్

**తాండూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో మనుషుల ప్రాణాలకు విలువ లేకుండా పోయిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అన్నారు. కుక్కల కంటే హీనమైన పరిస్థితి నెలకొందని ఎద్దేవా చేశారు. గత రెండు రోజుల క్రితం వికారాబాద్ జిల్లా తాండూరులో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, బీజేపీ నాయకులు మురళీకృష్ణగౌడ్ ఇంటిపై బీఆర్ఎస్ నేతలు దాడిచేసిన విషయం తెలిసిందే. బుధవారం బీజేపీ రాష్ట్రఅధ్యక్షులు బండి సంజయ్ తాండూరులోని మురళీకృష్ణగౌడ్ ఇంటిని సందర్శించారు. కుటుంబసభ్యులతో మాట్లాడి జరిగిన సంఘటనపై ఆరా తీశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో మనుషుల ప్రాణాలకు విలువలేకుండా పోయిందని అన్నారు. రాజకీయాల్లో విమర్శలు, ≫2

## పారిశ్రామికవాడగా చందన్‌వెల్లి

### కాళేశ్వరం స్ఫూర్తితో పాలమూరు-రంగారెడ్డిని పూర్తి చేస్తాం..

### పరిశ్రమల స్థాపనతో యువతకు ఉపాధి: ఐటి, పరిశ్రమల మంత్రి కెటిఆర్



చందన్‌వెల్లిలో బుధవారం సెకండ్ యూనిట్ వెల్స్పన్ కంపెనీని ప్రారంభిస్తున్న మంత్రి కెటిఆర్. చిత్రంలో మంత్రి సబిత తదితరులు

**షాబాద్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** నాగర్‌గూడ నుండి శంషాబాద్ వరకు నాలుగు లైన్ల రోడ్డు రూ.100కోట్లతో నిర్మాణం చేపట్టనున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు తెలిపారు. బుధవారం రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల పరిధిలోని చందన్‌వెల్లి రెవెన్యూ పరిధిలో ఉన్న వెల్స్పన్ టెక్స్‌టైల్స్ పరిశ్రమలో వెల్స్పన్ అడ్వాన్స్‌డ్ మెటీరియల్స్ ఇండియా లిమిటెడ్ సెకండ్ యూనిట్ వెల్స్పన్ కంపెనీ ఎండీ బాలకృష్ణ గోయాంక, చైర్మెన్ జీకె గోయాంకా, వైస్ చైర్మెన్ దీపా గోయెంకాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డిలు ప్రారంభించారు. చేవేళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య ఆధ్యక్షతన జరిగన సమావేశంలో ఎంపీ రంజిత్‌రెడ్డి, జడ్పీచైర్‌పర్సన్ అనితారెడ్డి, ఎమ్మెల్యే, నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు మహేందర్‌రెడ్డి, శంబీపూర్ రాజు, పరిశ్రమల శాఖ సెక్రటరీ జయష్‌రంజన్,బుద్ధ జ్యోతిప్రకాష్, చింతన్, ముకేష్, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా హైతాబాద్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. హెచ్‌ఎండీఏ నుంచి చేవేళ్ల నియోజకవర్గంలోని చేవేళ్ల, షాబాద్, శంకర్‌పల్లి, మొయినాబాద్ మండలాల అభివృద్ధి పనులకుగాను ప్రత్యేకంగా రూ.25కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. చందన్‌వెల్లి, సీతారాంపూర్,మాచన్‌పల్లి, హైతాబాద్‌తదితర గ్రామాల రైతులు కంపెనీల ఏర్పాటు కోసం భూములు ఇచ్చిన రైతులందరికి ప్లాట్స్ ఖచ్చితంగా ఇస్తామని హామీ ఇచ్చారు. ఫార్మసిటీ తరహాలోనే ఏ రైతుకు నష్టపోకుండా ప్రభుత్వం పరిహారం అందించి, న్యాయం చేస్తుందన్నారు. చదువుకున్న యువతకు స్కిల్‌డవలప్‌మెంట్‌లో శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. యువత స్కిల్ డవలప్‌మెంట్‌పై ప్రత్యేకంగా దృష్టి సారించి ముందుకు సాగాలన్నారు. అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. రంగారెడ్డి జిల్లాలో మహేశ్వరం తర్వాత చేవేళ్ల నియోజకవర్గంలో అత్యధికంగా పరిశ్రమలు వస్తున్నాయన్నారు. ఇందులో భాగంగా చందన్‌వెల్లి పారిశ్రామికవాడగా అభివృద్ధి చెందుతుందన్నారు. భవిష్యత్‌లో మరిన్ని కంపెనీలు రాబోతున్నాయని స్పష్టం చేశారు. ఈప్రభుత్వ ప్రజల ప్రభుత్వమని స్పష్టం చేశారు. మళ్లి బీఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించేలా ప్రజలు ఆదరించాలన్నారు. ఈకార్యక్రమంలో మాజీఎమ్మెల్యే కె.ఎస్‌రత్నం,జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి, కాలె శ్రీకాంత్, మాలతీకృష్ణారెడ్డి,ఎంపీపీలు కోట్ల ప్రశాంతిమహేందర్‌రెడ్డి, విజయలక్ష్మి రమణారెడ్డి, నక్షత్రం, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు నర్సింగ్‌రావు, ప్రభాకర్, మహేందర్‌రెడ్డి, చేవేళ్ల నియోజకవర్గం యూత్ అధ్యక్షులు వనం ≫2

## అమెరికా అధ్యక్ష రేసులో భారతీయుడు వివేక్ రామస్వామి



**వాషింగ్టన్, ఫిబ్రవరి 22:** ప్రపంచంలోనే అగ్రరాజ్యం అమెరికా అధ్యక్ష ఎన్నికలకు మరోసారి రంగం సిద్ధమవుతోంది. మూడేళ్ల క్రితం అధ్యక్షుడిగా ఎన్నికైన జో బైడెన్, ఉపాధ్యక్షురాలిగా ఉన్న కమలా హ్యారిస్ పదవీకాలం ముగియనుంది. దీంతో వచ్చే యేడాది జరిగే ఎన్నికల్లో తిరిగి డెమోక్రాట్, రిపబ్లికన్ పార్టీ అభ్యర్థుల రేసు మొదలైంది. ఇప్పటికే రిపబ్లికన్ పార్టీ అభ్యర్థుల రేసు ప్రారంభమైంది. ఇందులో భారతీ య మూలాలన్న నిక్కీ హేలీ రేసులో ఉన్నట్లు ప్రకటించగా, ఇప్పుడు మరో భారతీ యుడు వివేక్ రామస్వామి కూడా ఇందవులో చేరారు. రెండుసార్లు సౌత్ కరోలినా మాజీ గవర్నర్, ఐక్యరాజ్యసమితిలో మాజీ రాయబారి అయిన హేలీ తన అధ్యక్ష ఎన్నికల ప్రచారాన్ని ప్రకటించారు. రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిత్వం కోసం తన మాజీ బాస్, అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై పోటీ చేస్తానని ఆమె ప్రకటించారు. అయితే తాజాగా అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఈ సారి భారతీయ మూలాలున్న వివేక్ రామస్వామి రేసులో ఉన్నట్లు ప్రకటించారు. రిపబ్లికన్ పార్టీ తరపున అధ్యక్ష ఎన్నికల్లో బరిలోకి దిగబోతున్నట్లు ఆయన తాజాగా ప్రకటించారు. దీంతో వివేక్ అభ్యర్థిత్వంపై రిపబ్లికన్లతో పాటు ఇతర పార్టీల్లోనూ చర్చ మొదలైంది. అమెరికా అధ్యక్ష రేసులో నిలవాలంటే అత్యంత కఠినమైన చర్చల్ని, విపక్షాల మాటల దాడుల్ని తట్టుకోవాల్సి ఉంది. అంతేకాకుండా భారీగా ≫2

## డిస్కంలవి తప్పుడు లెక్కలు?




### విద్యుత్ కొనుగోలుకు రూ.4,440 కోట్లు ఎక్కువే

### నికర ఆదాయంలో కూడా రూ.8,663 అధికం

**హైదరాబాద్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** విద్యుత్ కొనుగోలు, సరఫరా, పంపిణీ వ్యయానికి సంబంధించిన లెక్కలను ఎక్కువ చూపుతూ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు సంస్థలు (డిస్కంలు) వినియోగదారులపై భారం వేస్తున్నాయా అనే ఆరోపణలు ఉన్నాయి. ఈ విధంగానే 2022-23 ఆర్థిక సంవత్సరంలో విద్యుత్ చార్జీలు పెంచి డింస్కలు వినియోగదారులపై భారం వేయాలనే పంపిణీ సంస్థల వ్యవహారం వివాదాస్పదమవుతున్నాయి. వీటిపై ఇటీవల కాలంలో తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి (ఈఆర్‌సీ)కి ఫిర్యాదులు కూడా అందాయి. 2022-23 సంవత్సరానికి సంబంధించి కరెంటు కొనేందుకు 39,415.08 కోట్ల రూపాయలు మేర వ్యయం అవుతుందని డిస్కంలు పేర్కొనగా, వాస్తవంగా 34,974.49 కోట్ల రూపాయలు అవుతుందని లెక్కకట్టాయి. ఇందులో 4,440 కోట్ల రూపాయలను అధికంగా లెక్క చూపాయనే ఆరోపణలు ఉన్నాయి. అలాగే డిస్పాచ్ వ్యవస్థకు పెట్టే ఖర్చు, విద్యుత్ పంపిణీ, సరఫరా విషయంలో కూడా ఎక్కువ చేసి చూపించినట్లు తెలియవచ్చింది. డిస్కంల పరిస్థితి ఆధారంగా చేసుకుని నికరంగా 52,991.4 కోట్ల రూపాయలు కావాలని, అంత ఆదాయం వచ్చే అవకాశం లేనందున విద్యుత్ చార్జీలు తప్పనిసరిగా పెంచాలని ప్రతిపాదించడంపై అభ్యంతరాలు కూడా అప్పట్లో ప్రజాభి ప్రాయ సేకరణలో వెల్లడైంది. నికర ఆదాయం 44,328.31 కోట్ల రూపాయలు వస్తే సరిపోతుందని, ఈ విషయంలో కూడా డిస్కంలు 8,663 కోట్ల రూపాయలను అధికంగా లెక్కలు వేశాయని ఈ విధంగా అధికంగా లెక్కలు చూపి చార్జీలు పెంచే ప్రయత్నం చేస్తున్న డిస్కంల తీరు పారిశ్రామిక అభివృద్ధిపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆ ఫిర్యాదుల్లో పేర్కొనడం గమనార్హం. అదేవిధంగా రాష్ట్రంలో వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు పెరుగుతున్నా వినియోగం తగ్గుతున్నట్లు లెక్కలు చెబుతున్నాయని, ఈ విధంగానే 2018-19 సంవత్సరంలో దక్షిణ మండల డిస్కంల పరిధిలో వ్యవసాయ విద్యుత్ వినియోగం 12,637.78 మిలియన్ యూనిట్లు ఉంటే ఏడాది అంటే 2021-22 సంవత్సరంలో 11,647.65 మిలియన్ యూనిట్లుగా ఉంది. ఉత్తర మండల డిస్కంల పరిధిలో ఇదే కాల వ్యవధిలో 8,200 మిలియన్ యూనిట్ల నుండి 7,837 మిలియన్ యూనిట్లకు తగ్గుదల చోటు చేసుకుంది. కాగా ఏడాది గృహ వినియోగం, హైటెన్షన్ విద్యుత్ వినియోగం 7 శాతం పెరుగుతుందని డిస్కంలు అంచనా వేసి ఆమేరకు ఆదాయాన్ని లెక్కకట్టాయని, కానీ తెలంగాణలో విద్యుత్ వినియోగ వృద్ధి రేటు 2021-27 మధ్య కాలంలో 4.42 శాతమే ఉండవచ్చని కేంద్ర విద్యుత్ మండలి (సీఈఏ) తెలిపడం విశేషం. ఇక విద్యుత్ చట్టం ప్రకారం ≫2

## ఢిల్లీ మేయర్ పీఠం 'ఆప్'దే

### 34 ఓట్ల మెజార్టీతో షెర్లీ ఒబెరాయ్ ఎన్నిక



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:** దేశ రాజధాని ఢిల్లీలో హోరాహోరీగా జరిగిన మేయర్ ఎన్నికల్లో ఆప్ విజయం సాధించింది.ఆ పార్టీకి చెందిన షెల్లీ ఒబెరాయ్ బిజెపి అభ్యర్థి రేఖాగుప్తాపై 34 ఓట్ల తేడాతో గెలుపొందారు. షెల్లీ ఒబెరాయ్‌కు 150 ఓట్లు రాగా రేఖాగుప్తాకు 116 ఓట్లు వచ్చాయి. దీంతో ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఆప్ శ్రేణులు సంబరాల్లో మునిగితేలాయి. కట్టుదిట్టమైన భద్రత మధ్య నిర్వహించిన ఈ ఎన్నికల్లో కొత్త మేయర్‌గా ఎన్నికైన షెల్లీ ఒబెరాయ్‌కు ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్, డిప్యూటీ సిఎం మనీష్ సిసోడియా అభినందనలు తెలిపారు. ప్రజలు గెలిచారు. ఢిల్లీ మున్సిపల్ ఎన్నికల్లో ఆప్‌ను గెలిచింపిన కార్యకర్తలు, ప్రజలందరికీ ≫2



నిమ్స్‌లో చికిత్స పొందుతున్న పిజి విదార్థిని



విదార్థిని తండ్రి

## వైద్య విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

### సీనియర్ వేధింపులే కారణం!

### పాయిజన్ ఇంజక్షన్ తీసుకున్నట్లు అనుమానాలు


### పరిస్థితి విషమం.. హైదరాబాద్ నిమ్స్‌కు తరలింపు

**వరంగల్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** వరంగల్ కాకతీయ మెడికల్ కాలేజీలో పిజీ అనస్తీషియా వైద్య విద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించడం కలకలం రేపింది. సీనియర్ విద్యార్థి వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. హైదరాబాద్‌లో రైల్వే పోలీసు ఎస్సైగా పనిచేస్తున్న నరేందర్ కూతురు వరంగల్ కాకతీయ మెడికల్ కాలేజీలో పిజీ అనస్తీషియా చదువుతున్నారు. మూడు నెలల క్రితం కేఎంసీలో పిజి విదార్థిని చేరిన వరంగల్ ఎంజీఎంలో విధులు నిర్వహిస్తున్నారు. అయితే గత నెల నుండి ఆమెకు సీనియర్‌గా ఉన్న సైఫ్ అనే విద్యార్థి ఆమెను త్రీవంగా వేధిస్తున్నారని కుటుంబ సభ్యులకు చెప్పుకొని బాధపడుతుండగా ఈ విషయం పై కాలేజి ప్రిన్సిపాల్‌కు ఫిర్యాదు చేస్తే త్రీవ పరిణామాలు ఉంటాయని తన సీనియర్ హెచ్చరించటంతో లోలోన మదన పడుతుందని అంటున్నారు.కాగా ఇటీవల ఆమె సోదరి వివాహంకోసం 5రోజులు సెలవులపై హైదరాబాదు వెళ్లగా ఆమెకు మూడు రోజులు మాత్రమే సెలవు మంజూరు చేసి రెండ్రోజులు అబ్సెంట్ వేసినట్లు తెలిసింది. ఈ ఘటన జరిగిన తర్వాత బాధిత విద్యార్థిని ముభావంగా ఉంటోంది. ఎంబీబీఎస్‌లో ఏమి నేర్చుకున్నావని తమ కుమార్తెను హేళన చేయడంతో కుంగిపోయిందని తండ్రి నరేందర్ ఆరోపించారు. దీంతో విషయం అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో సీనియర్‌ని మందలించి ఇద్దరికి వేరు వేరు చోట డ్యూటీవేశారని తెలిపారు.అయితే తనకుమార్తె తెల్లవారుజాము ≫7




న్యూఢిల్లీలో బుధవారం అంతర్జాతీయ కార్యక్రమాల నిర్వహణపై జరిగిన మేథోసదస్సులో పాల్గొన్న కేంద్ర క్రీడలు, యువజన సర్వీసుల శాఖ కార్యదర్శి మీటారాజీవ్‌లోచన్ తదితరులు

## ఢిల్లీ, చెన్నై, యుపి, నేపాల్‌లలో భూప్రకంపనలు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:** దేశంలోని పలు చోట్ల భూప్రకంపనలు ఆందోళన కలిగిస్తున్నాయి. బుధవారం దేశ రాజధాని ఢిల్లీతోపాటు చెన్నై, ఉత్తర ప్రదేశ్, ఉత్తరాఖండ్, హర్యానా, నేపాల్‌లలో భూకంపం సంభవించింది. ఢిల్లీలో సంభవించిన భూకంపం తీవ్రత రిక్టర్ స్కేలుపై 4.4గా నమోదైంది. హరిద్వార్‌లో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. చెన్నైలోనూ భూప్రకంపనలు సంభవించాయి. మౌంట్ రోడ్, వైట్స్ రోడ్‌లో భూమి కంపించింది. దీంతో భయభ్రాంతులకు గురైన జనాలు పరుగులు పెట్టారు. మరోవైపు నేపాల్‌లోని బజూరాలో 5.2 తీవ్రతతో భూకంపం సంభవించింది. మధ్యాహ్నం 2 గంటల సమయంలో భూప్రకంపనలు ఏర్పడినట్లు అక్కడి అధికారులు తెలిపారు. అయితే ఈ భూకంపాల కారణంగా ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టం సంభవించలేదని సమాచారం. కాగా టర్కీ, సిరియాలో ఇటీవల సంభవించిన భూకంపం సృష్టించిన విలయం ప్రపంచవ్యాప్తంగా కలకలం రేపింది. 40వేల మందికిపైగా ప్రాణాలు కోల్పోగా మరెంతో మంది క్షతగాత్రులయ్యారు. అయితే టర్కీ, సిరియా తరహాలోనే భారత్‌లో భారీ భూకంపం వచ్చే అవకాశం ఉందని ఎన్‌జిఆర్‌ఐ చీఫ్ సైంటిస్ట్ డా.పూర్ణచంద్రరావు హెచ్చరించిన విషయం విదితమే. భూమి పొరలలో ఉండే ప్లేట్లు నిరంతరం కదులుతూ ఉంటాయి. ఈ క్రమంలో భారత్ భూభాగంలో కింద దాగి ఉన్న ప్లేట్ ప్రతి యేడాది ఐదు సెంటీమీటర్ల వేగంతో కదులుతోంది. ఈ పరిణామంతో హిమాలయాలపై ఒత్తిడి పెరిగి హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లో త్వరలో భారీ భూకంపం వచ్చే అవకాశం ఉందని ఆయన స్పష్టం చేశారు.

## అమెరికా అధ్యక్ష రేసులో భారతీయుడు వివేక్ రామస్వామి

≫ డబ్బు కూడా ఖర్చుపెట్టాల్సి ఉంది. దీంతో వివేక్ రామస్వామి ఇప్పుడు ఈ పోరును తట్టుకోగలరా అనే చర్చ మొదలైంది. రెండవ తరం భారతీయ అమెరికన్ అయిన వివేక్ రామస్వామి 2014లో రోవాంట్ సైన్సెస్‌ను స్థాపించారు. 2015, 2016లో అతిపెద్ద బయోటెక్ ఐపిఒలకు నాయకత్వం కూడా వహించారు. అమెరికాలో ఎఫ్‌డిఎ ఆమోదిత ఉత్పత్తుల ట్రయల్స్‌ను కూడా విజయవంతంగా నిర్వహించిన చరిత్ర ఆయనకు ఉంది. పలు హెల్త్‌కేర్, టెక్నాలజీ కంపెనీలను స్థాపించారు. 2022లో స్ట్రైవ్ అసెట్ మేనేజ్‌మెంట్‌ను ప్రారంభించారు. రాజకీయాలపై దృష్టిసారించడానికి ప్రముఖ కంపెనీలు అమెరికన్ ఆర్థిక వ్యవస్థ పౌరుల గొంతులు వినిపించడం కోసం ఆయన ఈ సంస్థను స్థాపించారు. అమెరికాకు మొదటిస్థానం ఇవ్వడానికి తాను సిద్ధంగా ఉన్నానని, కానీ అమెరికాకు మొదటి స్థానం ఇవ్వడానికి మనం మొదట అమెరికా అంటే ఏమిటో మళ్లీ తెలుసుకోవాలని రామస్వామి చెబుతున్నారు.

## పీఠం 'ఆప్'దే

≫ హృదయపూర్వక కృతజ్ఞతలు. ఆప్ తొలి మేయర్ షెల్లీ ఒబెరాయ్‌కు హృదయ పూర్వ అభినందనలు అని ట్వీట్ చేశారు. గతేడాది డిసెంబర్‌లో జరిగిన ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఆప్ ఘన విజయం సాధించిందిన విషయం తెలిసిందే. మొత్తం 250 వార్డుల్లో మెజార్టీ మార్క్ దాటి ఏకంగా 134 స్థానాలను కైవసం చేసుకుంది. మెజారిటీ ప్రకారం మేయర్ పదవి ఆప్‌కే దక్కే అవకాశాఉలు ఉంటాయి. కానీ, లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా నియమించిన 10 మంది నామినేటెడ్ కౌన్సిలర్లతో ప్రిసైడింగ్ అధికారి ప్రమాణ స్వీకారం చేయించడం వివాదానికి దారి తీసింది. అయితే దీన్ని ఆప్ తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ క్రమంలోనే ఆప్, బిజెపి మధ్య వాగ్వాదం జరిగి ఈ ఎన్నిక ప్రక్రియ మూడుసార్లు వాయిదా పడింది. దీంతో మేయర్ ఎన్నికను బిజెపి అడ్డుకుంటోందని ఆరోపిస్తూ ఆప్ మేయర్ అభ్యర్థి షెల్లీ ఒబెరాయ్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం కీలక తీర్పు వెలువరించింది. మేయర్ ఎన్నికలో నామినేటెడ్ సభ్యులు ఓటు వేయరాదని తేల్చి చెప్పింది. అంతేగాక ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ సమావేశానికి 24 గంటల్లో నోటీసులు జారీ చేయాలని ఆదేశించింది. దీంతో ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ సమావేశం బుధవారం నిర్వహించేందుకు లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా అనుమతించడంతో తొలి సమావేశంలోనే మేయర్ ఎన్నిక నిర్వహించగా ఆప్ విజయం సాధించడంతో 15 ఏళ్ల తర్వాత తొలిసారి బిజెపి నుంచి మేయర్ పీఠం చేజారినట్లయింది. షెల్లీ ఒబెరాయ్ కాలేజీ ప్రొఫెసర్. ఢిల్లీ యూనివర్సిటీలో విజిటింగ్ ప్రొఫెసర్‌గానూ పనిచేస్తున్నారు.

ఆమె వయసు 39 ఏళ్లు. ఇండియన్ కామర్స్ అసోసియేషన్‌లో శాశ్వత సభ్యురాలు. హిమాచల్‌ప్రదేశ్ యూనివర్సిటీలో మాస్టర్స్ డిగ్రీ చేసిన ఆమె ఇగ్నో నుంచి స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్‌లో పిహెచ్‌డి పూర్తి చేశారు. గతేడాది డిసెంబర్‌లో జరిగిన ఢిల్లీ మున్సిపల్ ఎన్నికల్లో పటేల్‌నగర్ వార్డు నుంచి బరిలో దిగి తొలిసారి కౌన్సిలర్‌గా గెలుపొందారు. ఆమెను ఆప్ మేయర్ అభ్యర్థిగా బరిలో దించగా తాజాగా జరిగిన మేయర్‌ఎన్నికల్లో షెల్లీ ఒబెరాయ్ బిజెపి అభ్యర్థి రేఖాగుప్తాపై విజయం సాధించారు.

## బిఆర్ఎస్ గుండాల దాడులకు భయపడేది లేదు

≫ ప్రతి విమర్శలు, ఆరోపణలు సహజమేనని, కానీ బీఆర్ఎస్ నాయకులు గుండాల్లా మురళీకృష్ణగౌడ్ ఇంటిపై దాడి చేయడం దారుణమన్నారు. నిందితులపై వెంటనే హత్యాయత్నం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో హత్యలు, హత్యాచారాలు, ఆత్మహత్యలు, దోపిడీలు, దొంగతనాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ఓవైపు వీధి కుక్కలు చిన్న పిల్లలను చంపుతుంటే... బీఆర్ఎస్ నేతలు మనుషుల ప్రాణాలను తీస్తున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. వరంగల్ యూనివర్శిటీలో యువతి ఆత్మహత్యాయత్నం, వికారాబాద్ జిల్లా యాలాలలో మైనర్ బాలికపై అత్యాచారం వంటి ఘటనలు జరుగుతున్నా కేసీఆర్ ఎందకు స్పందించడం లేదో అర్థంకావడం లేదన్నారు. కేసీఆర్ ఫాంహౌస్‌లో కుక్క పిల్లకు ఉన్న విలువ ప్రజల ప్రాణాలకు లేకుండా పోయిందని అన్నారు. కేసీఆర్ ఫాంహౌజ్‌లో తాగి, తినడం తప్పా ప్రజలకు ఏం చేయడం లేదని విమర్శించారు. రాష్ట్రంలో ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన సాయన్న ఓ దళితుడు కావడంతోనే ఆయన అంత్యక్రియలు అధికారికంగా నిర్వహించలేదని ఆరోపించారు. తెలంగాణ ఆడపడుచులను అవమానపర్చిన నిరంకుశ నిజాం నవాబు మరణిస్తే అధికార లాంచనాలతో అంత్యక్రియలు నిర్వహించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి మోచేతి నీళ్ల తాగేవారికి మాత్రమే న్యాయం జరుగుతందని అన్నారు. రాష్ట్రంలో ఇలాంటి దౌర్జన్య కాండ మంచిది కాదని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ గుండాలు చేస్తున్న దాడులకు భయపడేది లేదని అన్నారు. దేశం కోసం ,ధర్మం కోసం బీజేపీ పోరాడుతుందని తెలిపారు. బీజేపీ నేతలు ధర్మం కోసం పోరాడి జైలుకు వెళ్తే.. బీఆర్ఎస్ నేతలు లంగా దందాలు, దొంగ దందాలు చేసి జైలుకు వెళ్తారని అన్నారు. రాష్ట్రంలో పోలీసు వ్యవస్థపై ప్రజలకు నమ్మకం పోయిందని అన్నారు. పోలీసులే దగ్గరుండి దాడులను ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. తాండూరులో మురళీకృష్ణగౌడ్ ఇంటిపై బీఆర్ఎస్ గుండాలు దాడి చేస్తుంటే పోలీసులు ప్రేక్షక పాత్ర వహించడం దారుణమని అన్నారు. పోలీసులపై ప్రజలకు నమ్మకం కలగాలంటే వెంటనే నిందితులపై హత్యాయత్నం కేసునమోదు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కేసీఆర్ అరాచక పాలనకు మరో మూడు నెలల్లో ముగింపు లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, మాజీ మంత్రి చంద్రశేఖర్‌రావు, జిల్లా అధ్యక్షులు సదానందరెడ్డి, మాజీ అధ్యక్షులు ప్రహ్లాదరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి యు.రమేష్‌కుమార్, పట్టణ అధ్యక్షులు సుదర్శన్‌గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ రజనీకాంత్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సాహు శ్రీలత, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పారిశ్రామికవాడగా చందన్‌వెల్లి

≫ లక్ష్మీకాంత్‌రెడ్డి, చేవెళ్ల మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, జిల్లా సివిల్ సప్లై కమిటీ సభ్యుడు రవీందర్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు మోసిన్, సర్పంచులు మహేందర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, కావలి మల్లేష్, శ్రీనివాస్‌గౌడ్, క్రిష్ణగౌడ్, లింగం,నరేందర్‌రెడ్డి, జంగయ్య, నాయకులు నరేందర్‌గౌడ్, రాఘవేందర్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు ఉన్నారు.

**కాళేశ్వరం స్ఫూర్తితో పాలమూర్-రంగారెడ్డి ఎత్తిపోతలను పూర్తి చేస్తాం: మంత్రి కేటీఆర్**

ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అయిన కాళేశ్వరంను నాలుగు సంవత్సరాల్లో పూర్తి చేసిన ఘనత తమ ప్రభుత్వానిదని మంత్రి కేటీఆర్ తెలిపారు. అదే స్ఫూర్తితో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి పాలమూరు, రంగారెడ్డి, వికారాబాద్ జిల్లా ప్రజలకు సాగు,తాగు నీరు అందించి చరిత్ర సృష్టిస్తామన్నారు. షాబాద్ మండలంలోని సీతారాంపూర్, చందన్‌వెల్లి పారిశ్రామికవాడలో రాష్ట్రంలోనే అతిపెద్దన్నారు. తెలంగాణలో రైతులు పండించే పత్తి ప్రపంచంలోనే మంచి నాణ్యత ఉంటుందన్నారు. రైతుల నుండి నేరుగా కొనుగోలు చేసి వస్త్రా పరిశ్రమ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. స్వయం సహాయక బృందల ద్వారా టెక్స్‌టైల్స్ పరిశ్రమకు చేయూతానందిస్తామన్నారు. యువతకు ఉపాధి కల్పించేందుకుగాను చేవెళ్ల నియోజకవర్గంలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేసి శిక్షణ ఇస్తామన్నారు. చందన్‌వెల్లి వెల్స్పన్ వ్యాలీలో 1200మందికి సాఫ్ట్‌వేర్ రంగంలో శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పిస్తామని కంపెనీ చైర్మెన్ బాలకృష్ణ గోయెంకా వివరించారు. 1985లో గుజరాత్‌లో సంస్థను ప్రారంభించి అంచలంచెలుగా ఎదిగి రాష్ట్రంలో వెల్స్పన్ సంస్థను ప్రారంభించి నేడు 25వేల మందికి ప్రత్యేక్షంగా ఉపాధి కల్పిస్తున్నామన్నారు. 50దేశాలకు పైగా తమ ఉత్పత్తులు ఎగుమతులవుతున్నాయన్నారు. రాబోయే చందన్‌వెల్లిలో 5వేల కోట్లపైగా పెట్టుబడులు పెట్టి విస్తరిస్తామన్నారు.

**హైతాబాద్‌ను ప్రత్యేక మండలంగా ఏర్పాటు చేయండి : పెదవేడు సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్ వినతి....**

షాబాద్ మండలంలో 41 గ్రామపంచాయతీలు ఉన్నందున అందులో నుండి 20 గ్రామపంచాయతీలను విభజించి హైతాబాద్ మండల కేంద్రంగా నూతనంగా మండలాన్ని ఏర్పాటు చేయాలని పెదవేడు, దామర్లపల్లి సర్పంచులు శ్రీనివాస్‌గౌడ్, గోకుల లింగం మంత్రి కేటీఆర్‌కు వినతి పత్రం అందజేశారు.



న్యూఢిల్లీలో ప్రపంచ బ్యాంక్ అధ్యక్షుడు డేవిడ్ మల్‌పాస్, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్‌ల భేటీ దృశ్యం

## అసంతృప్తులకు బుజ్జగింపులు

≫ ఖాయమని ప్రచారం జోరుగా సాగుతోంది. ఇటీవల ఖమ్మం జిల్లా కేంద్రంలో నిర్వహించిన బిఆర్ఎస్ తొలి సభ ఏర్పాట్లకు వెళ్లిన మంత్రి హరీశ్‌రావు తుమ్మల ఆహ్వానం మేరకు ఆయన నివాసానికి విందుకు వెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ హామీ ఇచ్చినట్లు బాగా ప్రచారం జరిగింది.

గౌడ్ సామాజిక వర్గానికి చెందిన ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన సీనియర్ నేత,మాజీ మంత్రి రాజేశంగౌడ్.... గంగాధర్‌గౌడ్ స్థానంలో ఎమ్మెల్సీ పదవిని ఆశిస్తుండగా ఇదే సామాజిక వర్గానికి చెందిన మరి కొంత మంది తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారని సమాచారం. గంగాధర్ గౌడ్ మూడోసారి ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం కుదరకపోతే కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇస్తానన్న హామీ కెసిఆర్ ప్రకటించే అవకాశం ఉంది. దళిత క్రిస్టియన్ సామాజిక వర్గానికి చెందిన రాజేశ్వర్‌రావుకు పార్టీ పదవి ఇస్తారన్న సంకేతాలు వెలువెడుతున్నాయి. మొత్తంగా ఈ ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరుగుతన్న నేపథ్యంలో అసంతృప్తులను బుజ్జగించేందుకు సిఎం కెసిఆర్ ఎమ్మెల్సీ పదవులను వాడుకునే సూచనలు ఉన్నాయి. కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్‌లో ఎమ్మెల్సీ హోదాలో చేరిన నిజామాబాద్ గ్రామీణ ప్రాంత మహిళా నేత ఆకుల లలిత పదవీ కాలాన్ని పొడిగించలేదు.

ఎమ్మెల్సీ పదవీ కాలం ముగిసిన తర్వాత ఆమెకు ఏ పదవీ ఇవ్వలేదు. స్థానిక సంస్థల కోటాలో ఎమ్మెల్సీగా కవితను ఎంపిక చేశారు. తర్వాత లలితను రాష్ట్ర మహిళా ఆర్థిక కార్పొరేషన్ చైర్మన్‌గా కెసిఆర్ నియమించారు. అయితే ఓ చిన్న జిల్లాకు మూడు ఎమ్మెల్సీ పదవులెందుకన్న ప్రశ్న తాజాగా తెరపైకి వస్తోంది. రాజకీయ సమీకరణల నేపథ్యంలో రెండు ఎమ్మెల్సీ పదవులను ఇతర జిల్లాల వారితో భర్తీ చేసే అవకాశం ఉందని బిఆర్ఎస్ వర్గాలు భావిస్తున్నాయి. ఆశావాహులు మాత్రం కెసిఆర్ ఆశీర్వాదంపై భారీగా ఆశలు పెట్టుకున్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో చాలా మంది సీనియర్లు ఎమ్మెల్సీ పదవుల కోసం ఎదురు చూస్తున్నారు. మాజీ ఎమ్మెల్సీ అరిగెల నర్సారెడ్డి, జిల్లా మాజీ అధ్యక్షుడు ఈగ గంగారెడ్డి, కామారెడ్డి జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు ముజిబుద్దీన్ రేసులో ఉన్నారని ప్రచారం.

## పోలవరం బ్యాక్‌వాటర్ సర్వేపై జలశక్తి ఆదేశం

≫ పడింది. ఇప్పుడు జాతీయ ప్రాజెక్టుగా కేంద్రం గుర్తించింది. ఈ ప్రాజెక్టు నుంచి విశాఖపట్నం,తూర్పు గోదావరి జిల్లాల అవసరాలకు నీటి తరలింపు, పశ్చిమగోదావరి,కృష్ణా జిల్లాల సాగు,తాగునీటి అవసరాలను తీర్చడం,విజయవాడ నుంచి గుండ్లకమ్మ నది వరకు మరో 143 కిలోమీటర్ల కాలువ నిర్మించడం దీని ప్రధాన లక్ష్యాలు. 2014 జనవరి 1 నాటి అంచనాల ప్రకారమే ప్రాజెక్టు వ్యయాన్ని పూర్తి భారిస్తామని కేంద్రం తెలిపింది. అంటే ఈ అంచనాల కన్నా అదనంగా ఖర్చు అయితే దానిని రాష్ట్రమే భరించాలి.

## రేపు ఎపి నూతన గవర్నర్‌గా జస్టిస్ నసీర్ బాధ్యతల స్వీకరణ

**విజయవాడ,ఫిబ్రవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ కొత్త గవర్నర్‌గా నియమితులైన సుప్రీం కోర్టు పూర్వపు న్యాయమూర్తి జస్టిస్ అబ్దుల్ నజీర్ ఈ నెల 24వ తేదిన బాధ్యతలను స్వీకరించనున్నారు.ఏపీ గవర్నర్‌గా ఇప్పటికి వరకు పనిచేసిన విశ్వభూషణ్ హరిచందన్ ఛతీస్‌గఢ్‌కు బదిలీ అయ్యారు.రాష్ట్ర ప్రభుత్వం ఆయనకు బుధవారం ఘనంగా వీడ్కోలు ఏర్పాటు చేసింది.సీఎం జగన్ స్వయంగా విశ్వభూషణ్ హరిచందన్ విజయవాడ విమానాశ్రయానికి వెళ్ళి వీడ్కోలు పలికారు.ఆయన స్థానంలో నూతనంగా నియమితులైన జస్టిస్ నజీర్ బుధవారం రాత్రి 7.30గంటలకు విజయవాడ రానున్నారు.ఆయనకు ముఖ్యమంత్రి జగన్ స్వయంగా స్వాగతం చెప్పే అవకాశం ఉంది.నజీర్ ఒక్కరోజు గడువు తీసుకుని శుక్రవారం నూతన గవర్నర్‌గా బాధ్యతలను స్వీకరిస్తారు.ఆయన చేత హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా ప్రమాణ స్వీకారం చేయించే అవకాశం ఉంది

## వారం - వర్జ్యం

**23-2-2023 గురువారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
ఫాల్గుణ మాసం, శుక్ల పక్షం, కార్తి శతభిషం
తదియ ఉ.07-33; త.చవితి తె.06-10
ఉత్తరాభాద్ర ఉ.08-56
వర్జ్యం రా.08-35 ల 10-08
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ఆరోగ్యం బాగుంటుంది.

**వృషభం:** సంతానాభివృద్ధి గురించి ఆలోచిస్తారు. సమస్యలు పరిష్కారం.

**మిథునం:** భోజన సౌఖ్యం. ధన లాభం. ఆరోగ్యం కుదుట పడుతుంది.

**కర్కాటకం:** వ్యాపారంలో సామాన్య ధన లాభం. పుణ్యకార్యం చేస్తారు.

**సింహం:** ఆదాయం బాగుంటుంది. ముఖ్యమైన పనులు పూర్తవుతాయి.

**కన్య:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. పై అధికారులను కలుస్తారు.

**తుల:** ఆందోళన చెందుతారు. బంధు, మిత్రులతో మనస్పర్థలు వచ్చే అవకాశం.

**వృశ్చికం:** కుటుంబ సమస్యలుంటాయి. వృత్తి రంగాల్లో వున్నవారికి రుణాలు మంజూరు.

**ధనుస్సు:** సమస్యలు పరిష్కరించుకుంటారు. రుణాలు తీరుస్తారు.

**మకరం:** ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది. ఆరోగ్య సమస్యలుంటాయి.

**కుంభం:** పనులు పూర్తవుతాయి. సామాన్య ధన లాభాలుంటాయి.

**మీనం:** దుర్వ్యసనాలకు ఖర్చు చేస్తారు. రుణాలు తీరుస్తారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## పిటిషన్లపై 'సుప్రీం' వాయిదా

≫ నిబంధన తీసుకొచ్చింది. సుప్రీంకోర్టు తాజా నిర్ణయం, రాజ్యాంగ ధర్మాసనాల కారణంగా విచారణకు రావాల్సిన రాష్ట్ర విభజనపై దాఖలైన పిటిషన్ల వాయిదా పడ్డాయి. కాగా ఆంధ్రప్రదేశ్ విభజన సహేతకంగా జరగ లేదని, దీనివల్ల ఎపి, తెలంగాణ రెండు రాష్ట్రాల మధ్య అనేక సమస్యలు తలెత్తుతున్నాయని పిటీన్లలో పేర్కొన్నారు.

భవిష్యత్ రాష్ట్ర విభజన జరగాలంటే కొన్ని ప్రత్యేక పరిస్థితులు, నియమ, నిబంధనలు అవసరమని ఆ మేరకు కేంద్రానికి తగిన ఆదేశాలు ఇవ్వాలని పిటీషనర్లు కోరారు. ఈ పిటీషన్లపై విచారణను జస్టిస్ కెఎం జోసెఫ్, జస్టిస్ నాగరత్న, జస్టిస్ పార్దేవాల ధర్మాసనం ఏప్రిల్ 11కు వాయిదా వేసింది.

## తప్పుడు లెక్కలు?

≫ఒక యూనిట్ కరెంటు సరఫరాకు అయ్యే సగటు వ్యయం (ఏసీఎస్) కంటే 20 శాతం ఎక్కువ లేదా తక్కువ చార్జీని వినియోగదారుల నుండి వసూలు చేయకూడదే. తెలంగాణలో ప్రస్తుత చార్జీల ప్రకారం హెచ్‌టీ 1-11 కెవీ కనెక్షన్ ఉన్న వినియోగదారుల నుండి ఏసీఎస్ కనాన 13 శాతం అదనంగా వసూలు చేస్తుండగా, పెంపు ప్రతిపాదనల్లో ఈ శాతాన్ని 34కు పెంచాలని ఇలాగే హెచ్‌టీ 1-33కెవీకి 4 నుండి 29 వాతానికి పెంచాలని డిస్కంలు ప్రతిపాదించడం పట్ల అప్పట్లో వివాదాస్పదమైంది. రాష్ట్ర ప్రభుత్వం ఎవరికైనా ఉచితంగా లేదా తక్కువ చార్జీలకు కరెంటు ఇచ్చినట్లయితే పూర్తి చార్జీలను రాయితీ రూపంలో డిస్కంలకు చెల్లించాల్సి ఉందని, కానీ ఆవిధంగా కాకుండా ఆ భారాన్ని పరిశ్రమలపై మోపకూడదని, ఏసీఎస్ కంటే 20 శాతానికి మించి క్రాస్ సబ్సిడీ రూపంలో వసూలు చేయకూడదని చాంబర్ ఆఫ్ కామర్స్, తెలంగాణ రాష్ట్ర ఫెడరేషన్ ఆఫ్ కామర్స్ వంటి సంస్థలు స్పష్టం చేస్తున్నాయి. మరోపక్క వివిధ వర్గాలకు ఉచితంగా లేదా తక్కువ చార్జీలకు కరెంటు సరఫరా చేస్తున్నందున ప్రభుత్వం నుండి రావాల్సిన రాయితీ ఎంత కావాలనేదానిపై డిస్కంలు సరైన వివరాలు ఇవ్వడం లేదని ఈఆర్‌సీకి సమర్పించిన ఫిర్యాదులో పేర్కొన్నాయి. గత ఏడాది ఎంత రాయితీ ఇస్తే 2022-23లో కూడా అంతే కావాలని మాత్రమే అడిగాయని, వాస్తవానికి 2022-23 సంవత్సరంలో ప్రభుత్వం 13,217.37 కోట్ల రూపాయలు చొప్పున రాయితీగా డిస్కంలకు ఇవ్వాల్సి ఉన్నట్లు ఫిర్యాదుల్లో పేర్కొనడంతో విద్యుత్ పంపిణీ సంస్థల వ్యవహారంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

### SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:22/02/23

**DAY - SINGAM SERIES Dr No:175**
1st Prize Rs.100000/- 168657
2nd Prize Rs.7000/- 96380
3rd Prize Rs.3500/-
01605 05656 17133 18501 26486
33291 68324 69256 85752 99635
4th Prize Rs.200/-
2173 2228 2741 4678 5426 5654 6322
6666 8217 8373
5th Prize Rs.100/-
0095 0567 1501 4025 4466 5295 6263
6424 7497 9003
6th Prize Rs.50/-
0041 1692 2742 4157 5497 7747 9186
0215 1781 2938 4303 5530 7969 9279
0384 1944 3156 4458 5554 8116 9321
0403 1960 3189 4559 5828 8194 9338
0449 1993 3318 4834 5993 8203 9622
0534 2004 3353 4872 6010 8206 9800
0541 2084 3411 4889 6197 8229 9871
0687 2137 3518 5189 6310 8392 9888
0698 2298 3532 5252 7082 8440 9896
0742 2353 3929 5265 7199 8500 9910
0753 2390 3930 5283 7232 8554
1021 2465 3958 5296 7284 8700
1340 2468 3981 5362 7420 8959
1504 2509 4092 5444 7491 9115
1570 2626 4151 5467 7709 9178

**DAY - KUIL SERIES Dr No:175**
1st Prize Rs.100000/- 321994
2nd Prize Rs.7000/- 36467
3rd Prize Rs.3500/-
07289 26267 46777 48429 50859
57879 84898 90057 93289 98037
4th Prize Rs.200/-
0803 1061 1164 2447 5359 6500 6591
6872 7513 8009
5th Prize Rs.100/-
0240 0894 1772 3772 4331 4727 5332
7446 7583 9257
6th Prize Rs.50/-
0113 1711 3207 4668 6484 7894 8878
0125 1722 3414 4698 6543 8032 9180
0132 1917 3469 4819 6611 8213 9201
0421 1980 3514 4826 6685 8242 9323
0556 2080 3707 4975 6739 8270 9439
0654 2178 3775 4995 6844 8300 9705
0934 2454 3839 5173 6943 8351 9726
0957 2464 3965 5222 7159 8386 9769
1118 2543 4038 5245 7179 8407 9858
1197 2561 4100 5904 7447 8408 9910
1374 2591 4187 5920 7475 8453
1384 2645 4271 6112 7612 8508
1390 3098 4373 6187 7693 8590
1420 3173 4462 6239 7720 8597
1652 3181 4586 6393 7756 8606

### ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:22/02/23

**DAY - ROSA SERIES Dr No:175**
1st Prize Rs.100000/- 498738
2nd Prize Rs.7000/- 01131
3rd Prize Rs.3500/-
00255 08519 41684 47867 64736
68004 69466 72294 90692 97660
4th Prize Rs.200/-
0252 0370 1507 1888 2043 3501 5265
5474 6406 6541
5th Prize Rs.100/-
0545 1035 1513 3533 4043 6041 6574
6606 7079 9542
6th Prize Rs.50/-
0228 1318 2922 4191 5236 7204 8874
0248 1454 2925 4211 5351 7221 8889
0266 1547 3024 4252 5409 7609 8938
0273 1562 3041 4310 5495 7613 8967
0475 1795 3257 4336 5872 7658 9019
0483 2035 3516 4379 5918 7661 9170
0569 2036 3588 4594 6096 7667 9230
0620 2153 3666 4630 6137 7768 9289
0762 2241 3723 4712 6447 8179 9521
0855 2429 3806 4840 6564 8278 9668
0945 2450 3904 4846 6634 8307
1103 2529 3964 4979 6786 8388
1157 2654 3970 5065 7094 8428
1207 2848 4084 5096 7117 8482
1263 2889 4184 5127 7186 8756

**DAY - DEAR SERIES Dr No:175**
1st Prize Rs.100000/- 937286
2nd Prize Rs.7000/- 52593
3rd Prize Rs.3500/-
04456 13561 20470 23007 38291
59274 61498 67139 69894 72791
4th Prize Rs.200/-
1497 1904 3301 6346 7205 7266 7493
8184 9438 9716
5th Prize Rs.100/-
0320 1765 1912 3846 5472 5628 6822
6880 9532 9928
6th Prize Rs.50/-
0251 1884 3820 5107 6614 7787 8867
0273 1956 3898 5238 6641 7865 9013
0487 2003 3912 5248 6667 8045 9149
0592 2152 4001 5638 6705 8204 9251
0691 2248 4046 5762 6807 8288 9300
0707 2359 4073 5895 6914 8298 9329
0941 2405 4441 5916 6916 8455 9563
0952 2709 4492 5945 6973 8562 9642
1003 2734 4495 6289 7055 8601 9821
1216 3038 4663 6318 7114 8669 9846
1232 3164 4722 6362 7296 8671
1334 3255 4801 6391 7302 8728
1463 3496 4928 6417 7412 8813
1525 3601 4937 6422 7554 8825
1678 3731 4984 6483 7594 8830

### THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:22/02/23

**DAY - THANGAM SERIES Dr No:175**
1st Prize Rs.100000/- 564129
2nd Prize Rs.7000/- 46202
3rd Prize Rs.3500/-
11818 35561 42956 53504 62516
70972 73278 79657 80670 84873
4th Prize Rs.200/-
0116 0383 1984 3497 3861 3981 7729
8132 9153 9512
5th Prize Rs.100/-
0627 2206 3508 5152 5311 5668 5673
6663 8957 9664
6th Prize Rs.50/-
0227 1584 3106 4085 5805 7129 8999
0289 2084 3138 4101 5902 7222 9216
0308 2090 3313 4167 5952 7475 9242
0345 2116 3371 4340 6162 7533 9297
0482 2223 3437 4419 6350 7707 9460
0618 2344 3568 4619 6354 7726 9534
0867 2362 3576 4903 6417 7882 9709
0872 2472 3617 4952 6424 7892 9804
0920 2494 3752 4958 6460 8078 9872
1027 2519 3788 5005 6489 8126 9991
1118 2573 3805 5204 6755 8322
1258 2763 3856 5255 6863 8557
1357 2789 3866 5386 6980 8562
1435 2872 3931 5556 6992 8911
1551 3003 4079 5592 7055 8980

**DAY - VAIRAM SERIES Dr No:34**
1st Prize Rs.50000/- 826543
2nd Prize Rs.7000/- 38961
3rd Prize Rs.3500/-
00866 23147 37879 45372 50669
60220 67726 83411 95185 95258
4th Prize Rs.200/-
0191 0198 0999 2528 5327 5857 6189
8619 8745 9462
5th Prize Rs.100/-
2128 2294 3282 5422 5712 7022 8038
8642 9603 9636
6th Prize Rs.50/-
0029 1324 2605 3991 5485 7489 9052
0097 1365 2608 4026 5567 7548 9109
0439 1377 2753 4088 5663 7552 9388
0509 1379 2836 4128 5781 7662 9444
0680 1479 2855 4158 6005 7780 9467
0750 1518 2976 4189 6054 7781 9512
0806 1520 2992 4279 6063 7974 9749
0831 1607 3039 4363 6590 8115 9832
1103 1685 3126 4504 7017 8391 9881
1122 1790 3169 4863 7311 8509 9918
1180 1988 3303 4988 7354 8542
1195 2188 3424 5259 7376 8578
1232 2341 3642 5328 7400 8664
1266 2493 3734 5332 7418 8717
1286 2598 3947 5351 7427 8921

### NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:22/02/23

**DAY - NALLANERAM SERIES Dr No:175**
1st Prize Rs.50000/- 142763
2nd Prize Rs.7000/- 69392
3rd Prize Rs.3500/-
04130 06780 22054 30608 42713
51176 52984 57369 89758 96361
4th Prize Rs.200/-
0502 0777 0870 1155 2841 4022 5879
6629 8490 9441
5th Prize Rs.100/-
1135 1385 3472 4086 4833 5146 5459
7478 9609 9734
6th Prize Rs.50/-
0020 1494 3610 5116 6517 7578 8668
0108 1576 3667 5149 6518 7604 8740
0306 1755 3803 5152 6520 7679 8765
0736 2271 3981 5235 6531 7701 8922
0749 2281 4056 5415 6777 7705 9327
0892 2348 4065 5531 6842 7804 9548
0906 2607 4090 5641 6900 7808 9799
0978 2627 4100 5662 7155 7812 9877
1270 2774 4104 5818 7171 7957 9924
1288 2857 4306 5921 7240 8171 9930
1318 2939 4378 6200 7342 8302
1323 3061 4741 6260 7379 8306
1394 3179 4744 6279 7434 8424
1399 3245 4761 6403 7459 8489
1449 3384 4765 6495 7545 8537

**DAY - MANI SERIES Dr No:34**
1st Prize Rs.50000/- 751469
2nd Prize Rs.7000/- 68815
3rd Prize Rs.3500/-
10034 21031 26421 26708 36016
42717 48880 92917 94772 98549
4th Prize Rs.200/-
0316 0516 3223 4168 4329 5371 5385
6156 6701 9539
5th Prize Rs.100/-
1621 3174 3716 5303 5676 6177 7205
7836 8382 9368
6th Prize Rs.50/-
0060 1368 2760 4111 5463 6932 8934
0262 1420 2864 4112 5626 7103 8984
0320 1442 2924 4299 5680 7120 9300
0347 1747 3062 4448 5762 7126 9326
0505 1826 3094 4546 5989 7304 9550
0614 1848 3199 4560 6117 7395 9603
0792 2111 3216 4561 6131 7491 9609
0807 2256 3235 4632 6294 7818 9688
0819 2296 3352 4682 6309 7930 9747
0909 2381 3508 4897 6317 7939 9921
0999 2441 3565 5033 6486 8127
1024 2480 3690 5085 6530 8178
1096 2512 3787 5197 6580 8233
1284 2520 3865 5290 6584 8281
1306 2695 3969 5384 6641 8346

### KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:22/02/23

**DAY - KUMARAN SERIES Dr No:175**
1st Prize Rs.50000/- 738442
2nd Prize Rs.7000/- 58555
3rd Prize Rs.3500/-
07929 13989 14822 44211 49491
63661 68780 75872 78408 95610
4th Prize Rs.200/-
1019 1045 3365 3990 4341 6679 7428
7717 8046 9840
5th Prize Rs.100/-
0165 0547 3183 4395 6201 6739 8348
8773 9234 9830
6th Prize Rs.50/-
0028 1159 3531 4428 6385 7962 9121
0183 1205 3545 4446 6797 7983 9147
0280 1288 3671 4528 6804 8144 9248
0288 1397 3689 4686 6939 8167 9424
0401 1429 3697 4907 6994 8203 9508
0424 1516 3825 4930 7021 8233 9711
0426 1560 3879 5003 7060 8237 9743
0610 1634 3916 5137 7090 8388 9778
0670 2217 3969 5497 7331 8420 9802
0680 2234 4045 5821 7441 8522 9964
0877 2327 4131 6181 7648 8645
0925 2594 4144 6194 7737 8693
0930 2764 4292 6213 7750 8849
0992 2844 4352 6331 7867 8927
1070 3529 4403 6357 7944 9068

**DAY - VISHNU SERIES Dr No:175**
1st Prize Rs.50000/- 536127
2nd Prize Rs.7000/- 46352
3rd Prize Rs.3500/-
03869 05519 17585 22499 34224
43673 52924 61292 76301 87533
4th Prize Rs.200/-
1470 3379 3776 5515 6581 6670 8063
8880 9262 9773
5th Prize Rs.100/-
1127 1322 6274 6853 7445 8342 8933
8980 9202 9389
6th Prize Rs.50/-
0035 1517 2938 4244 6360 8147 8950
0092 1563 2995 4415 6368 8224 9064
0234 1596 3135 4567 6506 8261 9218
0264 1687 3251 5006 6543 8353 9276
0353 1819 3382 5044 6728 8363 9278
0446 1999 3458 5075 7089 8443 9392
0667 2138 3559 5076 7109 8481 9454
0735 2156 3597 5326 7193 8550 9510
0810 2189 3717 5366 7332 8582 9737
0833 2195 3875 5506 7397 8680 9935
0868 2293 3990 5859 7717 8681
1040 2393 4119 5982 7723 8755
1079 2435 4152 6118 7731 8842
1203 2666 4205 6305 7848 8874
1504 2855 4236 6329 8138 8926

### SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:22/02/23

**SWARNALAXMI SERIES Dr No:175**
1st Prize Rs.50000/- 831608
2nd Prize Rs.7000/- 97721
3rd Prize Rs.3500/-
18301 18911 29612 31223 31417
42530 53809 64294 75400 86931
4th Prize Rs.200/-
0081 1464 1757 1764 2046 4864 6162
6858 8952 9259
5th Prize Rs.100/-
0993 3803 5999 6405 6596 6794 6850
8439 9159 9342
6th Prize Rs.50/-
0098 1850 3354 4967 6605 7994 9471
0110 1863 3562 4986 6743 8107 9528
0197 1954 3589 5147 6751 8244 9540
0225 2026 3731 5410 6840 8253 9565
0416 2315 3864 5550 6912 8338 9571
0447 2361 3936 5773 6914 8390 9584
0519 2429 3960 5812 7123 8506 9654
0718 2731 4048 5865 7146 8597 9734
0813 2783 4184 5933 7315 8998 9973
0973 2806 4666 5944 7358 9029 9990
0980 2822 4691 5961 7464 9042
1345 3008 4712 6189 7471 9133
1381 3042 4787 6468 7611 9172
1546 3117 4847 6490 7862 9306
1617 3281 4882 6501 7975 9349

**DAY - LION SERIES Dr No:34**
1st Prize Rs.50000/- 241414
2nd Prize Rs.7000/- 63204
3rd Prize Rs.3500/-
17100 28331 39556 41830 52783
63992 74377 74896 85222 85905
4th Prize Rs.200/-
1110 1238 2439 3735 4340 4977 8290
8429 9220 9963
5th Prize Rs.100/-
0293 1992 2017 2676 2993 5539 5615
7217 7376 9216
6th Prize Rs.50/-
0100 1538 2531 4318 5760 7200 8667
0126 1544 2582 4341 5910 7270 8720
0374 1730 2628 4389 5918 7319 9026
0726 1803 2631 4448 5934 7374 9114
0815 1866 2667 4475 5952 7383 9447
0830 1867 3302 4497 6025 7395 9476
0855 1932 3436 4556 6091 7422 9632
0871 1951 3486 4617 6173 7808 9683
0973 1960 3551 4635 6190 7842 9817
1043 2022 3617 4645 6561 8070 9865
1204 2066 3738 5297 6648 8193
1231 2217 3845 5309 6764 8423
1322 2254 3886 5366 6912 8579
1473 2433 3957 5460 7043 8596
1494 2520 4152 5639 7124 8648

# అంతర్‌రాష్ట్ర వాహనాల దొంగల అరెస్టు

## ఢిల్లీ, యుపి, కోల్‌కతాలలో చోరీలు

## తప్పుడు పత్రాలతో హైదరాబాద్‌లో విక్రయాలు



బుధవారం అంతర్ రాష్ట్ర వాహనాల దొంగల అరెస్టు వివరాలను వెల్లడిస్తున్న తూర్పు మండల డిసిపి సునీల్‌దత్. చిత్రంలో టాస్క్‌ఫోర్స్ ఇంఛార్జి డిసిపి డాక్టర్ శబరీష్ కూడా ఉన్నారు.

**హైదరాబాద్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** ఖరీదైన కార్లను దొంగిలిస్తూ వాటికి తప్పుడు పత్రాలను తయారు చేస్తూ తక్కువ ధరకు ఇతరులకు అమ్ముతున్న ఓ అంతర్‌రాష్ట్ర వాహనాల దొంగల ముఠాను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వీరి వద్దనుంచి రెండు కోట్ల 45 లక్షల రూపాయల విలువచేసే 18 ఖరీదైన కార్లను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను తూర్పు మండల డిసిపి సునీల్‌దత్ బుధవారం మీడియాకు వెల్లడించారు. కోల్‌కతాకు చెందిన బప్పఘోష్ అనే వ్యక్తి తన సహచరులు కొందరితో కలిసి కోల్‌కతా, ఢిల్లీ, యుపి తదితర ప్రాంతలలో పార్కింగ్ కేంద్రాలు, ఇతర చోట్ల వున్న ఖరీదైన వాహానాలను కొన్నేళ్లుగా ఒక పథకం ప్రకారం దొంగిలిస్తున్నాడు. అనంతరం వీటి నంబర్ ప్లేట్లను తొలగించడంతో పాటు ఇంజన్ నంబర్, చేసిస్ నంబర్‌ను మార్చేస్తాడు. దీని తరువాత ఈ వాహనాలకు కొత్త ఇంజన్ నంబర్, చేసిస్ నంబర్, రిజిస్ట్రేషన్ నంబర్‌ను తనకుతాను మారుస్తాడు. ఇందుకు అనుగుణంగా తప్పుడు పత్రాలను తయారు చేస్తాడు. ఈ వాహనాలను హైదరాబాద్ సహా దక్షిణాది నగరాలలో తనకు నమ్మకంగా వుండే ఏజెంట్లకు 75శాతం తక్కువ ధరకే అమ్మేస్తుంటాడు. పదిలక్షల రూపాయల ఖరీదైన వాహనాన్ని కేవలం రెండున్నర లక్షల రూపాయలకే అమ్ముతూ అందినంత దండుకుంటున్నాడు. కాగా నగరంలోని చిలకలగూడలో ఇటీవల తప్పుడు పత్రాలతో పట్టుబడ్డ ఒక వాహనం కేసుపై పోలీసులు విచారణ చేయసాగారు. ఇదే సమయంలో దీనిపై చిలకలగూడ పోలీసు స్టేషన్‌లో ఓ కేసు కూడా నమోదయ్యింది. ఈ కేసును విచారించే నిమిత్తం ఉత్తర మండల టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్ రెడ్డి నేతృత్వంలోని పోలీసు బృందం రంగంలో దిగగా సంచలన విషయాలు వెలుగు చూశాయి. ఒక కారు గురించి వివరాలు సేకరించేందుకు వెళితే కోల్‌కతాకు చెందిన బప్పా ఘోష్ ముఠాగోల్‌మాల్ వ్యవహారాలు వెలుగు చూశాయి. ఈ క్రమంలో ఇతని ముఠాకు స ంబంధించి నగరంలోని దోమల్‌గూడకు చెందిన ఠాకూర్ శైలేంద్ర దసింగ్ (55) (ఇతను లక్‌డికాపూల్‌లోని ఫిష్‌లాండ్ హోటల్‌లో గుమస్తాగా పనిచేస్తున్నాడు), సికింద్రాబాద్‌లోని జమిస్తాన్‌పూర్‌కు చెందిన అబ్దుల్ రహీం ఖాన్ (43) అనే ఆటో డ్రైవర్, వారాసిగూడకు చెందిన షేక్ జావెద్ (49) మరో ఆటో డ్రైవర్, తుర్కయంజాల్‌కు చెందిన వరికుప్పల దశరథ్ (35) (ఇతను సెకండ్ హ్యాండ్ కార్ల అమ్మకందారు), ముషీరాబాద్‌కు చెందిన షా నవాజ్ అలీఖాన్ (30) అనే కార్ డ్రైవర్ పట్టుబడ్డారు. వీరిని విచారిస్తే మొత్తం 18 చోరీ కార్లు పట్టుబడ్డాయి. ఈ కార్లన్నీ ఢిల్లీ, యుపిలలో చోరీ అయినట్లు తేలింది. వీటికి తప్పుడు నంబర్ ప్లేట్లు, తప్పుడు పత్రాలు వున్నాయి. ఇంజన్ నంబర్, చేసిస్ నంబర్ కూడా మార్చారు. కాగా ఈ ముఠాకు నాయకుడుగా వున్న బప్పా ఘోష్‌తో పాటు అతని అనుచరులు హైదరాబాద్‌లోని బిఎన్ రెడ్డి నగర్‌కు చెందిన కొడిమల్ల పరిపూర్ణచారి, కలీంలు పరారీలో వున్నారు. పట్టుబడ్డ ఐదుగురి నుంచి మూడు ఇన్నోవా క్రిస్టాకార్లు, ఒక ఫార్చునర్, ఆరు బ్రెజ్జా కార్లు, మూడు బలెనో కార్లు, రెండు స్విఫ్ట్ డిజైర్ కార్లు, రెండు స్విఫ్ట్ కార్లు, ఒక క్రెటా కారు వుంది. వీటి విలువ రెండు కోట్ల 45 లక్షల రూపాయలు వుంటుంది. కాగా పట్టుబడ్డ నేరగాళ్లను తదుపరి విచారణ నిమిత్తం చిలకలగూడ పోలీసులకు అప్పగించారు. ఈ కేసులో పరారీలో వున్న బప్పా ఘోష్ సహా మిగతా ఇద్దరి కోసం గాలిస్తున్నారు. ఈ ముఠాను పట్టుకున్న ఉత్తర మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులను డిసిపి సునీల్‌దత్ అభినందించారు. ఈ సమావేశంలో టాస్క్‌ఫోర్స్ ఇంఛార్జి డిసిపి డాక్టర్ శబరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయ నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి వేముల



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి22:** బిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఆదేశాల మేరకు బుధవారం దేశ రాజధాని ఢిల్లీలో నిర్మిస్తున్న బిఆర్ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయ నిర్మాణ పనులను రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి పరిశీలించారు. నిర్మాణ ప్రాంగణం కలియ తిరిగి క్షేత్ర స్థాయిలో పనులను పర్యవేక్షించారు. పనుల పురోగతిపై ఆర్కిటెక్ట్,వర్క్ ఏజెన్సీ తో ఆయన సమీక్ష నిర్వహించారు. అధినేత కెసిఆర్ విధించిన నిర్ణీత గడువులోగా భవన నిర్మాణం పూర్తి కావాలని నిర్మాణ సంస్థ ప్రతినిధులను ఈ సందర్భంగా మంత్రి ఆదేశించారు. మంత్రి వెంట ఉర్దూ ఆకాడమీ చైర్మన్ ముజీబుద్దీన్,ఆర్కిటెక్ట్ ఆస్కార్ నిర్మాణ ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

# 2895 గ్రామాల్లో కంటి వెలుగు పరీక్షలు పూర్తి

## 49.85 లక్షల మందికి కంటి పరీక్షలు

## 1500 క్యాంపులతో కొనసాగింపు

## 9.35 లక్షల మందికి కళ్లద్దాలు పంపిణీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కంటి వెలుగు కార్యక్రమం కొనసాగుతోనే ఉంది. ఇప్పటి వరకు రాష్ట్రంలోని 2895 గ్రామాల్లో కంటి వెలుగు కార్యక్రమాన్ని పూర్తి చేసినట్టు వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. మరో 977 గ్రామాల్లో చివరి దశలోకొనసాగుతోందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 1500 క్యాంపులతో కంటి వెలుగు కొనసాగుతోందని తెలిపారు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 49,85,551 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. పరీక్షలు నిర్వహించిన వారిలో 23,39,863 మంది పురుషులు ఉండగా, మహిళలు 26,41,788 మంది ఉన్నారు.వీరితోపాటు మరో 730 మంది ట్రాన్స్ జెండర్స్ కంటి పరీక్షలను చేయించుకున్నారు.

కంటి పరీక్షల అనం తరం రాష్ట్ర వ్యాప్తంగా 9,35,512 మందికి రీడింగ్ గ్లాసులను పంపిణీ చేశారు. మరో 6,49,507 మందికి ప్రిస్కిప్షన్ గ్లాసెస్ అవసరమని గుర్తించారు. జనవరి 18న సీఎం కేసీఆర్ ఖమ్మంలో కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని ప్రారంభించగా, 19 నుంచి రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కంటి వెలుగును కొనసాగిస్తున్నారు. ఇప్పటి వరకు కంటి పరీక్షలు నిర్వహించిన వారిలో 34,00,417 మందికి కంటి సమస్యలు లేవని తేలింది.

# మెడికల్ విద్యార్థినిపై ర్యాగింగ్ చేసిన వారిని అరెస్టు చేయాలి

## కఠినంగా శిక్షించి.. ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలి

## ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** వరంగల్‌లోని కాకతీయ మెడికల్ కాలేజీలోని మెడికల్ పీజీ విద్యార్థినిపై ర్యాగింగ్‌కు పాల్పడిన వారిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. జూనియర్ పీజీ విద్యార్థినిపై ర్యాగింగ్ చేసి హింసించిన సీనియర్ విద్యార్థిపై ర్యాగింగ్ నిరోధక చట్టం ప్రకారం అరెస్టు చేయాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు డిమాండ్ చేశారు. పీజీ మొదటి సంవత్స రం చదువుతున్న ప్రీతి అనే విద్యార్థినిని సీనియర్ విద్యార్థి వేధింపులకు పాల్పడుతూ తీవ్రమైన చిత్రహింసలకు గురిచేశారని వారు తెలిపారు. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన విద్యార్థిని ఆత్మహత్యాయత్నం చేసిందని.ఇలాంటి చర్యలకు పదే పదే పాల్పడుతున్న కాలేజీ ప్రిన్సిపాల్‌ర్యాగింగ్ చట్టాలపై అవగాహన కల్పించలేదనికనీసంహెచ్చరించే ప్రయత్నం కూడా చేయలేదని నాగరాజు మండిపడ్డారు. నిర్లక్ష్యంగా వ్యవహారించిన ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

రాష్ట్రంలో ర్యాగింగ్ ఘటనలు పెరుగుతున్నాయని.. ఇదో మూడవ ఘటన అని గుర్తు చేశారు. ర్యాగింగ్ రక్కసిని ఎదుర్కొనేందుకు పక్కాగాచట్టాలు ఉన్నావాటి అమలు సక్రమంగా జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని విద్యా సంస్థల్లోనూ విద్యార్థి సంఘాలతో కలుపుకొని అవగాహన సదస్సులను నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఇటువంటి ఘటనలు జరగకుండా ఉండాలంటే విద్యా సంస్థల్లో విద్యార్థి సంఘం ఎన్నికలు నిర్వహించాలని మూర్తి, నాగరాజు డిమాండ్ చేశారు.

# లిక్కర్ స్కాం..గోరంట్ల బుచ్చిబాబును నేటి నుంచి విచారించనున్న ఇడి

**హైదరాబాద్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్ మెంట్ డైరక్టరేట్ (ఈడీ) అరెస్టు చేసి న హైదరాబాద్‌వాసి గోరంట్ల బుచ్చిబాబును రెండు రోజుల పాటు విచారించేందుకు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు బుధవారం అనుమతించింది. ప్రస్తుతం తిహార్ జైల్లో వున్న బుచ్చిబాబును ఈడీ అధికారులు గురువారం నుంచి విచారించనున్నారు. లిక్కర్ స్కాంలో ఈడీ అధికారులు అరెస్టుచేసిన నిందితుల విచారణ కొనసాగుతూనే వుంది. ఇంతకు ముందు ఎపి వైకాపా ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి తనయుడు మాగుంట రాఘవ రెడ్డిని మూడు రోజులపాటు కస్టడీలోకి తీసుకుని విచారించిన ఈడీ అధికారులు ఈసందర్భంగా వెలుగుచూసిన సమాచారం ఆధారంగా ఈ స్కాంలో దక్షిణాది గ్రూప్‌కు చెందిన లింకును చేధించే పనిని ఈడీ అధికారులు వేగవంతం చేశారు. ఈ క్రమంలో ఇప్పటికే అరెస్టయి తీహార్ జైల్లో వున్న హైదరా బాద్ వాసి, కెసిఆర్ తనయ కవిత మాజీ పిఎ బుచ్చిబాబును విచారించేందుకు ఈడీ అధికారులు ఢిల్లీలోని రౌస్‌అవెన్యూ ప్రత్యేక కోర్టులో బుధవారం పిటిషన్ దాఖలు చేయగా దీనిని విచారించిన న్యాయమూర్తి నాగ్‌పాల్ రెండు రోజుల విచారణకు అనుమతించారు. అయితే బుచ్చిబాబును తీహార్ జైల్లోనే విచారించాలని న్యాయమూర్తి ఆదేశించడంతో ఈడీ అధికారులు అందుకుతగినట్లుగా జైల్లో ఏర్పాట్లు చేశారు. కాగా ఇంతకు ముందు బుచ్చిబాబును ఈడీ అధికారులు పలుమార్లు ఢిల్లీలోని తమ కార్యాలయానికి పిలిపించి విచారించడం తెలిసిందే. ఈడీతో పాటు సిబిఐ అధికారులు కూడా ఇతన్ని విచారించడం విదితమే. అయితే తాజాగా వెలుగు చూసిన వివరాల ఆధారంగా బుచ్చిబాబును మళ్లీ విచారించాలని ఈడీ నిర్ణయించింది. కాగా లిక్కర్ స్కాంలో బుచ్చిబాబుతో పాటు హైదరాబాద్‌కు చెందిన బోయినపల్లి అభిషేక్‌ను ఇప్పటికే సిబిఐ అరెస్టు చేయడం విదితమే. ఇతన్ని కూడా పలుమార్లు సిబిఐ విచారించిన తరువాత తీహార్ జైలుకు తరలించగా అతను ప్రస్తుతం అక్కడ రిమాండులో వు న్నాడు. ఈ స్కాంలో తెలంగాణనుంచి వీరిద్దరే అరెస్టు కావడం గమనార్హం.ఎపినుంచి మాగుంట రాఘవ రెడ్డి అరెస్టయ్యారు.

# మార్చి 2 నుంచి పిఠాపురం శ్రీవేంకటేశ్వరుని వార్షిక బ్రహ్మోత్సవాలు

**తిరుమల, ఫిబ్రవరి 22 ప్రభాత వార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం అనుబంధంగా కాకినాడజిల్లా పిఠాపురంలోని శ్రీపద్మావతి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో మార్చి 2వతేదీ నుండి 8వరకు వార్షిక బ్రహ్మోత్స వాలు జరగ నున్నాయి. ఈ బ్రహ్మోత్స వాలకు మార్చి 2వతేదీ గురువారం సాయంత్రం 6గంటలకు మృత్స ంగ్ర హణం, అంకురార్పణ నిర్వహిస్తారు. మార్చి 3వతేదీ ఉదయం 8గంటల నుంచి 8.45గంటల వరకు ధ్వజారోహణంతో బ్రహ్మోత్స వాలు ప్రారంభ మవుతాయి. సాయంత్రం 6గంటలనుంచి రాత్రి 9గంటలవరకు శ్రీవారి కల్యాణోత్స వంనిర్వహిస్తారు. 4న సాయంత్రం 6.30గంటల నుంచి రాత్రి 8.30గంటల వరకు గరుడసేవ, 5,6 తేదీల్లో సాయంత్రం 6.30నుంచి 7.30గంటల వరకు ఊంజల్‌సేవ చేపడతారు. మార్చి 7న ఉదయం 10.30నుంచి 11.15గంటల వరకు చక్రస్నానం, సాయంత్రం 5గంటల నుంచి ధ్వజావరోహణం నిర్వహిస్తారు. చివరగా 8వతేదీ సాయంత్రం 6గంటల నుంచి పుష్పయాగం జరుగుతుంది.

# నిష్పక్షపాతంగా సేవలందిస్తా

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్ధన్‌రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ఉపాధ్యాయులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి.. వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్ధన్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్- రంగారెడ్డి- మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గత రెండు పర్యాయాలు పనిచేసి ఉపాధ్యాయుల పలు సమస్యల పరిష్కారంలో తాను భాగస్వామ్యం అయినట్టు తెలిపారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి మరోసారి తనకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని ఆయన ఉపాధ్యాయ లోకానికి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్- రంగారెడ్డి- మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా కాటేపల్లి జనార్ధన్‌రెడ్డి బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. అంతకంటే ముందు ఉపాధ్యాయులతో ఒక ఫంక్షన్‌హాల్‌లో సమావేశం ఏర్పాటు చేశారు. కాటేపల్లి జనార్ధన్‌రెడ్డికి మద్దతు తెలిపిన పీఆర్‌టీయూ తెలంగాణ సమావేశాన్ని ఏర్పాటు చేసింది. సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం చెన్నయ్య అధ్యక్షతన సభ జరిగింది. సభలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అంజిరెడ్డి, కాటేపల్లికి మద్దతు ఇస్తున్న ఇతర సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాటేపల్లి జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ గత రెండు పర్యాయాలు ఎమ్మెల్సీగా ఎన్నుకొనుటకు అవకాశం కల్పించిన ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. మరోసారి కూడా అవకాశం కల్పించాలని కోరారు. తాను ఎల్లవేళలా ఉపాధ్యాయ లోకానికి అందుబాటులో ఉంటూ ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా నిష్పక్షపాతంగా సేవలందిస్తానని తెలిపారు.

# ఇడికి ఢిల్లీ హైకోర్టు నోటీసులు




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:** లిక్కర్ కేసులో ఢిల్లీ హైకోర్టులో బుధవారం కీలక పరిణామం చోటు చేసుకుంది. ఎన్‌ఫో ర్స్ మెంట్ డైరెక్టరేట్‌కు హైకోర్టు నోటీసులు జారీచేసింది. ఢిల్లీ లిక్కర్ స్కాంకు సంబంధించి మనీలాండరింగ్ ఆరోపణలతో ఈడీ అరెస్ట్ చేసిన ఐదుగురిలో బినోయ్ బాబు ఒకరు. ఆయన బెయిల్ పిటిషన్‌కు సంబంధించి ఈడీకి నోటీసులు జారీచేసింది హైకోర్టు. ఫెర్నోడ్ రికార్డ్ అనే లిక్కర్ కంపెనీలో బినోయ్ జనరల్ మేనేజర్‌గా పనిచేసేవారు. అయితే లిక్కర్ స్కాంకు సంబంధించి కిందటి యేడాది నవంబర్‌లో ఈడీ ఆయన్ని అరెస్ట్ చేసింది. ఫిబ్రవరి 16వ తేదీన ఢిల్లీ ట్రయల్ కోర్టు బినోయ్ బాబుతో సహా నిందితులందరి బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించింది. వాళ్లు తీవ్ర ఆర్థిక నేరానికి పాల్పడినట్లు, కేసు తీవ్రత దృష్ట్యా ఈ దశలో బెయిల్ మంజూరు చేయడం కుదరదని పేర్కొంది. ఈ తరుణంలో బినోయ్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించాడు. దీంతో జస్టిస్ దినేశ్ కుమార్ నేతృత్వం లోని బెంచ్ విచారణ చేపట్టింది. బినోయ్ తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి వాదనలు బుధవారం వినిపిం చారు. మద్యం పాలసీ విధానంలో బినోయ్ ఎలాంటి పాత్ర పోషించలేదని, పైగా సిబిఐ ఆయన్ని ప్రత్యక్ష సాక్షిగా మాత్రమే పేర్కొందన్న విషయాన్ని ఆయన బెంచ్‌కు వినిపించారు. ఈడీ దురుద్దేశపూర్వ కంగానే ఆయనపై అభియోగాలు నమోదుచేసిందని వాదించారు లాయర్ రోహత్గి. దీంతో స్పందించాల్సి ం దిగా ఈడీకి నోటీసులు జారీచేసింది. మరోవైపు ఈడీకూడా తమ అభియోగాలకు బలపర్చే సాక్ష్యాలు ఉన్నట్లు కోర్టుకు విన్నవించింది. ఈతరుణంలో ఈ పిటిషన్‌పై తదుపరి విచారణను మార్చి16వతేదీకి వాయిదా వేస్తున్నట్లు తెలిపింది.

# వార్షిక పరీక్షలకు విద్యార్థులు ప్రణాళికతో సన్నద్ధం కావాలి

## 10 తరగతి ఫలితాల్లో ములుగు ప్రథమ స్థానంలో నిలవాలి: ములుగు డిఇఓ జి.పాణిని



**ములుగు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** విద్యార్థులు పరీక్షలంటే భయం వీడి ప్రణాళికాబద్ధంగా పరీక్షలకు సిద్ధమై ములుగు జిల్లాను పదవ తరగతి ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం లో ఉండాలని డీఈఓ జి.పాణిని తెలిపారు. 10 వ తరగతి ప్రీ ఫైనల్ పరీక్షలు బుధవారం ప్రారంభంమైన సందర్భంగా ములుగు ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించి పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. పరీక్ష పూర్తయిన తర్వాత ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ వార్షిక పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులంతా ప్రణాళికాబద్ధంగా పరీక్షలకు సిద్ధం కావాలని ఆయన సూచించారు. 10 వ తరగతి అనేది కీలకమైనటువంటి ఘట్టం అని దానిని పరిపూర్ణం చేయడంలో విద్యార్థులు శక్తివంచన లేకుండా ప్రిపేర్ కావాలని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి విద్యార్థికి 15 రూపాయల విలువగల పౌష్టికాహారంతో కూడినటువంటి అల్పాహారం విద్యార్థులకు విధిగా అందించాలని ప్రధానోపాధ్యాయులకు ఈ సందర్భంగా తెలిపారు. ఈ నెల 25 వ తారీఖు రోజు నిర్వహించే తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చి అన్ని విషయాలను చర్చించాలని అన్నారు. ప్రీ ఫైనల్ పరీక్షలు పూర్తయిన తరువాత సమాధాన పత్రాలు దిద్ది వారికి సలహాలు సూచనలు ఇవ్వాలని, విద్యార్థుల స్థాయిని బట్టి ఏబిసి గ్రూపులుగా విభజించి అభ్యసనలో వెనుకబడినటువంటి విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక బోధన చేయాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా డీఈఓ వెంట సమగ్ర శిక్ష క్వాలిటి కో ఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి, ఏసిజిఈ అప్పని జయదేవ్, డిసిఈబి సహాయ కార్యదరి ్శ విక్రం రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పయ్యావుల కేశవ్‌కు భద్రత కల్పించండి: ఎపి హైకోర్టు

**విజయవాడ,ఫిబ్రవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ పబ్లిక్ అకౌంట్స్ చైర్మన్,ఉరవకొండ శాసన సభ్యుడు పయ్యావుల కేశవ్‌కు భద్రత కల్పించాలని రాష్ట్ర హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.భద్రతకు సంబంధించి పయ్యావుల కేశవ్ హైకోర్టులో పిటి షన్ దాఖలు చేసారు.గతంలో ఈ పిటిషన్‌పై విచారణ సందర్భంలో కౌంటర్ దాఖలు చేయాలని ఏపీ ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది.ఈ క్రమంలో వాయిదా అనంతరం బుధవారం విచా రణకు వచ్చిన ఈ కేసులో ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయలేదు.ఉరవకొండలో పరిస్థితులు ఏమిటో తెలుసనని, అయినప్పటికి కౌంటర్ దాఖలు చేయకపోవడమేమిటనీ న్యాయస్థానం ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. కేశవ్‌కు వన్ ప్లస్ వన్ సెక్యూరిటీ ఇవ్వాలని ఆదేశించింది.

ఇందుకు గాను ఆరుగురు భద్రతా సిబ్బందిపేర్లు ఇవ్వాలని ధర్మాసనం సూచిం చింది. అందులో ఇద్దరిని సెక్యూరిటీగా నియమిం చేందుకు తగిన ఆదేశాలు ఇస్తామని న్యాయస్థానం వెల్లడించింది. గతంలో కేశవ్‌కు టు ప్లస్ టు సెక్యూ రిటీ సిబ్బంది ఉండేది.ఇటీవల వివిధ కారణాల రీత్యా ప్రభుత్వం కేశవ్‌కు భద్రతను తొలిగించింది.

# భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఉన్నత విద్యలో మార్పులు

## ఉపాధి లభించేలా కోర్సుల రూపకల్పన

## వచ్చే యేడాది నుంచి ఓయూ, కేయూలో పాఠ్యప్రణాళికల్లో మార్పులు

## ఉన్నత విద్యా మండలి నిర్వహించిన సదస్సులో వక్తలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత విద్యలో మార్పులను తీసుకురానున్నారు. ఉపాధి కల్పించేలా కోర్సు ల రూపకల్పన చేయనున్నారు. తెలంగాణ బోధన ప్రణాళిక అభివృద్ధి ప్రాజెక్టుపై తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి బెంగళూరుకు చెందిన అబెరిస్ట్విత్ యూనివర్సి టీ, సౌత్ ఇండియన్ బ్రిటిష్ కౌన్సి ల్ సౌజన్యంతో బుధవారం సెంటర్ ఫర్ ఎకనమిక్ సోషల్ స్టడీస్(సెస్)లో వర్క్‌షాపును ప్రారంభించింది. ఈ వర్క్‌షాపు నేడు(గురువారం) కూడా జరగనుంది. వర్క్‌షాప్‌లో విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ, కళాశాల విద్య కమిషనర్ నవీన్ మిత్తల్, బంగోర్ వర్సి టీ వీసీ ప్రొఫెసర్ జనకపుష్పనాథన్, బ్రిటిష్ కౌన్సి ల్‌కు చెందిన ప్రొఫెసర్ ఉషాకిరణ్, సెస్ డైరక్టర్ ప్రొఫెసర్ రేవతి, ఉస్మానియా యూనివర్సి టీ వీసీ ప్రొఫెసర్ డి రవీందర్ తదితరులు పాల్గొన్నారు. వర్క్‌షాపులో ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి మాట్లాడుతూ స్థానిక, జాతీయ, అంతర్జాతీయ అవసరాలకు అనుగుణంగా తెలంగాణ ఉన్నత విద్య బోధన ప్రణాళికను రూపొందించేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఈ ప్రక్రియలో విదేశీ విశ్వవిద్యాలయాల తోడ్పాటు ఆహ్వానించదగ్గ పరిణామం అన్నారు. సరికొత్త విధానాలను ముందుకు తీసుకెళ్లడంలో ప్రభుత్వం సహకరిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఉస్మానియా, కాకతీయ యూనివర్సి టీల పరిధిలో చరిత్ర, వాణిజ్య, ఆర్థిక, రాజనీతి శాస్త్రాల్లో వచ్చే ఏడాది నుంచి కొత్తపాఠ్య ప్రణాళికను అమలులోకి తీసుకురానున్నట్టు చెప్పారు. విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ మాట్లాడుతూ యూకే, యూఎస్ వంటి అభివృద్ధి చెందిన దేశాలతో సమానంగా రాష్ట్ర ఉన్నత విద్యలో మార్పులు మంచి పరిణామం అన్నారు. నైపుణ్యవంతమైన విద్యను అండర్ గ్రాడ్యుయేట్ స్థాయి నుంచి అందించగలమన్న విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టులు, సామాజిక విశ్లేషణాత్మక విద్యకు శ్రీకారం చుట్టాల్సి న అవసరం ఉందన్నారు. ఆలోచనాత్మక విద్య బోధన కోసం సాగుతున్న ప్రయత్నానికి అన్ని విధాల సహకరిస్తామని కరుణ తెలిపారు. చదువు పూర్తయిన విద్యార్థులు తేలికగా ఉపాధి పొందేలా విద్యా విధానం ఉండాలని కళాశాల విద్య కమిషనర్ నవీన్ మిత్తల్ అన్నారు. విద్యార్థులు సాధిస్తున్న డిగ్రీలు వాస్తవ విజ్ఞానానికి కొలమానం కావడం లేదన్నారు. అసలైన సృజనాత్మక విధానంతో విద్యార్థులను పరీక్షించాల్సి న అవసరం ఉందన్నారు. ప్రస్తుత పరీక్షా విధానం విద్యార్థులోలన దాగున్న అసలైన ప్రతిభను వెలికి తేవడం లేదన్నారు. విద్యార్థులోలన నిగూఢంగా ఉన్న జ్ఞాపకశక్తికి పదును పెడితే విభిన్న కోణంలో ఆలోచనా విధానం మెరుగు పడుతుందన్నారు.

# శ్రీవాణి బ్రేక్ కరెంట్ బుకింగ్ పునఃపారంభం

## ఆఫ్‌లైన్‌లో రోజుకు 150 టిక్కెట్లు జారీ

**తిరుమల,ఫిబ్రవరి 22ప్రభాతవార్తప్రతినిధి:** పలు కారణాలతో శ్రీవాణి ట్రస్ట్ దాతల భక్తులకు తిరుమలలో జారీఅవుతూ నిలుపుదల చేసిన శ్రీవాణి బ్రేక్ దర్శనం టిక్కెట్ల కౌంటర్‌ను ఎట్టకేలకు బుధవారం ఉదయం పున:ప్రారంభించారు. తిరుమలలో అదనపు ఇఓ కార్యాలయంలోని ప్రత్యేక కౌంటర్లలో రోజుకు 150 టిక్కెట్లు కేటాయిస్తారు. తొలిరోజు పున:ప్రారంభమైన కౌంటర్‌నుంచి రాత్రి వరకు 70టిక్కెట్లు భక్తులు అందుకున్నట్లు తెలుస్తోంది. ఇక్కడ భక్తుల నుంచి స్పందన ఉండటంతో మార్చి 1వతేదీ నుంచి 400 టిక్కెట్లు రోజువారీగా శ్రీవాణి బ్రేక్ దర్శనమ్ జారీకి చర్యలు తీసుకుంటారు. శ్రీవాణి బ్రేక్ దర్శనమ్ టిక్కెట్ల విషయంలో (10వేల రూపాయలు విరాళం),500 రూపాయలు టిక్కెట్‌కు చెల్లిస్తారు. గతంలో ఆఫ్‌లైన్ విధానంలోనే రోజుకు 2,500 టిక్కెట్లు కొండపైనే జారీచేసేవారు. ఆతరువాత గదుల కొరతతో ఈ టిక్కెట్లు తిరుపతిలోని మాధవం విశ్రాంతి భవనంకు కౌంటర్లు మార్పుచేశారు. ఇక్కడా రోజుకు 2,500వరకు టిక్కెట్లు జారీచేశారు. అయితే గతంలో బ్లాక్‌మార్కెటింగ్ చేస్తున్నారనే ఆరోపణలతో 2022 డిసెంబర్ 29న ఆఫ్‌లైన్‌లో కరెంట్ బుకింగ్ కౌంటర్‌ను మూసివేశారు. ఏకంగా టిక్కెట్ల కోటాను తగ్గిస్తూ తిరుపతి విమానాశ్రయంలో ఈ శ్రీవాణి బ్రేక్ టిక్కెట్ల కౌంటర్‌ను ప్రారంభించారు.500 ఆన్‌లైన్‌లో, 250 ఆఫ్‌లైన్‌లో జారీచేస్తున్నారు. ఇందులో విమానాశ్రయంకు కేటాయించిన టిక్కెట్లు మిగిలిపోతుండటం, చాలావరకు ఇతర రాష్ట్రాలు, విదేశాల నుంచి పలురకాలుగా తిరుమలకు చేరుకున్న భక్తులు ఆఫ్‌లైన్‌లో శ్రీవాణిబ్రేక్‌పై సుముఖత చూపుతుండటం, టిటిడికి భక్తుల నుంచి విజ్ఞప్తులు పెరగడంతో కరెంట్ బుకింగ్‌ను బుధవారం పునరుద్ధరించారు. 28వతేదీ వరకు రోజుకు 150 టిక్కెట్లు లెక్కన తిరుమలలో,రేణిగుంట విమానాశ్రయంలో 100 టిక్కెట్లు కేటాయిస్తారు.

# గోఆధారిత ప్రకృతి వ్యవసాయంపై ప్రోత్సాహం

## బారామతి కృషి విజ్ఞాన కేంద్రంలో టిటిడి అధికారులు



**తిరుమల, ఫిబ్రవరి 22ప్రభాతవార్త ప్రతినిధి:** రైతులకు మెళకువలు, సాంకేతికను జోడించి సంప్ర దాయ వ్యవసాయం చేయడంపై ప్రోత్స హించే దిశగాతిరుమల తిరుపతి దేవస్థానం చర్యలు చేపట్టింది. ఇప్పటికే గోఆధారిత ప్రకృతి వ్యవసాయం చేయడంపై రైతులను ప్రోత్స హిస్తూ, వారికి శిక్షణా కార్యక్రమాలు తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహిస్తోంది. ఇందుకు దేశీయ గోజాతుల అభివృద్ధి, డెయిరీల నిర్వహణపై మహారాష్ట్రలో క్షేత్రస్థాయి అధ్యయనం టిటిడి జెఇఓ సదాభార్గవి, సిఇ నాగేశ్వరరావు, ఎస్వీగోశాల డైరెక్టర్ డాక్టర్ హరనాథరెడ్డి, ఎస్వీ పశువైద్యవిశ్వ విద్యాలయం విస్తరణ సంచాలకుడు డాక్టర్ వెంకటనాయుడు బృందం బుధవారం పర్యటిం చింది. బారామతిలోని కృషి విజ్ఞానకేంద్రంలో క్షేత్ర స్థాయి అధ్యయనం చేసింది. జన్యుప్రక్రియ ద్వారా దేశీయ గోజాతులను పెద్దఎత్తున అభివృద్ధి చేస్తున్న విధానాన్ని పరిశీలించింది.

దేశీయ గోజాతుల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం,యాజమాన్య పద్ధతులు, స్వచ్ఛమైన పాల దిగుబడికి అనుస రిస్తున్న విధానాలను అధ్యయనం చేసింది. టిటిడి గోశాలలో రోజుకు 4వేల లీటర్ల స్వచ్ఛమైన దేశవాళీ ఆవు పాలను దిగుబడి చేసు కోవడానికి అనుసరించాల్సి న విధానంపై శాస్త్ర వేత్తలతో, అధికారులతో చర్చించారు. రైతులను సంప్రదాయ వ్యవసాయంపై ప్రోత్స హించ దానికి బారామతిలో పాటిస్తున్న మెళకువలను తెలుసుకున్నారు.

వార్త

పోరాడి సాధించిన విజయాలే అత్యంత ప్రీతిపాత్రమైనవి.

-హెచ్.డబ్ల్యు. బీచర్

# ప్రాణాలు తీస్తున్న వీధికుక్కలు!

పట్టపగలు జనారణ్యంలో కుక్కల గుంపు దాడిలో నాలుగేళ్ల బాలుడు మృత్యువాతపడ్డాడు. ఇదెక్కడో అడవుల్లోనో, నిర్జన ప్రదేశంలోనో జరిగిందికాదు. విశ్వనగరంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణ రాజధాని హైదరాబాద్ నడిబొడ్డులో ఆదివారం మధ్యాహ్నం జరిగింది ఈ ఘోర సంఘటన. రెక్కాడితే డొక్కాడని దంపతులు నిజామాబాద్ జిల్లా నుంచి కడుపుచేతపట్టుకొని భాగ్యనగరానికి వచ్చి పని చేసుకుంటున్నారు. వారి నాలుగేళ్ల కుమారుడిపై గుంపులుగా వచ్చిన వీధికుక్కలు చుట్టుముట్టాయి. జంతువును వేటాడినట్లు ఒక్కసారిగా విరుచుకుపడ్డాయి. ఎక్కడపడితే అక్కడ కొరికాయి. పులినోట చిక్కిన లేడి పిల్లలా తప్పించుకోలేని దీనపరిస్థితి ఆ చిన్నారిది. నడిరోడ్డుపై కుక్కలు విచక్షణారహితంగా కరుస్తుంటే ఆ బాలుడు చేస్తున్న ఆర్తనాదాలు అరణ్యరోదనగా మిగిలిపోయాయి. ఎవరూ అడ్డుకొని కాపాడలేకపోయారు. తీరా తండ్రి వచ్చి అడ్డుకునే సరికి జరగాల్సింది జరిగిపోయింది. రక్తపుమడుగులో రోడ్డుపై కొన ఊపిరితో కొట్టుకుంటున్న బాలుడిని తండ్రి భుజానవేసుకొని ఆగమేఘాలపై ఆస్పత్రికి చేరినా ఫలితం దక్కలేదు. ప్రాణాలు పోయాయి. హృదయవిదారక దృశ్యాలను సామాజిక మాధ్యమాల్లో చూసిన ఎంతటి బండగుండె అయినా కన్నీటిపర్యంతంకాక తప్పదు. కుమారుడిపై గంపెడు ఆశలు పెట్టుకున్న తల్లిదండ్రులు కుప్పకూలిపోయారు. ఎవరు ఏమిచ్చినా, మరెన్ని ఓదార్పు మాటలు చెప్పినా పోయిన ప్రాణాలు తిరిగిరావు. ఆ తల్లిదండ్రుల గర్భశోకాన్ని తీర్చలేవు. కుక్కల దాడిలో మరణించడం ఇది మొదటిదికాదు, చివరిది కూడా కాకపోవచ్చు. ఎన్నో జరుగుతున్నాయి. కుషాయిగూడాలో గతంలో ఇలాంటి సంఘటనలో ఎనిమిదేళ్ల బాలికను వీధికుక్కలు అత్యంత దారుణంగా కొరికి చంపాయి. అలాగే ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి కూతవేటు దూరంలో ఉన్న అడవి తక్కెళ్లపాడు గ్రామంలో గతంలో ఇలాంటి ఘోర సంఘటనే చోటు చేసుకున్నది. దంపతులు ఇరువురు కూలిపని కోసం వెళ్లిన సమయంలో ఇంటిముందు ఆడుకుంటున్న వారి నాలుగేళ్ల కుమారుడిపై కుక్కల గుంపు దాడి చేసి ఇష్టానుసారంగా కొరికి చంపేశాయి. ఆ సమయంలో ఆ బాలుడు చేసిన ఆర్తనాదాలు ఎవరి గుండెను కరిగించలేకపోయాయి. అంతకుముందు విశాఖపట్నంలో ఒక ఇంటిముందు ఉన్న ఒకటిన్నర సంవత్సరం శిశువును వీధికుక్కలు మూకుమ్మడిగా దాడిచేసి ముఖం నుంచి కాలిగోటి వరకు దాదాపు రెండువందలయాభై గాట్లతో బీభత్సం సృష్టించాయి. శరీరాన్ని ముక్కలు ముక్కలుగా కొరకడంతో చిన్నారి పొట్టనుంచి పేగులు కూడా బయటపడ్డాయి. ఇలా ఎందరో ప్రాణాలను హరిస్తున్నాయి. ఇక దాడుల సంగతి అటుంచితే కుక్క కరిస్తే తద్వారా వ్యాపించే రేబీస్ వ్యాధి ప్రాణాంతకంగా తయారవుతున్నది. కుక్క కాటుతో వచ్చే రేబీస్ వ్యాధితో సంభవిస్తున్న మరణాలు అధికశాతం భారతదేశంలోనే ఉన్నాయి. ఈ విషయంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎన్నోసార్లు హెచ్చరించింది. వ్యాధి నిరోధక అనువైన టీకాలను సామాన్యులందరికీ అందుబాటులోకి తెచ్చేందుకు చేసే ప్రయత్నాలు అంతగా ఫలించడంలేదు. తెలుగురాష్ట్రాల్లో అనేక ఆస్పత్రుల్లో కుక్క కరిచిన తర్వాత జరగాల్సిన చికిత్సకు అవసరమయ్యే మందులు లేవనే చెప్పొచ్చు. తెలంగాణలోనే కాదు అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ వీధికుక్కల బెడద రాను రాను పెరిగిపోతున్నది. 2021లో ఇరవైనాలుగువేలమంది కుక్కకాటుకు గురికాగా 2022నాటికి అది ఎనభైవేలకు పైగా పెరిగిపోయింది. మొత్తం తెలంగాణలో ఇరవై, ఇరవై ఐదు లక్షలవరకు వీధి కుక్కలు ఉండవచ్చునని అంచనా. హైదరాబాద్‌లోనే ఐదులక్షల డెబ్బైఐదువేల వీధికుక్కలున్నట్లు మున్సిపల్ అధికారులు చెప్తున్నారు. వీటిని నియంత్రించేందుకు స్టెరిలైజేషన్ కార్యక్రమం చేస్తున్నట్లు రికార్డుల్లో రాసుకుంటున్నా పెరుగుతున్న కుక్కల సంఖ్యను పరిశీలిస్తే వాస్తవాలకు దూరంగా ఆ లెక్కలు ఉన్నాయేమోననిపిస్తున్నది. కుక్కల పునరుత్పత్తి ప్రక్రియను నియంత్రించేందుకు స్టెరిలైజేషన్ కార్యక్రమానికి ఈ ఐదేళ్లలో కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టారు. హైదరాబాద్‌లో నాలుగు లక్షల కుక్కలకుపైగా స్టెరిలైజేషన్ చేసినట్లు అధికారికంగానే ప్రకటిస్తున్నారు. ఇక రేబీస్ నిరోధక టీకాల కొనుగోలు, సరఫరా అంతా ఒకమిథ్యగా మారిపోతున్నది. కోట్లాది రూపాయల వ్యయం చేసి కొన్నట్లు చెప్తున్న మందులు మాత్రం అందుబాటులో ఉండడం లేదు. వీటి కొనుగోళ్లలో కూడా అవకతవకలు జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. అటు మున్సిపాలిటీలు కానీ, ఇటు పంచాయతీలు కానీ నిర్దిష్టమైన కార్యక్రమాలు తీసుకోకపోవడంతో పెరిగిపోతున్నాయి. గ్రామాల్లో మనుషులపైనే కాదు పశువులపైన, గొర్రెలు, మేకలపై కూడా దాడులు చేసి తీవ్రంగా నష్టంచేస్తున్నాయి. తెలుగురాష్ట్రాల్లో అనేక మంది బాలబాలికలతోపాటు ఎంతోమంది ఈ కుక్కలబారిన పడి ప్రాణాలు వదులుతున్నా పాలకులు అంతగా శ్రద్ధ తీసుకోవడం లేదనే వాదన జరుగుతున్న సంఘటనలకు బలం చేకూరుస్తున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థతోపాటు దేశంలోని కేంద్ర ఆరోగ్యసేవల డైరెక్టర్ జనరల్ కార్యాలయం రూపొందించిన మార్గదర్శక సూత్రాలను త్రికరణశుద్ధిగా అమలుకు అన్నిస్థాయిల్లో ప్రయత్నాలు జరగాలి. ఇప్పటికైనా పాలకులు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధతీసుకోవాల్సిన అవసరంఉంది. రేబీస్ చికిత్సకు అవసరమైన అన్ని మందులు మండల, కేంద్రాల్లోని అన్ని ఆస్పత్రుల్లోనూ అందుబాటులో ఉంచాలి. ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా కుక్కకాట్లు, తద్వారా వచ్చే రేబీస్‌వ్యాధి మరెందరినో కబళించకతప్పదు.

యుద్ధ సమయంలోనైనా, శాంతి సమయంలోనైనా ప్రభుత్వ ఆశయం ఒక్కటే కావాలి.



విలియం హెన్రీ బ్యారన్

సరైన ప్రదేశంలో, సరైన విషయం చెప్పడం ఎంత అవసరమో, తగని చోట, తగనిమాట చెప్పకుండా ఉండటం కూడా అంతే అవసరం.



ఎమర్సన్

## ప్రజావాక్కు



### వీధి కుక్కల బెడద

గ్రేటర్ హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉంది. ప్రధానంగా కాలనీలలో వీధి కుక్కల సంచారంతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. ఎక్కడ చూసినా గుంపులు గుంపులుగా సంచరిస్తూ, వింత అరుపులతో ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. వీటి కాటుకు గురవుతున్న వారి సంఖ్యరోజురోజుకు పెరిగిపోతోంది. ప్రతి రోజు ఏదో ఒకచోట కుక్కకాటుకు గురైన వార్తలే వినిపిస్తున్నాయి. నిన్నటి వరకూ కుక్కలు కరిచేవి. ఇప్పుడు పసిపిల్లల ప్రాణాలు తీస్తున్నాయి. మూగజీవులను ఏమీ చేయవద్దని చెప్పే పెద్ద మనుషులు, అవి పిల్లల ప్రాణాలు తీస్తుంటే నోరు మెదపకపోవడం శోచనీయం. అధికారులు చోద్యం చూస్తున్నారు ఇప్పటికైనా అధికారులు మేల్కొని కుక్కల నియంత్రణకు తగు చర్యలు చేపడితే బాగుంటుంది.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### దేశంలో రోజుకో రాజకీయ వేడి

రాష్ట్రాభివృద్ధి, ఢిల్లీ మేయర్ ఎన్నిక మూడు సార్లు వాయిదా పడి సుప్రీంకోర్టు జోక్యంతో ఒక కొలిక్కి వచ్చింది. లెఫ్టినెంట్ గవర్నర్‌ద్వారా అక్కడిఇతర ప్రజాప్రతినిధుల్నిఎన్నికకు ముందే నామి నేట్‌చేసి, వారిసంఖ్యాబలంతో పదవిని లాక్కుందామనుకుంది. అయితే నామినేట్ అయిన సభ్యులకు ఓటింగ్ హక్కు ఉండదు. ఆ నియమాన్ని వేరేలా నిర్వహించి లాభం పొందుదామన్న ఆశని సుప్రీంకోర్టు స్పష్టంగా కొట్టిపడేసింది. ఆ నగరపాలక సంస్థలో మేయర్‌ని ప్రజల ద్వారా ఎన్నికయిన వారికే వారితరఫునఎన్నుకునే హక్కుందనినామినేటెడ్ సభ్యులకు అలాంటి హక్కులేదని చెప్పి ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడింది. ఢిల్లీ మేయర్ ఎన్నికల విషయంలో బిజెపిని తప్పుపట్టగలం కానీ శివసేన విషయంలో అలాఅనలేం. ఈ కేసు కూడా సుప్రీం దగ్గరకు చేరింది. ఏతావాతా అనుకునేదేమిటంటే దేశంలో రాజకీయంగా అనవసరపు వేడి పెరిగింది.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### వేసవి జాగ్రత్తలు

రాష్ట్రంలో వేసవి ఉష్ణోగ్రతలు ఫిబ్రవరినెల నుండే ఎక్కువగానమోదు అవుతున్నాయి. ఆరోగ్యశాఖ తగు సూచనలు ఇవ్వాలి. వడగాలులు ఇంకా ఎక్కువగా అయ్యే అవకాశం ఉంది. కరోనాసమయంలో వలే ఆరోగ్యసూత్రాలు పాటించాలి. చంటిపిల్లల నుండి వృద్ధుల వరకు శారీరకంగా ఎండవేడికి తట్టుకోలేనివారి గురించి ప్రభుత్వం ఆలోచించి నూతనసంక్షేమపథకం ప్రారంభించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### విద్యాసంస్థల్లో కుల వివక్ష?

ప్రతిష్టాత్మక జాతీయ విద్యాసంస్థలలో చదువుతున్న ముగ్గురు విద్యార్థులు నాలుగురోజుల వ్యవధిలో ఆత్మహత్యలకు పాల్పడటం కలవరపరుస్తోంది. ఒత్తిడినంతటినీ అధిగమించి ఐఐటిలలో సీటు సంపాదించడం సాధారణ విషయంకాదు. ఇలాంటి ముగ్గురు విద్యార్థులు ఈ నెల ప్రతిష్టాత్మక బాంబే మద్రాస్ ఐఐటిలు, కాలికట్ ఎన్ఐటిలో ప్రాణాలు తీసుకున్నారు. ఉన్నత విద్యాసంస్థల్లో వ్యవస్థాగతఅసమానతలు, వివక్ష, విద్యకు సంబంధించిన తీవ్రమైన ఒత్తిడి బలవన్మరణాలకు ప్రధాన కారణమని ప్రాథమికంగా తేలింది. ఇందులో ఒక విద్యార్థి కులం ఆధారంగా తీవ్ర వివక్షకుగురవడం, ర్యాగింగ్‌వల్లే దర్శన్ బలవన్మరణానికి పాల్పడ్డాడంటున్నతోటివిద్యార్థులు, అక్కడిఅధ్యాపకుల వాంగ్మూలాన్ని తీసుకుని దీనిపై పూర్తిస్థాయి దర్యాప్తు చేయించడం అత్యవసరం. ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో సైతం సంస్థాగత అసమానతలు, వివక్ష కొనసాగుతున్నాయి. ఫలితంగా విద్యార్థులు తీవ్రమైన ఒత్తిడికి గురవుతున్నారు. ఇప్పటికైనా పరిస్థితిని చక్కదిద్దేందుకు ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ద్వంద్వ ప్రమాణాలు తగదు!

ముఖ్యమంత్రిగారు పన్నుల భారం పెంచి ప్రజలకు చేసింది ఏమీ లేకపోగా తరచూ తమ పార్టీ నేతలను ప్రజల మధ్యకు వెళ్లమంటున్నారు. మరి అదే ప్రతిపక్షాలు వెళుతుంటే పలు ఆంక్షలు పెట్టి వారిని వేధింపులకు గురిచేస్తున్నారు. బెయిల్ మీద ఉన్న ముఖ్యమంత్రి రాజకీయ అధికారంతో ప్రత్యర్థులపై తప్పుడు కేసులు బనాయించి, వేధింపులకు గురి చేయడం సబబు కాదు. ఇంకా అధికారంలో కొనసాగేది కొద్దికాలమే! ఇలాంటి దుర్మార్గపు పోకడలకు తగిన మూల్యం చెల్లించుకోకతప్పదు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### అనైతిక చర్య

రాష్ట్రంలో కొన్ని నగర పాలక సంస్థలు స్మశానాల్లో శవ దహనానికి మూడు నుండి ఐదు వేల దాకా పేద, గొప్పా అన్న బేధం లేకుండా అధికారికంగా వసూలు చేస్తున్నారు. ఇటువంటి నిర్ణయంపై సర్వత్రా ఆందోళన వ్యక్తం అవుతున్నాపాలకులు వెనకడుగు వేయకపోవడం ఆందోళనకరం. పట్టణ, స్థానిక సంస్థలు తమ సామాజిక బాధ్యతలో భాగంగా కొన్ని సేవలు ఉచితంగా అందించాల్సి ఉంది. స్మశాన సేవలు ఈ ఉచిత కోవలోకే చెందుతాయి. ప్రజల నుండి భారీగా వసూలు చేసే పన్నులను ఈ ఉచిత సేవలకు వినియోగించాల్సి ఉంది.

-ఎన్. రామారావు, శ్రీకాకుళంజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# పెరుగుతున్న ధరలను నియంత్రించలేరా?

*ప్రభుత్వమే తమ వద్ద నిలువ ఉన్న ధాన్యాన్ని విదేశీ మారకద్రవ్యం కోసం అమ్ముతుంది. ఈ లాభాపేక్ష లేకుండా నిల్వపెట్టిన సరుకులను మార్కెట్లోకి తరచుగా విడుదల చేస్తే ధరల పెరుగుదల నుంచి ప్రజలను కాపాడవచ్చు. ఇప్పటికే భారతదేశం నుండి ఇతర దేశాలకు యువత ఎక్కువ శాతం వలసపోతుంది. 36శాతం ప్రజలు ఇతర దేశాల్లో నివసించడానికి ఇష్టపడుతున్నారని ఇంటర్నేషనల్ సంస్థ ఒకటి పేర్కొంది. దేశంలో ఆర్థికంగా ఇబ్బందికర పరిస్థితులున్నాయని ప్రజలు ఎంత మొత్తుకున్నా ప్రభుత్వాలు మాత్రం ఎన్నికలపైనే దృష్టి కేంద్రీకరించి ప్రజలను పట్టించుకోవడం లేదని విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించి, మౌలిక వసతుల కల్పనకు తగిన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.*

డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి

భారత ఆర్థిక వ్యవస్థ పర్చేసింగ్ పవర్ ప్రాపర్టీ (పిపిపి) లెక్కలను బట్టి 3.36 ట్రిలియన్ డాలర్ జిడిపితో ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉంది. డాలర్ మారక ద్రవ్య విలువను బట్టి చూసినా భారత్ 691.87 బిలియన్ డాలర్ల జిడిపితో ప్రపంచంలో ఐదవ స్థానంలో ఉంది. నేటి భారత ఆర్థికవ్యవస్థ పెరుగుదలకు సేవల రంగమే దోహదపడుతున్నప్పటికీ పనిచేసే జనాభాలో మూడింట రెండువంతుల మంది వ్యవసాయంలోనే నిమగ్నమై ఉన్నారు. ప్రపంచ బ్యాంకు తలసరి ఆదాయ ప్రాతిపదికన నాలుగు విధాలుగా విభజించింది. నిమ్మ వర్గ దేశాలు తలసరి వార్షిక ఆదాయం 875 డాలర్ల కంటే తక్కువగా ఉండడం, అల్ప మధ్యస్థ ఆదాయ వర్గ దేశాల తలసరి వార్షిక ఆదాయం 875-3465 డాలర్ల మధ్య ఉండడం, అధిక మధ్యస్థ ఆదాయవర్గ దేశాల తలసరి ఆదాయం 3465-10,725 డాలర్ల ఉన్నాయి. అధిక ఆదాయ వర్గ దేశాల తలసరి వార్షిక ఆదాయం 10,726 డాలర్ల కంటే ఎక్కువగా ఉండడం. 2005 భారత తలసరి వార్షిక ఆదాయం 720 డాలర్లు. కనుక భారత్ నిమ్మ ఆదాయవర్గ దేశంగా పరిగణించబడుతుంది. దేశ పారిశ్రామిక జనాభాలో 58శాతం మంది ప్రాథమిక రంగంలో నిమగ్నమై ఉన్నారు. స్థూల జాతీయ ఉత్పత్తిలో 19.4 శాతం ఆదాయం వీరి ద్వారా లభిస్తుంది. ఉక్రెయిన్ యుద్ధప్రభావంగా ప్రపంచవ్యాప్తంగానే కార్మిక వ్యవస్థలపై ప్రభావం చూపింది. ప్రాశ్చాత్య దేశాలేకాకుండా దక్షిణాసియా కూడా దీనిబారిన పడింది. శ్రీలంక ఆర్థిక వ్యవస్థ సంక్షోభంలో ఉంది. వివిధకారణాల వల్ల పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థ కూడా క్షీణదశకు చేరుకుంది. బంగ్లాదేశ్ ఎకానమీ మాత్రం చాలా విషయాల్లో రాణిస్తుంది. సవాళ్లను కూడా ఎదుర్కొంటుంది. దక్షిణాసియా దేశాల్లో భారతదేశ ఆర్థిక వ్యవస్థ మిగతా వాటికన్నా మరింత స్థిరంగా మెరుగైన స్థితిలో ఉంది. అయితే ఇతర దక్షిణాసియా దేశాలతో భారత్‌ను పోల్చలేం అని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రస్తుతం పాశ్చాత్య దేశాల ఆర్థిక వ్యవస్థలో క్షీణదశ ఉంది. భారతదేశ ఆర్థిక వ్యవస్థ మాత్రం పురోగమిస్తుంది. కానీ భారత ప్రజల వ్యక్తిగత ఆదాయం పాశ్చాత్య దేశాల స్థాయికి చేరుకోవడానికి చాలా సమయం పడుతుంది. భారత స్వాతంత్రోద్యమ చరిత్రలో ఎన్నో ఏళ్ల ప్రభుత్వ సామ్యవాద విధానాన్ని ఆచరించడమే కాక ప్రైవేట్ సెక్టార్ విదేశీ వాణిజ్యం విదేశీ పెట్టుబడులను నియంత్రించింది. 1990 మొదలు ఆర్థిక సంస్కరణల ద్వారా ప్రభుత్వం విదేశీ వ్యాపారంపై నియంత్రణలు తగ్గించి మార్కెట్ వ్యవహారాలను సులభతరం చేసింది. అయితే ప్రభుత్వ ఆధీనంలోని పరిశ్రమలను ప్రైవేటీకరణ మాత్రం నెమ్మదిగాసాగుతుంది. పెరుగుతున్న జనాభాకు మౌలిక వసతుల కొరత, పెరుగుతున్న అసమానత, నిరుద్యోగం 1980 నుండి పది శాతం మాత్రమే తగ్గినా పేదరికం ఇవన్నీ భారతదేశాన్ని పట్టిపీడిస్తున్న ఆర్థిక సామాజిక సమస్యలు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న ఆర్థిక మాంద్యం పరిస్థితుల



కారణంగా కొన్ని దేశాలలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ యేడాదిలో మాంద్యం మరింత తీవ్రంగా ఉండవచ్చునని ఆర్థికనిపుణులు హెచ్చరిస్తున్నారు. 2022 ప్రపంచ వృద్ధిరేటు 2.2 శాతం, 2023లో ఇది 2.7శాతానికి పడిపోతుందని అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్) నిరుడు అక్టోబరులోనే వెల్లడించింది. ఈ లోగా డలర్ సాధారణంగానే బలపడుతుంది. 2008- 09 ఆర్థిక మాంద్య కాలంలో డాలర్ సూచి 71 నుంచి 89కి పెరిగింది. ఆ తర్వాత కిందికి వచ్చింది. అంటే సాధారణంగా మాంద్యం సమయంలో డాలర్ తొలుత బలపడి తర్వాత బలహీన పడుతుంది. విదేశాలపై ఉన్నట్టే ఒకవేళ భారత్‌పైన మాంద్య ప్రభావం ఉంటుందని భావించినా ఆర్థిక మాంద్యకాలం నుంచి విదేశీ పెట్టుబడులు భారత్‌లో విశేషంగా ప్రవహించి ఆ ప్రభావం కొన్నాళ్లు కొనసాగుతుందని చరిత్ర చెబుతుంది. 2008-09 ఆర్థిక సంక్షోభ సమయంలో భారత్ నుంచి 1200 కోట్ల డాలర్ల మేర ఈక్విటీ వెనక్కి తరలిపోయింది. 2009లో మార్చి, జూన్ మధ్య తిరోగమనం పట్టడంతో తిరిగి ఈక్విటీ రూపంలోపెట్టుబడులు భారత్‌లోనికి రావడం మొదలయ్యాయి. అదేయేడాది మార్చి, డిసెంబర్ కాలంలో 1800 కోట్ల డాలర్ల మేర విదేశీ పెట్టుబడులు భారత్‌లోకి వచ్చాయి. దీన్నిబట్టి మాంద్యప్రభావం తీవ్రరూపం దాల్చడానికి స్వల్పకాలమే ఉంటుందని చెప్పవచ్చు. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ఈ యేడాదిలో ముగిస్తే చమురు ధరలు మళ్లీ పెరిగే అవకాశం లేకపోలేదు. అంతర్జాతీయ మార్కెట్లో భారత్ రూపాయి కొంతకాలంగా పతనమవుతూ వచ్చింది. డాలర్ బలపడడం ముడి చమురు ధరలు విపరీతంగా పెరగడం, విదేశీ పెట్టుబడులువెనక్కి తరలిపోవడమే ఇందుకు ప్రధాన కారణాలు. గత సంవత్సరకాలంగా నిత్యావసరాల ధరలు అన్ని పెరిగిపోతుంటే ప్రభుత్వం చేష్టలుడిగి ఉండిపోయింది. నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతుంటే ప్రభుత్వ చర్యలు మాత్రం ప్రజలకు ఉపయోగపడే విధంగా లేవని నిపుణులు అంటున్నారు. దేశంలో ప్రజలందరికీ కావాల్సిన నిత్యావసరాలను మనమే పండిస్తున్నాం. కావున ధరలు పెరగకూడదు. కానీ జరుగుతున్నది అదే. మార్కెట్ తాలూకా కొనుగోళ్లు, అమ్మకాలు సాఫీగా జరగడానికి బాధ్యత వహించాల్సిన ప్రభుత్వాలే స్వయంగా వ్యాపార వర్గాల అనుకూలతలను చూడడం వల్ల వ్యాపారులు ఇష్టానుసారంగా సరుకులు నిల్వ చేస్తూ కొరతలను సృష్టిస్తూ ధరలను పెంచుతున్నాయి. పైగా ప్రభుత్వమే తమ వద్ద నిలువ ఉన్న ధాన్యాన్ని విదేశీ మారకద్రవ్యం కోసం అమ్ముతుంది. ఈ లాభాపేక్ష లేకుండా నిల్వపెట్టిన సరుకులను మార్కెట్లోకి తరచుగా విడుదల చేస్తే ధరల పెరుగుదల నుంచి ప్రజలను కాపాడవచ్చు. ఇప్పటికే భారతదేశం నుండి ఇతర దేశాలకు యువత ఎక్కువ శాతం వలసపోతుంది. 36శాతం ప్రజలు ఇతర దేశాల్లో నివసించ డానికి ఇష్టపడుతున్నారని ఇంటర్నేషనల్ సంస్థ ఒకటి పేర్కొంది. దేశంలో ఆర్థికంగా ఇబ్బందికర పరిస్థితులున్నాయని ప్రజలు ఎంత మొత్తుకున్నా ప్రభుత్వాలు మాత్రం ఎన్నికలపైనే దృష్టి కేంద్రీక రించి ప్రజలను పట్టించుకోవడం లేదని విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించి, మౌలిక వసతుల కల్పనకు తగిన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ●

# సెల్ మత్తులో యువత చిత్తు

ఐ.పి.రావు

నేటి ప్రపంచానికి పెను సవాలుగా పరిణిమించిన నూతన నిశబ్ద సమస్య సెల్ వినియోగం. ఎంతో మంచికి దోహదం చేస్తుంది అని భావించిన సెల్‌ఫోన్ నేడు ఇదో పెద్ద సమస్యగా మారుతుంది. ముఖ్యంగా యువత జీవితాలను ప్రభావితం చేస్తుంది. శారీరక మానసిక అనారోగ్యాలకు కారణమవుతున్నది. మనదేశంలో సగటున యువత రోజుకు 9 గంటలకుపైగా సెల్ వాడుతున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. ఐదు గంటలు దాటి సెల్‌వాడితే 'సెల్ అడిక్షన్'గా భావించాలని మానసిక వైద్యనిపుణులు సూచిస్తున్నారు. 8-12 సంవత్సరాల పిల్లలు రోజురోజుకు 8 గంటలు సెల్ వాడుతున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. దేశంలో 4.7 శాతం జనాభా రోజుకు 9 గంటలు సెల్ మత్తులో జోగుతున్నారు. దీంతో భవిష్యత్తులో యువత శారీరక మానసిక అసహజ లక్షణాలతో అనారోగ్యాలకు గురవుతున్నారు అని వైద్యులు హెచ్చరిస్తున్నారు. భవిష్యత్తులో భారత్‌లో ప్రజలు 12 శాతం సెల్ అడిక్టెడ్‌గా మారనున్న నేపథ్యంలో ఇకనైనా తల్లిదండ్రులు తమ పిల్లల సెల్ వినియోగంపై దృష్టి సారించాలి. లేకపోతే పెను అనారోగ్యాలతోపాటు, అసాంఘిక శక్తులుగా మారే అవకాశం కనబడుతుంది. ఇప్పటికే బ్రిటన్‌లో 10శాతం జనాభా సెల్ అడిక్టెడ్ అయ్యారు. సెల్ వినియోగంతో ప్రపంచ కుగ్రామంగా మారి అనేక సదుపాయాలు, నూతన ఆవిష్కరణలు మనకు అందుబాటులోకి వచ్చాయి. కానీ అదే సమయంలో యువత, పిల్లలు, సోషల్ మీడియాలో సంచరిస్తూ వారి భవిష్యత్తును పణంగాపెట్టడం, కెరీర్ పాడుచేసుకుంటున్నారు. కరోనా కాలంలో 'ఆన్‌లైన్ చదువులు' పేరిట సెల్‌ఫోన్లు ప్రతీ ఒక్కరికీ చేరువైంది. ముఖ్యంగా విద్యార్థుల చేతిలో ఆయుధంగా మారింది. చదువుల మాట అలావుంచితే ఎక్కువ మంది వీడియోగేమ్స్, పోర్న్‌సైట్లు, రకరకాల వెబ్‌సైట్లు చూస్తూ కాలక్షేపం చేయడం జరుగుతుంది. చాలా కుటుంబాల్లో తల్లిదండ్రులు తమ పిల్లల అలవాట్లు, స్నేహాలపై శ్రద్ధపెట్టకపోవడం పెద్ద లోపం. తల్లిదండ్రులతో కలిసి ఉన్నా, ఎవరి సెల్‌తో వారు కాలక్షేపం చేయడంతో, వారి మధ్య ఉండే ప్రేమ, అనురాగం, మానవీయ కుటుంబ సంబంధాలు క్షీణించి, చివరికి ఒంటరి



జీవితాలుగా దుర్భరం అవుతున్నాయి. చివరికి పెళ్లిళ్లు వద్దు, ఒంటరి జీవితాలు ముద్దు అనే స్థాయికి నేటి యువత దిగజారడం బాధాకరమైన విషయం. అలాగే ఇతరులు వ్యక్తిగత జీవితంలో ప్రవేశించి, అనేక జీవితాలను అస్తవ్యస్తం చేయడం జరుగుతుంది. అక్రమ సంబంధాలు, సైబర్‌క్రైమ్, టెర్రరిజం, మత్తుదందాలకు సెల్ ఆలంబనగా మారుతుంది. ఫేక్‌న్యూస్, ఫ్లాష్ న్యూస్ వంటి సమాచారాలతో తప్పుడు ప్రచారంచేయడం, సమాజంలో రకరకాల ఉద్రిక్తతలకు కారణం అవుతుంది. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలో ముఖ్యంగా కరోనా కాలంలో సెల్ ఎంత ఉపయోగపడిందో, సరైన పద్ధతిలో వాడకపోతే అంతకంటే ప్రమాదాలకు కారణం అవుతుంది అందరూ గ్రహించాలి. వాట్సాప్, ట్విట్టర్, ఫేస్‌బుక్, ఇన్స్టాగ్రాం వంటి సామాజిక మాధ్యమాల్లో సంచరిస్తున్న పిల్లలారా, యువత తమ కెరీర్ మలచుకోవడంలో ఈ నూతన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలి. మంచి ఉన్నతస్థాయిలో ఉండేవిధంగా తమ జీవితాలను తీర్చిదిద్దుకోవాలి. ఇప్పటికే కొంతమంది సృజనాత్మకతతో ముందుకు సాగుట అభినందనీయం. అయితేఎక్కువ మంది సెల్ దుర్వినియోగం చేస్తున్నారు. బాత్‌రూంలో కూడా నూటికి 40 శాతం మంది, పడుకునే వరకు 71 శాతం మంది సెల్ వాడకం చేస్తున్నారు అని సమాచారం. దీంతో శారీరక మానసిక అశాంతికి లోనవుతున్నారు. ముఖ్యంగా తరచూ చికాకు పడటం, కోపానికి గురవుతున్నారు. సెల్‌ఫోన్ వినియోగం కూడా చట్టానికి అనుగుణంగా ఉండాలి. లేనట్లయితే శిక్షలకు గురయ్యే పరిస్థితి ఉంది అని ప్రతి వినియోగదారులు గ్రహించాలి. ఫేక్ న్యూస్, వివక్షత, ఉద్రిక్తతలకు కారణం అయ్యే సమాచారం, విద్వేష ప్రసంగాలు ప్రసారం చేయరాదు. ఫార్వర్డ్ చేయరాదు. ప్రభుత్వం నిషేధించిన వెబ్‌సైట్లు, యాప్‌లు, వ్యక్తులు, సంస్థలతో సంబంధాలు కలిగి ఉండరాదు. ముఖ్యంగా మనకు తెలియని వారితో సమాచారసంబంధాలు కలిగిఉండరాదు. ఏమైనాతప్పుడు సమాచారం, బెదిరింపులు మన దృష్టికివచ్చిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి. అవసరమైనన్యాయపరమైన సలహాలు సూచనలు తీసుకోవాలి. నేటి బాలలే రేపటి పౌరులు అని అంటారు. కావున నేటితరాన్ని సక్రమమార్గంలో పయనించడానికి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడానికి, మంచి మేధావులుగా తయారవడానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్థలు తమదైనరీతిలో కీలకపాత్ర పోషించాలి. ●

# మావోల మరణ మృదంగం ఇంకానా?



పుప్పల నరసింహం
సీనియర్ జర్నలిస్టు

మతిలేని మావోయిస్టుల మరణ మృదంగం కొనసాగుతోంది. హింసా ఘటనలు పెచ్చరిల్లుతున్నాయి. ప్రపంచం గొప్ప పరివర్తన చెంది పయనిస్తుండగా ఈ వికృత అనాగరిక, అహేతుక మారణకాండ ఏ రకంగా ఆమోదించదగ్గ అంశమవుతున్నదన్న వివేకం మరిచి దశాబ్దాలుగా ఇలా అంధత్వంతో సాగితే ఏ ప్రజలకు మేలు జరుగుతోంది? ఇది మిలియన్ డాలర్ల ప్రశ్న! తాజాగా ఛత్తీస్‌గఢ్ రాజ్‌నంద్‌గావ్, బీజాపూర్ జిల్లాల్లో ముగ్గురు భద్రతా జవాన్లను పొట్టన పెట్టుకున్నారు. ఒకే రోజు ఈ రెండు జిల్లాల్లో వేర్వేరు ఘటనల్లో మావోయిస్టులు ఈ దుశ్చర్యలకు పాల్పడ్డారు. రాజ్‌నంద్‌గావ్ జిల్లా బోకతలాబ్ పోలీసుస్టేషన్ పరిధిలోని గొందియా చెక్‌పోస్టు వద్ద విధులు నిర్వర్తిస్తున్న పోలీసులపై ఉదయమే దాడి చేయగా ఇద్దరు జవాన్లు అక్కడికక్కడే మరణించారు. వారి ద్విచక్ర వాహనాన్ని దగ్ధం చేశారు. అలాగే బీజాపూర్ జిల్లాలో ఓ వివాహ వేడుకలో పాల్గొన్న జవాన్ గొంతుకోసి కిరాతకంగా హతమార్చారు. బీభత్సం సృష్టించారు. పన్నీరాం అనే జవాన్ బెల్జార్ అనే గ్రామంలో బంధువుల ఇంట్లో పెళ్లికి వెళ్లగా అక్కడే మావోయిస్టులు అతడిని హతమార్చారు. ఇది ఏ రకమైన 'వర్గకసి' అనిపించుకుంటుందో, ఎలాంటి మర్యాదనో మావోయిస్టులకే తెలియాలి. ఓవైపు అనేక మంది మావోయిస్టులు లొంగిపోతుండగా, అరెస్టు అవుతుండగా ఆ ఉద్యమం పట్ల విరక్తి చెందిన వారు విరమించుకుంటుండగా ఇలా హత్యాకాండకు పాల్పడితే ఏటి అర్థం? ఇవి నైరాశ్యంతో చేసిన దాడులని భావించాలి. ఛత్తీస్‌గఢ్‌లో ఇటీవలనే 34 మంది మావోయిస్టులు లొంగిపోయినట్టు పోలీసులు ప్రకటించారు. వీరిలో కొందరు కీలక మావోయిస్టులు, లక్ష రూపాయల రివార్డు గల నలుగురు మావోలు పురుషులు-స్త్రీలు ఉన్నారు. జన మిలీషియా, దండకారణ్య గిరిజన (ఆదివాసీ) రైతు కూలీ సంఘం నాయకులు, లోకల్ గెరిల్లా స్క్వాడ్ (ఎల్‌జిఎస్) దళసభ్యులు సైతం లొంగిపోయిన వారిలో ఉండటం గమనార్హం. ఒక ప్రముఖ పత్రిక కథనం ప్రకారం ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని ఒడిశా రాష్ట్రంలోని ఒక్క మల్కన్‌గిరి జిల్లాలోనే ఇటీవలకాలంలో 900 మంది మావోయిస్టు మిలీషియా కార్యకర్తలు పోలీసులకు లొంగిపోయారు. ఈ క్రమంలో ఆయుధాలు-యూనిఫారాలు సైతం పోలీసులకు అప్పగించారు. క్రియాశీలక కార్యకర్తలు మావో కార్యక్రమాల పట్ల తమకు విశ్వాసం లేదని, తమ జీవితాలను వారు బాగుపరచలేరని బహిరంగంగానే ప్రకటిస్తున్నారు. ఇది కేవలం ఛత్తీస్‌గఢ్, ఒడిశా, ఏఓబి, జార్ఖండ్, పశ్చిమబెంగాల్ తదితర ప్రాంతాలలోనే కాదు అంతటా కనిపిస్తున్న దృశ్యం. వినిపిస్తున్న మాటలు. ఛత్తీస్‌గఢ్‌లో ప్రవేశపెట్టిన 'లోన్‌వరాటు' (మీ ఇంటికి మీరు తిరిగిరండి' అన్న పథకం మావోయిస్టుల్లో చేరిన ఆదివాసీలను విశేషంగా ఆకర్షిస్తోంది. అలా లొంగిపోయిన వారికి పెద్దఎత్తున సహాయసహకారాలు అందిస్తూ జనజీవన స్రవంతిలో వారు గౌరవంగా జీవించేందుకు అవసరమైన వనరులను ప్రభుత్వం కల్పిస్తుండడంతో ఎక్కువ మంది మిలీషియా సభ్యులు, దళ సభ్యులు లొంగిపోతున్నారు. ఈ రకమైన సమాచారం పత్రికల్లో తరచూ కనిపిస్తూనే ఉంది.



ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి సీతారామరాజు జిల్లాలో సైతం ఈ రకమైన దృశ్యాలు కనిపిస్తాయి. గత డిసెంబర్ ఆఖరులో 34 మంది మిలీషియా సభ్యులు లొంగిపోయినట్టు, వారి వద్ద నుంచి పేలుడు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నట్టు, మరెంతో కీలక సమాచారం సేకరించినట్టు ఆ జిల్లాఎస్పీ సతీష్‌కుమార్ ప్రకటించారు. గత జూన్‌లో మరో 33 మంది మావోయిస్టులు కూడా లొంగిపోయారు. వారిలోనూ కొందరు కీలక మావోయిస్టు సభ్యులు, దళాల్లో పనిచేసిన వారున్నారు. వీరిలో చాలామంది తాము 'అభివృద్ధి'ని కోరుకుంటున్నామని విధ్వంసాన్ని కాదని నిర్ద్వందంగా ప్రకటించడం గమనార్హం. రోడ్లు, పాఠశాలలు, వైద్యసౌకర్యాలు, రవాణా సదుపాయాలు కావాలని కోరుతున్నారు. పెదబయలు, జాడిగూడ తదితర మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల ప్రజల్లో పెద్ద ఎత్తున 'మార్పు' కనిపిస్తోంది. బయటి ప్రపంచాన్ని దగ్గరగా చూస్తూ తమకూ అలాంటి సౌకర్యాలు సదుపాయాలు ఉండాలని ఆశిస్తున్నారు. ఈ రకమైన భావన కేవలం ఏఓబి, దండకారణ్య ప్రాంతంలోనే కాదు అంతటాకనిపిస్తోంది. ఆదివాసీలు ఈ విధమైన ఆకాంక్షను అనేక మాధ్యమాల ద్వారా వెలిబుచ్చుతున్నారు. లొంగుబాట్ల సమయంలో పోలీసుల ముందు వ్యక్తపరుస్తున్నారు. స్థానిక మీడియా, యూట్యూబ్ ఛానళ్లతో మాట్లాడుతూ యువత ఇదే అభిప్రాయం ముక్తకంఠంతో చెబుతోంది. అభివృద్ధి అంతగా లేని సమయం, సందర్భంలో మావోయిస్టుల మాటలు, పాటలు ఆకర్షించడంతో అటుగా వెళ్లిన వారు ఇప్పుడు కళ్లముందు కనిపిస్తున్న అభివృద్ధి, సౌకర్యాలను తిలకిస్తూ, తమ పిల్లలయినా సౌకర్యవంతంగా, ప్రశాంతంగా జీవించాలన్న ఆశ-ఆకాంక్షలతో మావోయిస్టుల ప్రభావం నుంచి బయటపడుతున్నారు. ఇది పెద్ద ఎత్తున ప్రారంభమవడంతో సాయుధ మావోయిస్టుల కాళ్ల కింద భూమి కంపించసాగింది. ఆదివాసీలపై ఇంతకాలం ఉందనుకున్న పట్టుసడలుతున్న సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. మరో పక్క సిఆర్‌పిఎఫ్ క్యాంప్‌లు దండకారణ్యం అంతటా వెలుస్తూ ఉండడంతో, ప్రజలతో వారు మమేకమై వైద్యశిబిరాలు నిర్వహిస్తూ ఉపాధి మార్గాలు చూపుతూ, వారితో కలిసి వేడుకల్లో పాల్గొనడం పెరగడాన్ని జీర్ణించుకోలేని మావోయిస్టులు ఇలా జవాన్లను హతమారుస్తున్నారు. ఇది మతిఉన్న చర్యగా మెడమీద తలకాయ ఉన్న వారెవరూ భావించరు. ఇన్నాళ్లుగా మావోయిస్టులు చెప్పిందేమిటి? చెబుతున్నదేమిటి? దండకారణ్యంలో సమాంతర ప్రభుత్వం తమ ఆధ్వర్యంలో కొనసాగుతోందని పెద్దఎత్తున ప్రచారం చేసుకున్నారు. అది పూర్తిగా డొల్ల అని తేలిపోయింది. వందలాది, వేలాది మంది మిలీషియా సభ్యులు లొంగిపోతూ ఉంటే వేలాది సిఆర్‌పిఎఫ్ క్యాంప్‌లు వెలుస్తుంటే సమాంతరం ప్రభుత్వానికి తావెక్కడిది? ప్రజాస్వామ్యంలో విమర్శకు తావుంటుంది తప్ప ప్రత్యామ్నాయ ప్రభుత్వానికి తావు ఉండదు. ఈ మౌలిక విషయాన్ని విస్మరించి మావోయిస్టులు ఇంకా, ఇంకా మరణ మృదంగాన్ని కొనసాగించడంలో ఇసుమంతైనా విజ్ఞత కనిపించదు. ప్రజలు నగరాల్లో, పట్టణాల్లో, పల్లెలు, ఆదివాసీ గూడాల్లో ఎక్కడ ఉన్నా అందరి క్షేమం, సంక్షేమం, అభివృద్ధికోసం పాటుపడటంలో అర్థం, పరమార్థం ఉంది తప్ప హత్యాకాండ, విధ్వంసకాండలో కాదు. పేదల పక్షపాతంతో పనిచేస్తామని చెప్పుకునే వారు ఈ విషయంలో మరింత మెలకువ ప్రదర్శించాల్సిన అవసరముంది. ప్రపంచమిప్పుడు కృత్రిమమేధ, టెక్నాలజీ ఇరుసుపై తిరుగుతోంది. సేవల ద్వారానూ సంపద సృష్టిస్తున్నారు. ఈ గొప్పమార్పును పరిణామాన్ని మావోయిస్టులు పరిగణనలోకి తీసుకోకుండా ఇంకా కాలం చెల్లిన సిద్ధాంతాలు, సూక్తుల ఆధారంగా ప్రణాళికలు రచిస్తే ఎలా? కాలానుగుణమైన మార్పును ఆహ్వానించడం అందరికీ శ్రేయస్కరం! ప్రజాక్షేమం అభివృద్ధి కొరవడినప్పుడు మార్క్సిజంఎందుకు? మావోయిజం ఎందుకు? అన్న ప్రశ్నలు సహజంగానే పెల్లుబుతాయన్న మాటను మావోయిస్టులు ఇప్పటికైనాగ్రహిస్తారని విశ్వసిద్దాం. ●

# రష్యాలో చైనా దౌత్యవేత్త వాంగ్‌యీ పర్యటన

## ఉన్నతస్థాయి నేతలతో భేటీ



## ఉక్రెయిన్ విషయంలో రష్యాకు చైనా మద్దతు?

**మాస్కో, ఫిబ్రవరి 22:** ఉక్రెయిన్‌పై రష్యా చేపట్టిన ప్రత్యేక ఆపరేషన్ మొదలై యేడాది పూర్తికానున్నవేళ చైనా ఉన్నతస్థాయి దౌత్యవేత్త వాంగ్‌యీ మాస్కోను సందర్శించారు. ఉక్రెయిన్‌పై యుద్ధం ప్రారంభమైన తర్వాత చైనా నుంచి ఉన్నతస్థాయి దౌత్యవేత్త రష్యాకు వెళ్లడం ఇదే తొలిసారి. గత నెలలోనే చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్..వాంగ్‌ను విదేశీ వ్యవహారాల సలహాదారుగా నియమించారు. దాంతో, ఈ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. వాంగ్ 8 రోజులుగా అంతర్జాతీయ పర్యటనల్లో ఉన్నారు. ఇప్పటికే ఫ్రాన్స్, ఇటలీ, హంగేరీలను ఆయన సందర్శించారు. జర్మనీలోని మ్యూనిక్‌లో ఇటీవల జరిగిన సదస్సులో కూడా వాంగ్ పాల్గొన్నారు. తాజాగా మాస్కోకు వెళ్లారు. ఈ పర్యటనలో వాంగ్..రష్యా సెక్యూరిటీ కౌన్సిల్ చీఫ్ నికోలాయ్ పత్రు షేవ్‌తో భేటీ అయ్యారు. ఈ విషయాన్ని చైనా విదేశాంగశాఖ పేర్కొంది. ప్రచ్ఛన్న యుద్ధ(కోల్డ్‌వార్) మనస్తత్వం, కూటమి ద్వారా ఘర్షణలు పడే ధోరణిని వ్యతి రేకించాలని ఇరువురు నేతలు అంగీకారానికి వచ్చినట్లు వెల్లడించింది. ఈ మాటలు అమెరికాను లక్ష్యంగా చేసుకొని వాడినట్లు అనిపిస్తోంది. నాటో కూటమిలో అమెరికా కీలక భాగస్వామి అన్నది తెలిసిందే. గతంలో ప్రపంచ ఆధిపత్యం కోసం రష్యాతో కోల్డ్‌వార్ జరిపిన నేపథ్యం కూడా అమెరికాకున్నది. బుధవారం రష్యా విదేశాంగమంత్రి లవ్రోవ్‌తోనూ వాంగ్ భేటీ అయినట్లు రష్యా అధికారిక మీడియా టాస్ తెలిపింది. ఓవైపు ఉక్రెయిన్ విషయంలో అమెరికా, రష్యా మధ్య మాటల యుద్ధం..మరోవైపు చైనా నిఘా బెలూన్ల విషయంలో అమెరికా హెచ్చరికలు..ఈ నేపథ్యంలో శత్రువుకు శత్రువు తమకు మిత్రుడు అన్న సంప్రదాయిక సూత్రీకరణ రష్యా, చైనాల మధ్య మైత్రికి కారణం కాగలదని అంతర్జాతీయ నిపుణులు విశ్లేషిస్తున్నారు. చైనా నుంచి రష్యాకు మద్దతు లభించే అవకాశమున్నదని అమెరికా విదేశాంగమంత్రి ఆంటోనీ బ్లింకెన్ ఇప్పటికే అంచనా వేశారు. ఉక్రెయిన్‌పై ముప్పేట దాడుల కోసం చైనా నుంచి రష్యాకు ప్రమాదకర ఆయుధాలను తరలించే అవకాశమున్నదని కూడా బ్లింకెన్ నుంచి అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఈ విషయంలో తాము అప్రమత్తంగా ఉన్నామని చెప్పిన బ్లింకెన్.. రష్యాకు సహకరిస్తే తీవ్ర పరిణామాలుంటాయని చైనాను హెచ్చరించారు.

# ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం ముగింపులో

## భారత్‌సాయం కోరిన ఫ్రాన్స్



**పారిస్, ఫిబ్రవరి 22:** ఉక్రెయిన్‌పై రష్యా చేపట్టిన యుద్ధానికి దాదాపు యేడాది పూర్తికావస్తున్న నేపథ్యంలో ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ తీర్మానానికి ముందు కీలక పరిణామాలు చోటు చేసుకొన్నాయి. యుద్ధాన్ని ముగించేలా సాయం చేయాలని ఫ్రాన్స్ దౌత్యవేత్తలు భారత్‌ను కోరారు. ఆ దేశ దౌత్య వర్గాల కథనం మేరకు భారత్, రష్యా ప్రభుత్వాల మధ్య కీలక సంబంధాలున్నాయి. ఈ నేపథ్యంలో ఆ సంబంధాలను వాడుకొని శాంతిని నెలకొల్పేలా సాయం చేయాలని భారత్‌ను కోరాం. కానీ అది సుదీర్ఘ ప్రక్రియ' అని ఆ వర్గాలు వెల్లడించాయి. భారత్-ఫ్రాన్స్ మధ్య మంచి సంబంధాలున్నాయి. దీంతో ఈ రెండు దేశాలు అన్ని రకాల అంశాలపై చర్చించుకొంటాయని ఫ్రాన్స్ అధికారులు పేర్కొన్నారు. ఉక్రెయిన్‌పై రష్యా దాడిని ఖండిస్తూ త్వరలో ఐక్య రాజ్యసమితిలో తీర్మానం ప్రవేశపెట్టనున్నారు. దీనికి భారత్ గైర్హాజరయ్యే అవకాశాలపై ఫ్రాన్స్ అధికారులను ప్రశ్నించగా, ఆచితూచి స్పందించారు. భారత్ ఎప్పుడూ ఏదో ఒక పక్షాన చేరాలని అనుకోదని అభిప్రాయపడ్డారు. సమతౌల్యంపైనే ఎప్పుడు ప్రశ్నలు ఉత్పన్నమవుతాయి. మేము భారత రాజకీయ నాయకత్వంతో చర్చలు జరుపుతున్నాం. ఆ దేశ విధానం ఏమిటనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు. అది ఒక వేళ తీర్మానం ఓటింగ్‌కు గైర్హాజరైనా, ఉక్రెయిన్ సమస్యపై పనిచేస్తుంది. మేం ఇప్పటికే వాస్తవిక ధోరణిలో చర్చలు జరుపుతున్నాం. దాచేందుకు ఏమీ లేదు. ఆ తర్వాత నిర్ణయం వారి ఇష్టం' అని ఫ్రాన్స్ దైత్యవర్గాలు వెల్లడించాయి.

# సిసోడియాను మరో కేసులో విచారించేందుకు

## సిబిఐకి కేంద్ర హోంశాఖ అనుమతి

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:** ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియాను మరో కేసులో విచారించేందుకు సిబిఐకి కేంద్ర హోంశాఖ అనుమతి ఇచ్చింది. ఫీడ్‌బ్యాక్ యూనిట్(ఎఫ్‌బియు) స్నూపింగ్ కేసులో అవినీతి నిరోధక చట్టం కింద సిసోడియాను విచారించేందుకు కేంద్ర హోంశాఖ బుధవారం అనుమతి మంజూరు చేసింది. ఈ కేసులో సిసోడియాతోపాటు ఎఫ్‌బియు డైరెక్టర్, ఇంకా ఇతరుల పాత్రపై దర్యాప్తు చేయడానికి అనుమతి ఇవ్వాలని ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనాను సిబిఐ కోరింది. అందుకు సానుకూలంగా స్పందించిన సక్సేనా..దానిని కేంద్రం హోంశాఖకు పంపారు. ఈ క్రమంలో హోంశాఖ నుంచి అనుమతి లభించిందని ఎల్‌జి కార్యాలయవర్గాలు పేర్కొన్నాయి.



వివిధ శాఖల ఉద్యోగుల అవినీతి, వారి పనితీరుపై సమాచారం సేకరించి, తగిన చర్యలు తీసుకునేలా సూచనలు చేయడానికి ఎఫ్‌బియును ఢిల్లీలోని ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) ప్రభుత్వం 2015లో ఏర్పాటు చేసింది. దీని కోసం రూ.కోటి నిధుల్ని కేటాయించింది. 2016 నుంచి ఎఫ్‌బియు పని చేయడం ప్రారంభించింది. అయితే, అవినీతికి సంబంధించిన సమాచారాన్ని సేకరించడం కోసం 60 శాతంమేర మాత్రమే ఎఫ్‌బియు పని చేసిందని, మిగతా 40 శాతంమేర ఆప్ రాజకీయ అవసరాలు తీర్చడం కోసం పని చేసిందని సిబిఐ ఆరోపించింది. ప్రత్యర్థి పార్టీలపై నిఘా కోసం ఎఫ్‌బియును ఆప్ ప్రభుత్వం ఉపయోగించుకున్నదన్నది సిబిఐ ఆరోపణ. అందుకోసం(రాజకీయ నిఘా కోసం) రూ.36 లక్షలు దుర్వినియోగం చేసిందని కూడా సిబిఐ ఆరోపించింది. ఎఫ్‌బియును నడపడంలో సిసోడియాది కీలక పాత్ర అని సిబిఐ పేర్కొన్నది. తనపై తాజా కేసుపై సిసోడియా స్పందించారు. ప్రత్యర్థులపై కేసులు బనాయించడం, బలహీనుల పిరికి మనస్తత్వానికి నిదర్శనమని సిసోడియా విమర్శించారు. ఆప్ ఎదుగుతున్నాకొద్దీ ఇలాంటి కేసులు వస్తూనే ఉంటాయని ఆయన ట్వీట్ చేశారు. ఆప్ నేతలు సిసోడియాకు మద్దతుగా నిలిచారు. లక్షల కోట్ల రూపాయాల కుంభకోణాలకు పాల్పడినప్పటికీ అదానీ గ్రూప్‌పై ఒక్క ఎఫ్ఐఆర్ కూడా ఇప్పటివరకు నమోదు కాలేదని, కేజ్రీవాల్‌నూ, ఆప్‌నూ చూసి బిజెపి భయపడుతోందని ఆప్ ఎమ్మెల్యే దుర్గేశ్ పాథక్ అన్నారు. 2015కు సంబంధించిన కేసులో ఇప్పుడు ఎఫ్ఐఆర్ నమోదు చేయడమంటేనే అది బోగస్ కేసు అని ఆయన విమర్శించారు. సిబిఐ, ఇడి, ఢిల్లీ పోలీసులు ఇప్పటివరకు తమ నేతలపై 163 కేసులు నమోదు చేయగా, ఏ ఒక్కటీ రుజువు చేయలేకపోయారని ఆప్ ఓ ప్రకటనలో పేర్కొంది. ఢిల్లీలో ఆప్ ప్రభుత్వం ఉన్నప్పటికీ, ఆ రాష్ట్ర పోలీస్‌శాఖ ఎల్‌జి ఆధ్వర్యంలో పని చేస్తుందన్నది గమనార్హం.



# కేంద్రంలో వచ్చేది సంకీర్ణమే!

## ఎన్నికలపై మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు

**నాగాల్యాండ్,ఫిబ్రవరి 22:** ఎఐసిసి చీఫ్ మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. 2024 ఎన్నికల్లో బిజెపిని గద్దెదింపుతూ కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వమే వస్తుందని జోస్యం చెప్పారు. ఈ సంకీర్ణ ప్రభుత్వానికి కాంగ్రెస్ నాయకత్వం వహిస్తుందన్నారు. కలిసి వచ్చే ప్రాంతీయ పార్టీలను కలుపుకొని వెళతామని అన్నారు. మోడీ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయన్న ఆయన ప్రజలే బిజెపి ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. ఈ మేరకు నాగాలాండ్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ఖర్గే ఈ వ్యాఖ్యలు చేశారు. ఆయన మాట్లాడుతూ 2024లో కేంద్రంలో కాంగ్రెస్ నేతృతనంలోని కూటమి ప్రభుత్వం వస్తుందని అన్నారు. తమ పార్టీ ఇతర పార్టీలతో చర్చలు జరుపుతోందని వెల్లడించారు. ఒకవేళ కాంగ్రెస్ అధికారంలోకి రాకుంటే దేశంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగం లేకుండా పోతుందని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో బిజెపికి మెజారిటీ రాదని, కాంగ్రెస్, మిత్రపోఆలన్నీ కలిస్తే మెజారిటీ సాధిస్తుందని పేర్కొన్నారు. 100 మంది మోడీలు, అమిత్ షాలు వచ్చినా వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని ఖర్గే స్పష్టం చేశారు.' దేశాన్ని ఎదుర్కోగల ఏకైక వ్యక్తిని నేనే, ఇతరులెవరూ నన్ను తాకలేరంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అనేక సార్లు అన్నారు. ప్రజాస్వామ్యవాది ఎవరూ ఇలా మాట్లాడరు. మీరు ప్రజాస్వామ్యంలో ఉన్నారని గుర్తుంచుకోండి. మీరు నియంత, నిరంకుశ వ్యక్తి కాదు. ప్రజలనేత ఎన్నుకోబడిన వారు, ప్రజలే మీకు గుణపాఠం చెబుతారు' అని మండిపడ్డారు.

# ప్రపంచదేశాల్లో 67.89 కోట్లకు పెరిగిన వైరస్ కేసులు

## 67.92 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, ఫిబ్రవరి 22:** ప్రపంచదేశాల్లోకరోనా కేసులు పెరుగుతూ పోతున్నాయి. పెరుగుదల స్వల్పమే అయినా చిన్నదేశాల్లో ఈ వైరస్‌పట్ల మరింత కలవరం వ్యక్తం అవుతోంది. ప్రపంచ వ్యాప్తంగా బుధవారం నాటికి ప్రపంచదేశాల్లో 67.89 కోట్లమందికి కరోనాసోకి వారిలో 67.92 లక్షలమంది చనిపోయారు. మరో 40,689 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.17 కోట్లవరకూ నమోదుకాగా మరో 2.04 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.59 కోట్లమందికి కరోనాసోకి వారిలో 20.15 లక్షలమంది చనిపోయారు. మరో 6458 మంది పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 24.15 కోట్లకుపైగా నమోదుకాగా మరో 23.86 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.43 కోట్లకుపైగా కరోనాకేసులుంటే16.08 లక్షల మరణాలు సంభవించాయి. మరో 7827 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.95 కోట్లకుపైగా నమోదుకాగా మరో 31.57 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.41కోట్లమందికి వైరస్‌సోకింది. వారిలో 15.35 లక్షలమంద ఇచనిపోయారు. మరో 15,586 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 19.86 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.38 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.79 కోట్లమంది కరోనాసోకి వారిలో 13.49 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 6.61 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,45,438 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 2,58,575 మందిచనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,57,982 మంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే 1.39 కోట్లమందికి వైరస్‌సోకి వారిలో 25,968 మంది చనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకపైగా నమోదుకాగా మరో 1,19,477 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది.



# ఎయిర్ ఇండియా విమానం ఇంజిన్ నుంచి ఆయిల్ లీక్

## స్టాక్‌హోంలో ఎమర్జెన్సీ ల్యాండింగ్

**స్టాక్‌హోమ్, ఫిబ్రవరి 22:** సాంకేతికలోపంతో ఎయిరిండియా విమానం స్వీడన్ రాధాని స్టాక్‌హోమ్ ఎయిర్‌పోర్టులో అత్యవసరంగా ల్యాండ్ అయింది. అమెరికాలోని నెవార్క్ నుంచి ఢిల్లీలోకి 300 మంది ప్రయాణికులతో బయలుదేరిన ఎయిరిండియా విమానం గాల్లో ఉండగా సాంకేతికలోపం తలెత్తింది. విమానంలోని ఒక ఇంజిన్ నుంచి ఆయిల్ లీక్ కావడంతో దారి మళ్లించినట్లు డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. అత్యవసరంగా స్టాక్‌హోం విమానాశ్రయానికి తరలించారని వివరించారు. పైలట్ సమాచారంతో అప్రమత్తమైన విమానాశ్రయ వర్గాలు పెద్ద సంఖ్యలో ఫైరింజన్లు సిద్ధం చేశాయి. ఆయిల్ లీక్ కావడంతో ఒక ఇంజిన్ పనిచేయడం ఆగిపోయింది. దీంతో అప్రమత్తమైన పైలట్ విమానాన్ని స్టాక్‌హోంలో సురక్షితంగా ల్యాండ్ చేశారు. తనిఖీల్లో భాగంగా ఒక ఇంజిన్ నుంచి ఆయిల్ చిమ్మడం గుర్తించినట్లు పేర్కొన్నారు. విమానం పరిశీలన ఇంకా కొనసాగుతోందని చెప్పారు. పైలట్ గమనించడంతో పెను ప్రమాదం తప్పింది. ప్రయాణికులంతా సురక్షితంగా ఉండటంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు. ఎయిరిండియా విమానం ఒకదాన్ని దారిమళ్లించారు. న్యూయార్క్ నుంచి ఢిల్లీకి వస్తున్న విమానంలో వైద్య అత్యవసర పరిస్థితి తలెత్తడంతో లండన్‌లో అత్యవసరంగా దిగింది. కాగా, ఫిబ్రవరి 21 రాత్రి ఢిల్లీ, ముంబయి ఎయిరిండియా విమానం నాలుగు గంటలు ఆలస్యంగా బయలుదేరడంతో ప్రయాణికులు, సిబ్బంది ఢిల్లీ నుంచి షెడ్యూల్ ప్రకారం విమానం బయలుదేరాల్సి ఉంది. తొలుత రెండున్నర గంటలు ఆలస్యంగా బయలుదేరుతుందని ప్రకటించారు. కాసేపటి తర్వాత 11.35కి షెడ్యూల్ చేసి చివరకు 1.48 గంటలకు విమానం బయలుదేరింది. సిబ్బంది ఆలస్యంగా వచ్చారని, అందువల్లే విమానం నిర్ణీత సమాయనికి బయలుదేరలేదని అధికారులు ఇచ్చిన వివరణపై ప్రయాణికులు మండిపడ్డారు. కట్టుకథలతో మమ్మల్ని ఫూల్ చేశారని ఓ ప్రయాణికుడు ఆగ్రహం వ్యక్తం చేశాడు. అయితే పైలట్ ఉన్నట్లుండి అనారోగ్యానికి గురికావడంతోనే విమానం ఆలస్యంగా బయలుదేరినట్లు ఎయిరిండియా ఉద్యోగి ఒకరు తెలిపారు.

# బెంగళూరులో విద్యార్థులు, మహిళా ఉద్యోగులకు

## ఉచిత బస్సు ప్రయాణం



**బెంగళూరు, ఫిబ్రవరి 22:** పాఠశాల విద్యార్థులు, మహిళా ఉద్యోగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించనున్నట్లు కర్ణాటక సిఎం బసవరాజ్ బొమ్మై ప్రకటించారు. ఏప్రిల్ 1 నుంచి ఇది అమల్లోకి వస్తుందన్నారు. కెఎస్ఆర్‌టిసి వోలోవ బస్సుల ప్రారంభోత్సవం సందర్భంగా ఈ హామీ ఇచ్చారు. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మహిళా ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. కొత్త పథకంలో భాగంగా విద్యార్థుల కోసం మరిన్ని మినీ బస్సులు అందుబాటులోకి తీసుకురానున్నట్లు సిఎం చెప్పారు. ఇక్కో తాలుకాలో కనీసం ఐదు బస్సులు నడిచేలా చూస్తామన్నారు అవసరమైతే దీని కోసం అదనపు నిధులు విడుదల చేస్తామని పేర్కొన్నారు. ఆర్థికాభివృద్ధిలో రవాణా ముఖ్యపాత్ర పోషిస్తుందని బొమ్మై చెప్పారు. అందుకే తాము అధిక ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. మహిళా ఉద్యోగులు, విద్యార్థులకు ఉచిత పాసులు ఇస్తామని బడ్జెట్ సమావేశాల్లోనే చెప్పినట్టు గుర్తు చేశారు.



# ముగ్గురు భార్యల సంపాదనతో రాజభోగం!


**వాషింగ్టన్, ఫిబ్రవరి 22:** ఒక్క భార్యతోనే వేగడం కష్టమంటే ఏకంగా ముగ్గుర్ని పెళ్లాడి వారి సంపాదనతో దర్జాగా బతుకుతున్నాడు ఓ వ్యక్తి. తనను చదరంగం ఆటలో రాజుతో పోల్చుకుంటూ రాజు ఎక్కడైనా కష్టపడతాడా అని ప్రశ్నిస్తున్నాడు అమెరికాకు చెందిన నిక్ డెవిస్. తన ముగ్గురు భార్యలు ఉద్యోగాలు చేసి సంపాదిస్తుంటే అతడు హాయిగా ఇంట్లో ఉండి రాజభోగాలు అనుభవిస్తున్నాడు. పదిహేనేళ్ల కిందట మొదటి భార్యను పెళ్లిచేసుకున్నాడు. ఆమెను ఓ యూనివర్సిటీలో కలిసి తొలిచూపులోనే మనసుపడ్డాడు. ఇక తొమ్మిదేళ్లకిందట ఆమె సమ్మతితోనే జెన్నీఫర్ (32) అనే మరో మహిళను జీవితంలోకి ఆహ్వానించాడు. ముచ్చటగా మూడోసారి ఇద్దరు భార్యల సమక్షంలో డానియేల్ (22)ను మనువాడాడు. ఈ ముగ్గురూ ఒకే ఇంట్లో కలసిమెలిసి అనోన్యంగా కాపురాలు చేసుకోవడం విశేషం. నా కల నిజమైంది. ఇది నా అదృష్టం అని మురిసిపోతున్నాడు. ముగ్గురు భార్యలను కలిగి ఉండటం, వారందరూ ఒకే దగ్గర ఉండాలని కోరుకున్నాను, నమ్మశక్యం కాని నా కల నిజమైంది అని అన్నారు. వీరికి ఓ కుమారుడు ఉండగా గతేడాది జూన్‌లో మరో చిన్నారి పుట్టింది. ముగ్గురు భార్యలతో కలిసి ఉండటం అంటే నిక్‌కు చాలా ఇష్టమని జెన్నీఫర్ చెబుతోంది. ఆమె చాలా గొప్ప వ్యక్తి. బుర్రలో బోలెడన్ని తెలివితేటలు ఉన్నాయి. తనంటే నిక్‌కు చాలా ఇష్టం. జెన్నీఫర్‌ను పదేళ్ల కిందట కలిశారు. ముగ్గుర్నీ హ్యాండిల్ చేయడం నిక్‌కు చాలా సులభం. గతేడాది టిఎల్సీ కార్యక్రమానికి ఇద్దరు భార్యలతో హాజరైన నిక్ అక్కడే డానియల్‌ను పెళ్లి చేసుకున్నాడు. అప్పటికే ఆమె గర్భవతి కావడం గమనార్హం.

# జార్ఖండ్‌లో బర్డ్‌ఫ్లూ కలకలం

**రాంచీ, ఫిబ్రవరి 22:** జార్ఖండ్ రాష్ట్రంలో బర్డ్ ఫ్లూ కేసులు కలకలం రేపుతున్నాయి. ప్రభుత్వ ఆధ్వర్యంలో కొనసాగిస్తున్న కోళ్లఫామ్‌లో బర్డ్ ఫ్లూ కేసులు వెలుగులోకి వచ్చాయి. బొకారో జిల్లాలోని పౌల్ట్రీ ఫామ్‌లో బర్డ్ ఫ్లూ కేసులు నమోదు కావడంతో ప్రభుత్వం అప్రమత్తమైంది. లోహాంచల్‌లోని ప్రసిద్ధ కడక్ నాథ్ కోళ్ల మాంసంలో హెచ్5ఎన్1 వేరియంట్ ఉన్నట్లు నిర్ధారించారు. లోహాంచల్‌లోని ప్రభుత్వ పౌల్ట్రీ ఫారంలో బర్డ్ ఫ్లూ కారణంగా కడక్‌నాథ్ కోళ్లు చనిపోయాయి. అధిక ప్రొటీన్లు ఉండే కడక్ నాథ్ కోళ్లలో ఈ వేరియంట్‌ను గుర్తించారు. ఒక కిలోమీటర్ పరిధిలోని ప్రాంతాలను ప్రభావిత జోన్‌గా ప్రకటించారు. పౌల్ట్రీకి 10 కిలోమీటర్ల పరిధిలోని ప్రాంతాల్లో నిఘాను పెంచారు. ప్రభావిత ప్రాంతాల్లో కోళ్లు, బాతుల అమ్మకాలతో పాటు మాంసం అమ్మకాలను కూడా ప్రభుత్వం నిషేధించింది. బర్డ్‌ఫ్లూ విషయంలో రాష్ట్రం అప్రమత్తంగా ఉందని ఆరోగ్య శాఖ అదనపు ముఖ్యకార్యదర్శి అరుణ్ కుమార్ వెల్లడించారు. బొకారో జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో నిఘా ఏర్పాటు చేసినట్లుగా అధికారులు వెల్లడించారు. పెద్ద పౌల్ట్రీ ఫారమ్ కోళ్లు, బాతుల నమూనాలను పరిశీలించడానికి ఓ వైద్య బృందాన్ని ఏర్పాటు చేశారు. దీంతో పాటు వ్యాధి సోకిన జోన్‌లో నివసిస్తున్న వ్యక్తుల నమూనాలను సేకరించాలని అధికారులు వైద్య బృందాన్ని ఆదేశించారు. కొన్ని రోజుల పాటు చికెన్, బాతు మాంసాన్ని తినడం మానేయాలని ప్రజలకు హెల్త్ అధికారులు సూచించారు. మనుషుల్లో ఈ వ్యాధి వస్తే, తీవ్రమైన వెన్నునొప్పి, జ్వరం, దగ్గు, శ్వాస ఆడకపోవడం, జలుబు, కఫంలో రక్తం వంటి లక్షణాలు ఉంటాయి. ఎవరికైనా బర్డ్‌ఫ్లూ లక్షణాలు ఉంటే చికిత్స కోసం ముందస్తుగానే ఆస్పత్రిలో ప్రత్యేక వార్డులను ఏర్పాటు చేశారు.

# ఢిల్లీ రావాలంటే ఇబ్బందిగా ఉంది

## ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:** భారతదేశంలో వాస్తవంగా అవినీతి, మురికి రోడ్లు, కాలుష్యమేనని ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు ఎన్ఆర్ నారాయణ మూర్తి గతంలో అన్నారు. ఇప్పుడు దేశ రాజధాని ఢిల్లీ గురించి కొన్ని సంచనల వ్యాఖ్యలు చేశారు. దేశ రాజధానిలో ట్రాఫిక్ ఉల్లంఘనల ఉదాహరణగా ప్రస్తావిస్తూ ఢిల్లీలోని పరిస్థితిని వివరించారు. తాను ఢిల్లీకి రావడం అసౌకర్యంగా భావిస్తున్నానని అన్నారు. క్రమశిక్షణా రాహిత్యం ఎక్కువగా ఉండే నగరం ఢిల్లీ కావడం విచారణంగా ఉందన్నారు. ఆల్ ఇండియా మేనేజ్‌మంఎట్ అసోసియేషన్ (ఎఐఎంఎ) వ్యవస్థాపక దినోత్సవంలో మూర్తి మాట్లాడుతూ, ఢిల్లీలో ఎవరూ ట్రాఫిక్ నిబంధనలు సరిగా పాటించరని, అందుకే ఇక్కడికి రావాలంటే చాలా ఇబ్బందిగా ఉంటుందన్నారు. నేను విమానాశ్రయంలో దిగి కారులో హోటల్‌కు వెళ్తున్న సమయంలో మధ్యలో ఎన్నో రెడ్ సిగ్నల్స్ పడ్డాయి. కానీ ఎవరూ వాహనాలు ఆపడం లేదన్నారు. అలాగే ముందుకెళ్లిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ఆ సమయంలో కారు, బైక్, స్కూటర్ డ్రైవర్లు ఎలాంటి ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా సిగ్నల్ జంప్ చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఒకట్రెండు నిమిషాలు కూడా ఆగకపోతే ఎలా? అంటూ ఆయన అసహనం వ్యక్తంచేశారు. కనీసం ట్రాఫిక్ సిగ్నల్ వద్ద డబ్బులు వేస్తే అప్పుడైనా ఆగుతారేమోనని వ్యాఖ్యానించారు. సమాజంలో ఎలా ప్రవర్తించాలో చిన్నప్పటి నుంచే పిల్లలకు నేర్పించాలన్నారు.

# ఉక్రెయిన్‌లో జోబైడెన్ పర్యటన వేళ

## ఖండాంతర బాలిస్టిక్ క్షిపణిని పరీక్షించిన రష్యా

**మాస్కో, ఫిబ్రవరి 22:** అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ సోమవారం ఉక్రెయిన్ రాజధాని కీవ్‌లో ఉన్న సమయంలోనే..రష్యా అత్యంత శక్తిమంతమైన ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి(ఐసిబిఎం)ని పరీక్షించింది. ఇరు దేశాల మధ్య గతంలో జరిగిన ఒప్పందాల నేపథ్యంలో ఈ ప్రయోగం విషయాన్ని ముందే అమెరికాకు కూడా తెలియజేసింది. అత్యంత భారీ క్షిపణిగా పేరున్న 'సర్మత్‌'ను రష్యా పరీక్షించిన విషయాన్ని అమెరికా కూడా అంగీకరిస్తోంది. అయితే, ఆ పరీక్ష విఫలమైందని చెబుతోంది. అందుకు తమకు లభ్యమైనా ఫోటో(క్షిపణి పరీక్ష సమయంలో సమీపంలోని వ్యక్తులు తీసిన ఫోటోల్లో ఒకటి) సాక్ష్యాన్ని కూడా చూపుతోంది. అది విఫలమైనందునే మంగళవారం పుతిన్ తన ప్రసంగంలో ఆ క్షిపణి పరీక్ష గురించి ప్రస్తావించలేదని కూడా అమెరికా అధికారులు విశ్లేషిస్తున్నారు. తన ప్రసంగంలో అమెరికాతో గతంలో చేసుకున్న 'న్యూస్టార్ట్' ఒప్పందం నుంచి తాత్కాలికంగా వైదొలుగుతున్నట్లు పుతిన్ ప్రకటించారు. ఆ ఒప్పందం ప్రకారం ఇరు దేశాలు పరిమిత సంఖ్యలోనే అణ్వాయుధాలు కలిగి ఉండాలి. పరస్పరం తనిఖీలకు అనుమతించాలి. తాజాగా జరిగిన క్షిపణి పరీక్ష వల్ల తమ దేశానికి ఎలాంటి అదనపు ముప్పు లేదని అమెరికా అంటోంది. కాగా, సర్మత్ ఖండాంతర క్షిపణి పరీక్ష ఇదే ప్రథమం కాదన్నది గమనార్హం. ఈ క్షిపణిని 2016లో మొదటిసారి పరీక్షించారు. గతేడాది ఏప్రిల్‌లోనూ ఈ క్షిపణిని పరీక్షించినట్లు పుతిన్ వెల్లడించారు. 11000 కిలోమీటర్లమేర ఈ క్షిపణి ప్రయాణిస్తుందని అంచనా. 36 మీటర్ల పొడవుండే ఈ క్షిపణి 100 టన్నుల వార్‌హెడ్‌తో గంటకు 25 వేల కిలోమటర్ల వేగంతో దూసుకువెళ్తుంది. ఒకేసారి 16 అణు వార్‌హెడ్‌లను మోసుకువెళ్లగలదు. అవి ఒక్కొక్కటీ ఒక్కో లక్ష్యాన్ని ఛేదించేలా రిమోట్‌తో నిర్దేశిస్తారు. భూమండలం మొత్తాన్నీ సర్మత్ తాకగలదని రష్యా గతంలో ప్రకటించింది.



### పరీక్ష విఫలమైందన్న అమెరికా ఇదే మొదటి పరీక్ష కాదంటున్న నిపుణులు

రష్యా నుంచి ప్రయోగిస్తే అది అమెరికాలోని టెక్సాస్‌ను తుడిచిపెట్టగలదని యుద్ధ నిపుణులు విశ్లేషిస్తున్నారు. నేటి ప్రపంచం అమెరికాను అగ్ర రాజ్యంగా భావిస్తోంది. కానీ, రోదసిలోకి మొదటి అడగు వేసింది రష్యా అన్నది గమనార్హం. స్పేస్‌లోకి పంపే రాకెట్ సాంకేతికత, యుద్ధాలలో ఉపయోగించే క్షిపణి సాంకేతికత ఒకటేనన్నది కూడా అర్థం చేసుకోవాలి. స్పేస్ రాకెట్లు నిలువుగా ప్రయాణిస్తే, యుద్ధాల్లో ఉపయోగించే క్షిపణులు భూమిపై నిర్దేశిత లక్ష్యాల్ని తాకేలా రూపొందిస్తారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 125, మృతి ఒకరు

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,85,257

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి22:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 125 కేసులు నమోదయ్యాయి. మృతి ఒకరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,85,257కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,52,560 మంది కోలుకోగా 1935 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,762కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,433కి చేరగా,79,88,891 మంది వరకు కోలుకున్నారు.1,48,421మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,30,433కి చేరింది.అందులో 67,57,598మంది కోలుకున్నారు.71,581మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,73,471చేరింది.అందులో 40,32,989మంది కోలుకున్నారు.40,310మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,791కి చేరింది.అందులో 35,56,689 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

# ఉద్ధవ్ థాకరేకు సుప్రీంకోర్టులో షాక్

## ఇసి నిర్ణయంపై స్టేకు కోర్టు నిరాకరణ



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:** ఉద్ధవ్ థాకరే వర్గానికి సుప్రీంకోర్టులో బుధవారం చుక్కెదురైంది. ఏక్‌నాథ్‌షిండే నేతృత్వంలోని శివసేన వర్గానికే అధికారిక పార్టీ గుర్తింపుతోపాటు ఎన్నికల గుర్తు విల్లు, బాణం చెందుతుందని కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చిన ఆదేశాలపై స్టే ఇవ్వాలని ఉద్ధవ్ వర్గం సుప్రీంకోర్టును కోరగా.. అందుకు నిరాకరించింది. అయితే, ఈ అంశంలో సమగ్ర విచారణకు చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం అంగీకరించింది. ఈ నెల 17న షిండే వర్గానికి అనుకూలంగా ఇసి ఇచ్చిన ఆదేశాలను సవాల్ చేస్తూ ఉద్ధవ్ వర్గం సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఉద్ధవ్ వర్గం పిటిషన్‌పై రెండు వారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని ఇసితోపాటు షిండే వర్గాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఉద్ధవ్ వర్గం శివసేన(బాలాసాహెబ్ థాకరే) పేరుతోపాటు కాగడా గుర్తుతో త్వరలో జరిగే ఉప ఎన్నికల్లో పోటీ చేయవచ్చునని సుప్రీంకోర్టు తెలిపింది. మహారాష్ట్ర అసెంబ్లీలో అత్యధిక స్థానాలున్న షిండే వర్గానికే శివసేన అధికారిక గుర్తింపు వర్తిస్తుందని కేంద్ర ఎన్నికల సంఘం ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. ఇసి నిర్ణయాన్ని ఉద్ధవ్ వర్గం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఇసి నిర్ణయం లోపభూయిష్టమంటూ పిటిషన్‌లో పేర్కొంది. ఓవైపు షిండేసహా ఆయన వర్గం ఎమ్మెల్యేల అనర్హత అంశం కోర్టు పరిశీలనలో ఉండగా, ఇసి అధికారిక గుర్తింపుపై ఎలా నిర్ణయం తీసుకున్నదని పిటిషన్‌లో ప్రశ్నించారు. అంతేగాక, శాసనమండలిలోనూ, రాజ్యసభలోనూ తమకే మెజార్టీ ఉన్నదని ఉద్ధవ్ వర్గం పేర్కొంది.

# అదానీ వ్యవహారంపై సుప్రీంకోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపించాలి

## 25 నుంచి 27 వరకు పాండిచ్చేరిలో జాతీయ సమితి సమావేశాలు

## బిఆర్ఎస్‌తో రాంరాం అనడం కట్టుకథలే: సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ



బుధవారం మీడియాతో మాట్లాతున్న సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

**హైదరాబాద్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** భారత ఆర్థిక వ్యవస్థను అతలా కుతలం చేస్తున్న అదానీ వ్యవహారంపై వెంటనే జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) వేయాలని లేదా సుప్రీం కోర్టు న్యాయమూర్తి చేత విచారణ జరిపించాలని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ డిమాండ్ చేశారు. ఈ నెల 25 నుంచి 27 వరకు పాండిచ్చేరిలో సీపీఐ జాతీయ సమితి సమావేశాలు జరగనున్నాయని ఆ సమావేశాల్లో దేశంలోని రాజకీయ పరిస్థితులు, ఎన్నికలపై చర్చిస్తామని తెలిపారు. సీపీఐ జాతీయ కార్యదర్శి అజీజ్ పాష, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈటీ నరసింహాతో కలిసి నారాయణ బుధవారం పార్టీ రాష్ట్ర కార్యాలయం ముగ్ధూమ్ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. అదానీ వ్యవహారంపై ప్రపంచమంతా సీరియస్ అయితే ప్రధాని మోడీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా మాత్రం అదానీకి వ్యతిరేకంగా మాట్లాడే వాళ్ళ నోళ్ళు మూయించేస్తున్నారని నారాయణ మండిపడ్డారు. తక్షణమే అదానీ వ్యవహారంపై జాయింట్ పార్లమెంటరీ కమిటీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల వీధి కుక్కలపై గోల ఎక్కువైందని, అంతకు మించి దేశానికి ప్రమాదకారిగా మారిన అదానీ గురించి దృష్టి సారించాలని నారాయణ పేర్కొన్నారు. ప్రపంచ కుబేరుల జాబితాలో అదానీ రెండవ స్థానం చేరడానికి ప్రధాని మోడీ సహాయం లేకుండా సాధ్యం కాదన్నారు. గతంలో అదానీకి అప్పులు ఇవ్వాలని చెప్పిన ప్రధాని మోడీ.. ఆస్ట్రేలియాలో గనులు ఇప్పించారని గుర్తు చేశారు. తాలిబన్ పండించే గంజాయి అదానీకి చెందిన ముంద్రా పోర్టు ద్వారా దిగుమతి చేసుకొని దేశమంతా సరఫరా చేస్తారని నారాయణ చెప్పారు. అందుకు వీలుగా గంగవరం, కృష్ణపట్నం, కారికల్, మచిలీపట్నం తదితర వాటి యజమానుల నుంచి అదానీకి కట్టబెట్టేందుకు మోడీ ప్రభుత్వం సహకరించిందని నారాయణ తెలిపారు. అదానీ దివాళా తీస్తే బ్యాంకులు, ప్రజలు దివాళా తీసే పరిస్థితి వచ్చిందన్నారు. హిండెన్‌బర్గ్ నివేదికతో అదానీ కంపెనీ డొల్లతనం బైటపడిందని.. అయినప్పటికీ అదానీ తన మనుషులతో వికీపీడియాలో సైతం కంపెనీ గురించి అబద్ధాలను రాయించుకున్నారని మండిపడ్డారు. న్యాయవ్యవస్థ నుంచి రిటైర్ అయిన వారికి గవర్నర్ వంటి నామినేటెడ్ పదవులు ఇవ్వడమేంటనీ ప్రశ్నించారు. ఉన్నతస్థాయి పదవుల్లో ఉన్న వారికి తరువాత ఎలాంటి పదవులు రాకుండా చట్టాలు రావల్సిన అవసరం ఉందన్నారు. ఖమ్మంలో కమ్యూనిస్టులు రేవంత్‌రెడ్డి చెట్టాపట్టాలేసుకొని తిరుగుతున్నారని.. బీఆర్ఎస్‌తో రాంరాం చెప్పేశారని సోషల్ మీడియాలో ఫోటోలు పెట్టి, రెండు కలిసిపోతున్నాయని వైరల్ చేశారని అవన్నీ కట్టుకథలే తప్ప వాస్తవం కాదని నారాయణ స్పష్టం చేశారు. బీజేపీకి వ్యతిరేకంగా తెలంగాణ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గట్టిగా ముందుకు వచ్చారని.. బీజేపీకి వ్యతిరేకంగా ఎవరు వచ్చినా తాము మద్దతిస్తామని అందులో అయోమయానికి గురికావల్సిన అవసరం లేదన్నారు. బీజేపీకి వ్యతిరేకంగా విశాల ప్రాతిపదికన పనిచేయాలనినిర్ణయిం చామన్నారు. త్రిపురలో కాంగ్రెస్‌తో పడకున్నా ఎన్నికల్లో బీజేపీని ఓడించేందుకు ఐక్యంగా పని చేశామని.. తమిళనాడులో కాంగ్రెస్ తాము ఒకే ఫ్రంట్‌లో ఉన్నామని అదే సమయంలో కేరళలో ప్రత్యర్థులుగా ఉన్నామని నారాయణ స్పష్టం చేశారు. ఆయా రాష్ట్రాలనుబట్టి ఎన్నికల ఎత్తుగడలు, ఎన్నికల ఒడంబడికలు ఉంటాయని.. అవి జాతీయ స్థాయిలో బీజేపీ వ్యతిరేక కూటమికి ఆటంకం కలగకూడదనేది తమ విధానమని నారాయణ స్పష్టం చేశారు. అదే పద్ధతిలో తెలంగాణలో ఒక రాజకీయ విధానంతో ముందుకు పోతున్నామన్నారు. మాకు అధికారం రాకున్నా ఎమ్మెల్యేలు, ఎంపీలు ఉండాలని అనుకుంటామని.. తామే మీ సన్యాసులం.. సర్వసంఘ పరిత్యాగులం కాదన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత జగన్‌మోహన్‌రెడ్డిఅంతదుర్మార్గమైన సీఎంపుట్టలేదని విమర్శించారు.

## ట్రాన్స్‌కో, సింగరేణిల్లో సమ్మెపై నిషేధం

**హైదరాబాద్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** తెలంగాణ విద్యుత్‌సంస్థలు, సింగరేణి కాలరీస్‌లో సమ్మెచేయడాన్ని నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తెలంగాణ అత్యవసరసర్వీసుల నిర్వహణ చట్టం 1971 ప్రకారం ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ ఆఫ్ తెలంగాణ, తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలైన ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్‌లలో సమ్మెను నిషేధించింది. ఈ నిర్ణయం ఈ నెల 25వ తేదీ నుండి వచ్చి ఆరు నెలల పాటు అమల్లో ఉంటుంది. అదే విధంగా అత్యవసర సర్వీసుల కింద సింగరేణి కాలరీస్‌లో కార్మికులు, ఉద్యోగులు సమ్మె చేయడాన్ని తెలంగాణ సర్కార్ నిషేధం విధించింది. ఇది మార్చి 11వ తేదీ నుండి ఆరు నెలల పాటు అమల్లో ఉంటుంది. ఈ మేరకు వీటికి సంబంధించి తెలంగాణ రాష్ట్ర ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సునీల్ శర్మ బుధవారం వేర్వేరు ఉత్తర్వులు విడుదల చేశారు.

## బయోలజీ అండ్ మెడిసిన్‌పై అంతర్జాతీయ సదస్సు

**హైదరాబాద్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** బయోలజీ అండ్ మెడిసిన్‌లో పురోగతి అనే అంశంపై అంతర్జాతీయ సదస్సు జరుగుతోంది. ఎస్సీ, ఎస్టీ గురుకుల విద్యాలయాల సంస్థల ఆధ్వర్యంలో కొత్తూరు మండలం చేగూరులోని కన్హా శాంతివనంలో మూడు రోజుల పాటు జరుగుతున్న ఈ సదస్సు రెండో రోజు



బుధవారం అడ్వాన్స్ ఇన్ బయోలజీ అండ్ మెడిసిన్‌పై చర్చ జరిగింది. జాతీయ, అంతర్జాతీయ ప్రీమియర్ విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థల నుండి 14 మంది వక్తలు పాల్గొన్నారు. అధ్యాపకులతో సహా 750 మంది ప్రతినిధులనుద్దేశించి తాజా పురోగతిపై పరిశోధకులు విశ్లేషించారు. జీవ శాస్త్రం, వైద్య రంగంలో తమ పరిశోధనలకు సంబంధించిన వివిధ అంశాలపై ప్రసంగించారు. ఈ సందర్భంగా యుఎస్ఏకు చెందిన యూనివర్సిటీ ఆఫ్ టోలెడో ప్రొఫెసర్ ఫ్రెడరిక్ మెడెలిన్ జీబ్రా ఫిష్‌పై మాట్లాడారు. జీబ్రా చేపలు 70 శాతం వ్యాధులు కలిగి ఉన్నందున మానవ వ్యాధులు, వాటి నివారణకు జన్యువులపైన అవసరాన్ని కునే పరిశోధనా సాధనంగా పేర్కొన్నారు. మానవులతో సజాతీయ జన్యువులు, ఎలుకల వాటిపై అధ్యయనం, పరిశోధనలు క్యాన్సర్ చికిత్సా విధానాలపై దృష్టిసారించాలన్నారు. యుఎస్ఏ టోలెడో ఫిజియాలజీ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ రీతుచక్రవర్తి మాట్లాడుతూ ఇన్ఫ్లమేటరీ ఆర్థరైటిస్ జెటవాక్ చికిత్సకోసం అభివృద్ధి చేసిన వ్యాక్సిన్‌ను ప్రతినిధులకు వివరించారు. ఈ సందర్భంగా 14-3-3జీటా అనేటువంటి ప్రొటీన్ మానవ శరీరంలోని ప్రధాన శరీరక మార్పులకు కారణమని పేర్కొన్నారు.

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు-11

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి22:** రాష్ట్రంలో కరోనా పాజిటివ్ కేసులు బాగాతగ్గాయి. బుధవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 11 పాజిటివ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,614 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటల్లో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటి వరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 3375 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,84,76,618 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,37,450 మంది కోలుకొగా (99.51శాతం) బుధవారం ఇద్దరు కోలుకున్నారు. మొత్తం యాక్టివ్ కేసుల సంఖ్య 53కు చేరింది. బుధవారం జీహెచ్ఎంసీ పరిధిలో 5 పాజిటివ్ కేసులు నమోదు అయ్యాయి.

## ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ నిధులు దుర్వినియోగం

## రూ.4 వేల కోట్ల ఖర్చుపై ఆడిట్ చేయించాలి

### రాష్ట్ర చీఫ్ సెక్రటరీకి ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ లేఖ

**హైదరాబాద్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** నియోజకవర్గాల్లో స్థానికంగా అవసరమయ్యే పనులను చేపట్టేందుకు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులు పెద్ద ఎత్తున దుర్వినియోగం అవుతున్నాయని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు వీటికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి బుధవారం ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ కార్యదర్శి ఎం పద్మనాభరెడ్డి ఒక లేఖ రాశారు. తెలంగాణలోని 160 మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు 2014-15 నుండి 2022-23 ఆర్థిక సంవత్సరం వరకు నియోజకవర్గ అభివృద్ధి పనులకు గాను దాదాపు 4 వేల కోట్ల రూపాయలను మంజూరు చేసిందని లేఖలో పేర్కొన్నారు. అయితే ప్రభుత్వం రూపొందించిన విధి విధానాలకు విరుద్ధంగా పనులు జరుగుతున్నాయన్నారు. ఇందులో పెద్ద ఎత్తున నిధుల దుర్వినియోగం జరుగుతోందని ఆరోపించారు. టెండర్ల ద్వారా పనులు ఏయాల్సి ఉండగా, ఒకే పనిని 5 లక్షల రూపాయలకు మించకుండా ముక్కలుగా చేసి అడ్డదారిలో నామినేషన్ పద్ధతిలో కట్టబెడుతున్నారని ఫిర్యాదు చేశారు. చాలా సందర్భాల్లో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ మద్దతుదార్లు, పార్టీ సభ్యులకు నామినేషన్ పద్ధతిలో ఇస్తున్నారని, కాంట్రాక్టు పొందిన వారు నాసిరకం పనులు చేస్తున్నా సంబంధిత ఇంజనీర్లు కళ్లు మూసుకుంటున్నారని విమర్శించారు. ఈ విధంగా పెద్ద ఎత్తున ప్రజా ధనం దుర్వినియోగం అవుతోందని, ఈ విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినా ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇక ఈ 9 ఏళ్లలో ఈ నిధుల వినియోగంపై ఎటువంటి ఆడిట్ జరగలేదన్నారు. అదేమని అడిగితే చూస్తాం, చేస్తాం అంటూ అధికారులు సమాధానం ఇస్తున్నారని తప్పుపట్టారు. నిధుల ఖర్చుకు ఎటువంటి లెక్కలూ లేవని, పెద్ద ఎత్తున జరుగుతున్న అవకతవకలు కప్పిపుచ్చుకునేందుకే ఆడిట్ చేయించడం లేదన్నారు. నియోజవర్గ నిధులను నిలుపుదల చేసి వెంటనే ఈ 4 వేల కోట్ల రూపాయల ఖర్చుపై ఆడిట్ చేయించి వాటిని జన బాహుళ్యంలో ఉంచాలని పద్మనాభరెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి రాసిన లేఖలో కోరారు.

# కేంద్ర ప్రభుత్వ విధానాలపై ప్రజాగర్జన

## మార్చి 17న హన్మకొండలో ప్రారంభం

## మూడు బృందాలుగా కొనసాగనున్న యాత్రలు

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం



బుధవారం ఖమ్మంలో మీడియాతో మాట్లాడుతున్న తమ్మినేని వీరభద్రం

**ఖమ్మం, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీపీఎం జాతీయ కమిటీ పిలుపుమేరకు మార్చి 17 నుంచి ప్రజా గర్జన యాత్రలు ప్రారంభిస్తున్నట్లు పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. మూడు బృందాలుగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రారంభమయ్యే ఈ యాత్రలకు తనతోపాటు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరయ్య, జాన్‌వెస్లీ సారథ్యం వహిస్తారని వివరించారు. కార్పొరేట్ తొత్తుగా మారిన బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ యాత్ర కొనసాగుతుందని స్పష్టం చేశారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అధ్యక్షతన ఖమ్మంలోని సుందరయ్య భవనంలో బుధవారం ఏర్పాటు చేసిన పార్టీ ఉమ్మడి వరంగల్, నల్లగొండ, రంగారెడ్డి, ఖమ్మం జిల్లాల ముఖ్యనేతల సమావేశంలో తమ్మినేని మాట్లాడారు. మార్చి 17న పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం సారథ్యంలో హనుమకొండలో ప్రారంభమయ్యే యాత్రను జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రారంభిస్తారని చెప్పారు. ఆదిలాబాద్ నుంచి ప్రారంభమయ్యే యాత్రకు పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య, నాగర్ కర్నూల్ నుంచి ప్రారం భమయ్యే యాత్రకు జాన్‌వెస్లీ సారథ్యం వహిస్తారని వివరించారు. మూడు బృందాలుగా నిర్వహించే యాత్రలు మార్చి 30వ తేదీ నాటికి హైదరాబాద్‌లోని తుర్కయాంజల్ ప్రాంతానికి చేరుకుంటాయని తెలిపారు. బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడమే యాత్రల ప్రధాన ఉద్దేశంగా చెప్పారు. తొమ్మిది శాతంగా ఉన్న ఆర్థిక పురోభివృద్ధి క్రమేణా 7.4శాతం నుంచి ప్రస్తుతం 6.8శాతానికి దిగజారిందని, 2023,24 నాటికి ఇది 6.1శాతానికి చేరుకునే అవవకాశం ఉందని ఐఎంఎఫ్ తెలిపిందన్నారు. దేశంలో నిరుద్యోగం రోజురోజుకూ పెరుగుతుందన్నారు. డిసెంబర్ నాటికి 8.96శాతంగా ఉన్న పట్టణ నిరుద్యోగిత 7.4శాతం నుంచి 7.5శాతానికి చేరిందని చెప్పారు. గ్రామీణ నిరుద్యోగితను పరిష్కరించే ఎంజీఎన్ఆర్ ఈజీఎస్‌కు ఏటా రెండు లక్షల కోట్ల కేటాయింపులు పెంచాల్సి ఉండగా.. తగ్గిస్తుండడం ఆందోళన కలిగిస్తోందన్నారు. దేశంలో కార్పొరేట్ల ఆస్తులు విచ్చలవిడిగా పెరుగుతుండగా ప్రజల జీవన ప్రమాణాలు నానాటికీ దిగజారుతున్నాయని పేర్కొన్నారు. పార్టీ ఉమ్మడి నాలుగు జిల్లాల సమావేశంలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, మల్లు లక్ష్మి,ఖమ్మం, భద్రాద్రికొత్తగూడెం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, భూపాలపల్లి జిల్లాల కార్యదర్శులు నున్నా నాగేశ్వరరావు, అన్నవరపు కనకయ్య,ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, మల్లు నాగార్జునరెడ్డి, సాదుల శ్రీనివాస్, చక్రపాణి, బండి సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# ఉస్మానియాలో అరుదైన శస్త్రచికిత్స

## 220కిలలో స్థూలకాయంతో బాధపడుతున్న యువకుడికి చికిత్స




**హైదరాబాద్ (గోషామహల్), ఫిబ్రవరి 22ప్రభాతవార్త:** స్థూల కాయంతో భాదపడుతున్న ఓ యువకుడికి ఉస్మానియా ఆసుపత్రిలోని వైద్య నిపుణుల బృందం అరుదైన శస్త్ర చికిత్స ద్వారా పునర్జన్మ ప్రసాదించారు. మరోమారు తమకు సాటిలేరని ఉస్మానియా వైద్యులు నిరూపించారు.కార్పొరేట్ ఆసుపత్రుల్లో లక్షలాది రూపాయల ఖర్చయే ఈ శస్త్ర చికిత్సను ఉస్మానియా ఆసుపత్రిలోని వివిధవిభాగాల వైద్య నిపుణుల బృందం సమన్వయంతో విజయవంతంగా పూర్తిచేశారు.బుధవారం ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆసుపత్రి సూపరిండెంటెంట్ డాక్టర్ బి.నాగేందర్,డాక్టర్లు సిహెచ్.మధుసూధన్(గ్యాస్ట్రో ఎంటాలజీ),పాండునాయక్ (అనస్థీషియా) డాక్టర్ రాకేష్ సహాయ్(ఎండోక్రైనాలజీ),ఇతర వైద్యాధికారులతో కలిసి వివరాలను తెలిపారు.గుడిమల్కాపూర్ మహేష్‌నగర్ కాలనీకి చెందిన శివరాజ్‌సింగ్‌కు ఇద్దరు ఆడపిల్లలు,ఒక కుమారుడు. వీరిలో రెండవ సంతానం కుమారుడైన మునీందర్‌సింగ్(23),ఐదేళ్ల ప్రాయం నుంచే క్రమంగా వయస్సు పెరుగుతూ వచ్చారు.వీరి కుటుంబంలో వంశపారంపర్యంగా స్థూల కాయులే. 23 ఏళ్ల వయస్సులో ఉన్న మునీందర్‌సింగ్ అధిక బరువు కారణంగా నడవలేని నిస్సహాయ స్థితి,ఎక్కువ సేపు కూర్చోలేక పోవడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందుల కారణంగా కుటుంబీలు,గత రెండు నెలల క్రితమే చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆసుత్రిలో చేర్పించారు.ఇక్కడి సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ విభాగంలో,ఎండోక్రైనాలజీ విభాగం వైద్యులు అతనికి ఇన్‌పేషంట్‌గా చేర్చుకుని వివిధ రకాలైన వైద్యపరీక్షలు నిర్వహించారు.చిన్నవయస్సులో అధిక రక్త పోటు,మధుమేహం వంటి సమస్యలతో బాధపడుతుండటంతో అతనికి వైద్య పరీక్షల అనంతరం రియాట్రిక్ సర్జరీ నిర్వహించారు.ఆసుపత్రిలో చేరినప్పుడు సుమారు 220కిలోల బరువున్న అతని శరీరంలో నుంచి కొవ్వు తొలగించి, పేగును కత్తిరించి శస్త్ర చికిత్స విజయవంతంగా పూర్తి చేశారు.కొద్దిగా ఆహారం తినగానే కడుపు నిండిపోవడంతోపాటు ముమ్ముందు ఎంతో ఉత్సాహంగా ఉండేందుకు ఫాలో అప్ ఎంతో అవసరమని సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ విభాగం అధిపతి ప్రొఫెసర్ డాక్టర్ మధుసూధన్ వెల్లడించారు.సెలబ్రటీలు చేయించుకున్న శస్త్ర చికిత్సలు వికటించి మృతి చేందిన విషయం గుర్తు చేశారు.యువకుడి విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రస్తుతం 70 కిలోల బరువు తగ్గి,నడక,శ్వాస తీసుకోవడంతోపాటు ఆహారంగా పండ్ల రసాలు, పీచ్చులేని ఆహార పదార్థాలు,త్వరగా జీర్ణమయ్యే పదార్థాలు తింటున్నట్లు తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం సరైన మౌలిక వైద్యసదుపాయాలు,ప్రోత్సాహం కల్పించడం వల్లే కార్పొరేట్ ధీటుగా ఖరీదైన శస్త్ర చికిత్సలు ఉస్మానియా ఆసుత్రిలో చేయడం జరుగుతుందన్నారు.ప్రభుత్వ ప్రోత్సాహంతో మున్ముందు కూడా మరిన్ని క్లిష్టమైన శస్త్ర చికిత్సలు విజయవంతంగా చేస్తామని ఆసుపత్రి సూపరిండెంటెంట్ డాక్టర్ బి.నాగేందర్ తెలిపారు.మంత్రి టి.హారీష్‌రావు,డిఎంఇ డాక్టర్ రమేష్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సమావేశంలో వైద్యులు,ఆర్ఎంఓలు,నర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య విలువలకు ముప్పు కలిగిస్తున్న మోడీ

## నేటి నుంచి ఫార్వర్డ్ బ్లాక్ 19 జాతీయ మహాసభలు

## అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ జాతీయ ప్రధాన కార్యదర్శి దేబబ్రత బిస్వాస్

**హైదరాబాద్ (సైఫాబాద్), ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** ప్రజాస్వామ్య విలువలకు తీవ్రంగా ముప్పు కలిగించే ప్రధాని నియంతృత్వ విధానాలు దేశానికి ప్రమాదకరమని అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ జాతీయ ప్రధాన కార్యదర్శి దేబబ్రత బిస్వాస్ ఆరోపించారు. కార్పోరేట్లకు తప్పా సామాన్య ప్రజానీకాన్ని కాపాడటంలో మోడీ పూర్తిగా విఫలం చెందారని విమర్శించారు. దేశంలో విషపూరితమైన మత జాతీయవాద వాతావరణాని సృష్టించేందుకు బిజెపి, సంఘ్ పరివార్ శక్తులు కుట్రపన్నుతున్నాయని ఆరోపించారు. అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ 19వ జాతీయ మహాసభలు హైదరాబాద్‌లో జరుగుతున్న నేపథ్యంలో బుధవారం ఎస్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగాలు కల్పించి, భారీగా లాభాలు వచ్చే ప్రభుత్వ రంగ సంస్థలను మోడీ తన కార్పొరేట్ మిత్రుల కోసం హోల్‌సేల్‌గా అమ్మేస్తున్నారని ధ్వజమెత్తారు. దేశం లూటి కాబడుతున్నదని చౌకీదార్ మోడీజీ మౌనం వీడాలని డిమాండ్ చేశారు.

**నేటి నుంచి 4 రోజులు జాతీయ మహాసభలు:** అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ 19వ జాతీయ మహాసభలు ఈ నెల 23వ తేదీ నుంచి 26 వరకు 4 రోజులపాటు బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతాయని ఆయన తెలిపారు. నేతాజీ సుభాష్‌చంద్రబోస్ స్థాపించిన అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అవిర్భవించి ఇప్పటికి 82 వసంతాలు గడిచాయని 83లో పార్టీ మహాసభలు తెలంగాణ రాష్ట్రంలో నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ మహాసభలలో పలుదేశాలకుచెందిన విదేశీ ప్రతినిధులు, జాతీయ వామపక్షాల నేతలు పాల్గొంటారన్నారు. ఈసమావేశంలో పార్టీ కేంద్రనాయకులు దేవరాజన్, జ్యోతిరంజాన్ మహోపాత్ర, గోవిందరాయ్, కె.వి.కదిరివం, అమరేష్ కుమార్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.వి.ప్రసాద్, ఉపాధ్యక్షుడు అంబటి జోజిరెడ్డి,కార్యదర్శులు కె.తేజ్‌దీప్‌రెడ్డి, బి.రాములు యాదవ్, జి.వంశీధర్‌రెడ్డి,నాయకులు కొమ్మురి వెంకటేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



బుధవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న దేబబ్రత బిస్వాస్

## సహకార, వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పే

## ముసాయిదా బిల్లును ఉపసంహరించాలి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** సహకార సంఘాలను, వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పే ముసాయిదా బిల్లును ఉపసంహరిచాలని మాజీ ఎమ్మెల్యే నంద్యాల నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో రైతు సంఘం ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావవేశం సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొంతల రామచంద్రారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నంద్యాల నరసింహారెడ్డి మాట్లాడుతూ సహకార సంఘాలు అనేవి రాష్ట్ర జాబితాలోని అంశం అని, భారత రాజ్యాంగంలోని 7వ షెడ్యూల్‌లో రాష్ట్ర జాబితాలో ఉన్న 32 అంశాల్లో సహకార సంఘాలు అనేది ఒకటి అని, మంత్రిత్వశాఖ ఏర్పాటుతో సహకార సంఘాలను తన చేతిలోకి లాక్కోవాలని మోదీ ప్రభుత్వం ప్రయత్నించడం ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఇప్పటికే అనేక రాష్ట్ర ప్రభుత్వాలు వ్యతిరేకించాయని, ఈ బిల్లును లోకసభలోని డిసెంబర్ 7న ప్రవేశపెట్టడం జరిగిందని, ఈ బిల్లుకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఆందోళనలు, పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ అరిబండి ప్రసాదరావు, సహకార విద్యా పీఠం నేత భూమన్న,డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శంకర్,వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకటరాములు, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీసభ్యులు ఎం.డి.సర్దార్, ఎఐకెఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వస్కుల మట్టయ్య, తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం. ధర్మానాయక్, గొర్రెల మేకల పెంపకందారుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి అమీర్‌పేట మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేటితో ముగియనున్న గ్రూప్-3 దరఖాస్తు ప్రక్రియ

# 4.50 లక్షలు దాటిన దరఖాస్తులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వశాఖల్లో ఖాళీగాఉన్న గ్రూప్-3 ఉద్యోగాల భర్తీ కోసం స్వీకరిస్తున్న దరఖాస్తుల ప్రక్రియ నేటితో ముగియనుంది. ఇప్పటి వరకు 4.50 లక్షలకు పైగా దరఖాస్తులు వచ్చాయి. రాష్ట్రంలో 1003 గ్రూప్-3 ఉద్యోగాల భర్తీ కోసం తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) గత ఏడాది డిసెంబర్ 30న నోటిఫికేషన్ నంబర్ 29-2022ను జారీ చేసిన సంగతి తెలిసిందే. ఇందుకు సంబంధించి నిరుద్యోగుల నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఈ ఏడాది జనవరి 18 నుంచి స్వీకరిస్తున్నారు. నేటి(ఫిబ్రవరి 23)తో ఆన్‌లైన్‌లో దరఖాస్తుల ప్రక్రియ ముగియనుంది. మొదట గ్రూప్-3లో 1003 పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేయగా అనంతరం మరో 12 పోస్టులను కూడా జత చేస్తున్నట్టు టీఎస్‌పీఎస్‌సీ ఈ నెల 16న ఒక ప్రకటనలో పేర్కొంది. దీంతో ప్రస్తుతం 1015 గ్రూప్-3 పోస్టులకు అభ్యర్థులు పోటీ పడనున్నారు.

## అక్రమ రియల్ దందాను అరికట్టండి

### అడిషనల్ కలెక్టర్‌ను కలిసిన ములుగు జిల్లా పరిషత్ చైర్మన్ కుసుమ జగదీశ్వర్

**ములుగు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రంలోని సమీప ప్రాంతాల్లో అక్రమ రియల్ దందాను అరికట్టాలని ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ అన్నారు. ఈ మేరకు ములుగు అడిషనల్ కలెక్టర్ వై.వి. గణేష్‌ను బుధవారం కలిసి అక్రమ లేఅవుట్‌లపై, మంగపేట రెవెన్యూ సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ గత కొంత



కాలంగా ములుగు జిల్లా కేంద్రంలో వ్యవసాయ భూములను నిబంధనలకు విరుద్ధంగా వెంచర్లు ఏర్పాటు చేస్తున్న రియల్టర్లపై చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ములుగుజిల్లా కేంద్రంలో డిటిపిసి లేఅవుట్ అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన వెంచర్లను తొలగించి వాటికి సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అమాయక ప్రజలను ఆసరాగా చేసుకొని ప్రభుత్వ అనుమతులు లేని ప్లాట్లను కట్టబెడుతూ రియల్ ఎస్టేట్ వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. అధికార పార్టీ నాయకులైనా సరే నిబంధనలు పాటించాలని, నిబంధనలు అతిక్రమిస్తే ఎంతటి వారైనా వారిపై చర్యలు తీసుకోక తప్పదని జడ్పీ చైర్మన్ అడిషనల్ కలెక్టర్‌తో స్పష్టం చేశారు. మంగపేట మండలంలోని భూముల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మంగపేట బిఆర్ఎస్ అధ్యక్షులు కుడుముల లక్ష్మీనారాయణ, పీఏసీఎస్ మంగపేట వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్, నాయకులు రాజు యాదవ్, ఉడుగుల శ్రీనివాస్, చిట్టమల్ల సమ్మయ్య, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# తగ్గనున్న ఎరువుల ధరలు

## రూ.200 నుండి 1,200 వరకు..

**హైదరాబాద్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** దేశంలో ఎరువుల ధరలు తగ్గనున్నాయి. భారతలోని అతి పెద్ద ఎరువుల తయారీ సంస్థ ఇండియన్ ఫార్మర్స్ ఫెర్టిలైజర్స్ కోపరేటివ్ లిమిటెడ్ (ఇఫ్కో) అన్నదాతలకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్యమైన ఎరువు లైన నైట్రేడ్, పొటాషియాం లేదా పొటాష్, ఫాస్పరస్, సల్ఫర్‌ల ధర 200 రూపాయల నుండి 1,200 రూపాయల వరకూ తగ్గుతోంది. కంపెనీ తాను ఉత్పత్తి చేసే ఎరువుల ధరలను తగ్గించనుంది. ఈ ఉత్పత్తి ధరలను 14 శాతం వరకూ తగ్గించనుంది. ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక మాంద్యం నుండి గట్టెక్కుతున్న నేపథ్యంలో ఎరువుల ముడి సరకుల ధరలు తగ్గడం వంటి పరిణామాలతో ఇఫ్కో ఈ నిర్ణయం తీసుకుంది. దీనికి తగినట్లుగా ఎరువుల తయారీకి ఉత్పత్తి కంపెనీలు కొత్త టెక్నాలజీని ఉపయోగిస్తున్నారు. ఫలితంగా రైతుల సాగు ఖర్చు కూడా తగ్గనుంది. నిర్ణయంతో రైతులకు పెద్ద ఉపశమనం కలగనుంది. కాగా ఎరువుల ఉత్పత్తి దారులకు కేంద్ర ప్రభుత్వం 80 శాతం మేర ఎరువుల సబ్సిడీ ఇచ్చి రైతులపై పెరిగిన ధరల భరం పడకుండా చర్యలు తీసుకుంటోంది. మరోపక్క ప్రపంచ వ్యాప్తంగా క్రమేపీ ఆర్థిక స్థితిగతులు మెరుగుపడుతుండటంతో కేంద్రం ఎరువుల సబ్సిడీని తగ్గిస్తూవస్తోంది. ఇందులో భాగంగా గతసవరించిన బడ్జెట్‌లో ఎరువుల సబ్సిడీకి సంబంధించి 1,40,122 కోట్ల రూపాయల నుండి 1,05,222 కోట్ల రూపాయలకు తగ్గించింది. ఎరువుల సబ్సిడీని తగ్గించడానికి కారణం వ్యవసాయ రసాయన ఇన్‌పుట్‌లలో కమోడిటీ ద్రవ్యోల్బణం పెరగటం వంటి పరిస్థితుల నేపథ్యంలో 2023-24 వార్షిక బడ్జెట్‌లో 1.75లక్షల కోట్లను ఎరువుల సబ్సిడీ కింద కేటాయించినట్లు కేంద్ర వ్యవసాయమంత్రిత్వశాఖ అధికారి ఒకరు తెలియచేశారు.

# ఆరె కులస్తులను ఒబిసి జాబితాలో చేర్చాలి

## తప్పుదోవ పట్టిస్తున్న కిషన్‌రావు చర్యలను పట్టించుకోవద్దు

## 24న జరిగే ఆయన సమావేశానికి ఎలాంటి సంబంధం లేదు

## ఆరెకుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చెట్టిపల్లి శివాజీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** ఆరె కులస్తులను ఓబిసి జాబితాలో చేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే నిర్ణయం తీసుకోవాలని ఆరె కుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చెట్టిపల్లి శివాజీ కోరారు.బుధవారం కాచిగూడ తుల్జాభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం స్టీరింగ్ కమిటీ చైర్మన్ దిగంబరరావు, ప్రధాన కార్యదర్శి తిరుపతి పటేల్, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మార్జోడు రాంబాబు, రైతు సంఘం అధ్యక్షుడు మొర్తాల చందర్‌రావు తదితరులతో కలిసి ఆయన మాట్లాడుతూ తమ భవిష్యత్తు తరాల అభివృద్ధి కోసం సుదీర్ఘమైన ఈ సమస్య సాధన కోసం ఇప్పటికే పలుమార్లు ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. ఈ



బుధవారం ఆరెకుల సంక్షేమ సంఘం సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు చెట్టిపల్లి శివాజీ,చిత్రంలో స్టీరింగ్ కమిటీ చైర్మన్ దిగంబరరావు,ప్రధాన కార్యదర్శి తిరుపతి పటేల్,క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మార్జోడు రాంబాబు తదితరులు

డిమాండ్ సాధించేవరకు ఐక్యంగా పోరాడనున్నట్లు వెల్లడించారు. ఈ క్రమంలో కులస్థులు కలిసిరావాలని విజ్ఞప్తి చేశారు. సంఘం కులస్థులను తప్పుదోవ పట్టించేందుకు సంఘం స్టీరింగ్ కమిటీ మాజీ చైర్మన్ లింగంపల్లి కిషన్‌రావు ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అతని చవకబారు చర్యలను ఆరె కులస్థులు పట్టించుకోవద్దని కోరారు. కిషన్‌రావు ఈనెల 24న నిర్వహించనున్న సమావేశానికి సంఘానికి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఇప్పటికే అతని తప్పుడు విధానాల వల్ల అతడిని సంఘం నుంచి తొలగించినట్లు గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరె కుల సంఘానికి ఉప్పల్ భగాయత్‌లో ఒక ఎకరం, ఒక కోటి రూపాయల నిధులు మంజూరు చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. వాటిని సద్వినియోగం చేసి కుల ప్రయోజనాలను కాపాడతానని తెలియజేశారు. కులమంతా ఏకతాటిపై ఉండటం ద్వారానే అభివృద్ధి, హక్కుల సాధన సాధ్యమవుతుందని చెప్పారు. ఈ సమావేశంలో రాష్ట్ర నేత కోల కృష్ణస్వామి, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు దోనే కిషన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# చైతన్యానికి ప్రతీకైన ప్రాంతంలో ఆడబిడ్డల ఆత్మహత్యలు

**కెసిఆర్ వచ్చాక మనవడికి ఉద్యోగం రాలేదు కానీ..మందు అలవాటైందని ఓ పెద్దవ్వ చెప్పింది**

**ఎవరిని కదిలించినా దుఃఖమే**

**పేదల భూములు కబ్జాలు చేసి ఎమ్మెల్యే ఫామాయిల్ ఫ్యాక్టరీ పెట్టుకుండంట**

**టిపిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి ధ్వజం**



బుధవారం మొగుళ్లపల్లి మండలంలో మాట్లాడుతున్న రేవంత్ రెడ్డి, భారీగా తరలి వచ్చిన ప్రజలు

**మొగుళ్లపల్లి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** ఈప్రాంతం ఆడపడుచుల చైతన్యానికి ప్రతీక అని టిపిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలో రేవంత్ రెడ్డి పర్యటన రాత్రి వరకు కొనసాగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఈప్రాంతంలో ఆడబిడ్డలు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి దాపురించిందన్నారు. కెసిఆర్ వచ్చాక మనవడికి ఉద్యోగం రాలేదు కానీ..మందు అలవాటు అయిందని ఓ పెద్దవ్వ చెప్పిందన్నారు. ఎవరినీ కదిలించినా ఎక్కడా చూసినా దుఃఖమే కనిపిస్తుందన్నారు. పేదల భూములు కబ్జాలు చేసి ఎమ్మెల్యే గండ్ర పామాయిల్ ఫ్యాక్టరీ పెట్టుకుంటుండంట అని అన్నారు. అబద్దాల హామీలు ఇచ్చిన కేసిఆర్ పేదలకు చేసిందేమి లేదని విమర్శించారు. వాళ్ల ఆస్తులు పెంచుకున్నారే తప్పా తెలంగాణకు చేసిందేమీ లేదన్నారు. కేసిఆర్ సిఎం కావాలని, కుటుంబ సభ్యులు, బంధువులు, మంత్రులు కావాలని ఎన్నికల ఎజెండాలో ఉందని ప్రశ్నించారు. పోడు భూములపై ప్రశ్నించిన గిరిజనులను చెట్టు కట్టేసి కొట్టిన పరిస్థితి దాపురించిందన్నారు. రోడ్డుపై చిన్నారిని కుక్కలు కరిచి చనిపోతే మంత్రి కేటీఆర్ సారీ చెప్పి చేతులు దులుపుకున్నారన్నారు. పేదోడి కడుపు కోత నీకు తెలుసా అని కేటిఆర్‌ను రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. బిఆర్ఎస్ పాలనలో పేదోడి బిడ్డను కుక్కలు చంపితే సాయం చేసే మానవతనం కూడా లేదా అని అన్నారు. కనీస మానవత్వం లేని మీరు మనుషుల రాక్షసులా..? అని అన్నారు. కాంగ్రెస్ ఏం చేసిందంటున్న ఎమ్మెల్యేకు భూపాలపల్లిలో కాంగ్రెస్ చేసిన అభివృద్ధి కనిపించడం లేదా అని అన్నారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు కాంగ్రెస్ కార్యకర్తలు ఉసురు తగిలి నాశనమై పోతారన్నారు. రాజీవ్ విగ్రహం సాక్షిగా గ్రామారావుకు సవాల్ విసురుతున్నట్లు ప్రకటించారు. సిఎమ్మెల్యే ఆక్రమించుకున్న భూములపై విచారణకు సిద్ధమా అని సవాల్ విసిరారు. మీఎమ్మెల్యే ఆక్రమ ఆస్తులపై విచారణ సిద్ధమా అని అన్నారు. సింగరేణి నిధుల దోపిడిపై విచారణకు సిద్ధమా అని అన్నారు. ఎమ్మెల్యే వెంకటరమణా రెడ్డి అవినీతిపై చర్చకు మేం రెడీ అని అన్నారు. బహిరంగ చర్చకు గ్రామారావు సిద్ధమా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రజావ్యతిరేకప్రభుత్వం పోయి ఇందిరమ్మ రాజ్యం రావాలన్నారు. కాంగ్రెస్ అధికారం లోకి రాగానే ఇళ్లు కట్టుకునే ప్రతీ పేదవాడికీ రూ.5లక్షలు అందిస్తామన్నారు. రైతులకు రూ.2లోల రుణమాఫీ చేసే బాధ్యత మాదేనని తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రూ.5లక్షల వరకు వైద్యం ఖర్చు కాంగ్రెస్ ప్రభుత్వమే భరిస్తుందన్నారు. రూ.500లకే గ్యాస్ సిలీండర్ ఇచ్చి ఆడబ్డిడల కష్టాలుతీరుస్తామన్నారు.ఇందిరమ్మ రాజ్యంతోనే పేదలకు సంక్షేమ ఫలాలు అందుతాయన్నారు.

**నమ్మకం అమ్మకానికి యుద్ధం:** అమ్ముడు పోయిన నాయకుడు గండ్ర మోసం చేసే ఆస్తులు పెంచుకోవడానికి ప్రజల ఆత్మగౌ రవం అమ్మకానికి పెట్టడాని అన్నారు. ఉద్యోగాలు రాక యువకులు ఆత్మహత్యలు చేసుకుం టున్నారని అన్నారు.సింగరేణి నిధులు, మున్సిపల్ శాఖలో అవినీతికి బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపి సిరిసిల్ల రాజయ్య, జిల్లా అధ్యక్షుడు ఐత ప్రకాష్ రెడ్డి, ములుగు ఎమ్మెల్యే సీతక్క, టిపిసిసి కార్యదర్శి మల్లు రవి, కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా నాయకులు, మండల నాయకులు, అన్ని విభాగాల కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వివేకా రాజకీయాలు అవినాష్‌రెడ్డికి,భాస్కర్‌రెడ్డికి నచ్చలేదు

**సునీల్ ఇతర నిందితులతో కలిసి వివేకాను హత్య చేశాడు**

**బెయిల్ పిటీషన్‌పై హైకోర్టులో కౌంటరు దాఖలు చేసిన సిబిఐ**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి22:** వివేకా హత్య కేసు నిందితుడు సునీల్ యాదవ్ బెయిల్ పిటీషన్‌పై సిబిఐ తెలంగాణ హైకోర్టులో కౌంటర్ దాఖలు చేసింది. వివేకాను సునీల్ యాదవ్ ఇతర నిందితులతో కలిసి హత్య చేశాడని, హత్య జరిగిన రాత్రి సునీల్,వైఎస్ అవినాష్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి ఇంటికి వెళ్లాడని సిబిఐ పేర్కొంది. అవినాశ్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డితో వివేకాకు రాజకీయ వైరుధ్యం పెరిగిందన్న సిబిఐ.... ఎంపీ టికెట్ అవినాష్‌కు బదులుగా తనకు ఇవ్వాలని వివేకా కోరుకున్నారని వివరించింది. ఎంపీ టిక్కెట్ షర్మిల లేదా విజయమ్మ లేదా తనకివ్వాలని వివేకా కోరినట్లు సిబిఐ వెల్లడించింది. వివేకా రాజకీయ వ్యూహాలు అవి నాష్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డికి నచ్చలేదని... శివశంకర్‌రెడ్డితో కలిసి అవినాష్, భాస్కర్‌రెడ్డి కుట్ర పన్నినట్లు కనిపిస్తోందని దర్యాప్తులో సిబిఐ తేల్చింది. వివేకా రాజకీయ ప్రణాళికలు అవినాష్‌రెడ్డి,భాస్కర్‌రెడ్డికి నచ్చలేదని ప్రస్తావిం చిన సిబిఐ... సాక్ష్యాల ప్రకారం శివశంకర్‌రెడ్డితో కలిసి అవినాశ్, భాస్కర్ కుట్ర పన్నినట్లు కనిపిస్తోందని పేర్కొంది. ఐదుగురితో కలిసి అవినాష్‌రెడ్డి హత్యా స్థలానికి వెళ్లారన్న సిబిఐ... వివేకా గుండెపోటుతో మరణించినట్లు అవినాష్‌రెడ్డి స్థానిక సిఐకి సమాచారం ఇచ్చారని తెలిపింది. అవినాష్‌రెడ్డి 9000266234కు ఫోన్ చేసి కాసేపు మాట్లాడినట్లు తేల్చింది. సుమారు 6 నిమిషాలు మాట్లాడినట్లు తెలిపింది. అవినాష్‌రెడ్డి ఉద్దేశ పూర్వకంగా వివేకాను హత్యను దాచిపెట్టేందుకు ప్రయత్నించినట్లు తెలుస్తోందని సిబిఐ పేర్కొంది. కుట్రలో భాగంగానే గుండె,రక్తవిరేచనాల కథ అల్లినట్లు కనిపిస్తోందని పేర్కొంది. నిందితులు వివేకా హత్య జరిగిన స్థలాన్ని శుభ్రం చేశారన్న సిబిఐ, వివేకా శరీరంపై గాయాలు కనిపించకుండా బ్యాండేజ్ కట్టారని కోర్టుకు సమర్పించిన కౌంటర్‌లో సిబిఐ పేర్కొంది. తేల్చింది.

# హైదరాబాద్ ఒక చారిత్రక ఆధునిక నగరం: ఆసియాస్ మీడియా



**హైదరాబాద్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** హైదరాబాద్ నగరం ఆధునిక వసతులతో చాలా బాగుందని ఆసియన్ దేశాల మీడియా ప్రతినిధులు ప్రశంసించారు. ఇక్కడి వసతులు, ఆతిథ్యం తమకు నచ్చినట్లు సంతోషం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌ను తమ ఇండియా పర్యటన షెడ్యూల్‌లో భాగం చేసుకోవాలని యువతకు సూచించ నున్నట్లు పేర్కొన్నారు. ఆసియన్ ఇండియా మీడియా ఎక్సేంజ్‌లో భాగంగా మియన్మార్‌లో, కాభోడియ వియత్నాం. థాయిలాండ్, ఇండోనేషియా, బ్రూనై, పిలిప్పిన్స్, మలేషియా దేశాలకు చెందిన 17 మంది జర్నలిస్టుల బృందం తెలంగాణలో ఈ నెల 12 నుంచి హైదరాబాద్‌లోని పలు పారిశ్రామిక, చారిత్రక, వాణిజ్య ఆర్థిక సంస్థలను సందర్శించింది. ఆసియాన్ మీడియా పర్యటనను రాష్ట్ర సమాచారం పౌర సంబంధాలశాఖ సమన్వయం చేసింది. తెలంగాణ టూరిజం డెవలప్ మెంట్ కార్పోరేషన్‌కు చెందిన పర్యటక బస్ ద్వారా వాహన సదుపాయం కల్పించారు. ఆసియా సెక్రటేరి యట్‌కుచెందిన సీనియర్ అధికారుల ఆధ్వర్యంలో ఈ బృందం పర్యటించింది. అంతర్జాతీయ స్థాయి ప్రమాణా లతో హైదరాబాద్ ఓఆర్ఆర్ పచ్చదనం ఆహ్లాదకరంగా ఉందని పేర్కొన్నారు. బుధవారం శంషాబాద్ విమా నశ్రయం నుంచి సింగపూర్ ద్వారా ఆసియన్ మీడియా ప్రతినిధులు ఆయా దేశాలకు తిరిగి వెళ్లారు.

హైదరాబాద్ పర్యటనకు వచ్చిన ఆసియన్ మీడియా ప్రతినిధులను రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు రామమౌళి సత్కరించారు. తెలంగాణ ప్రభు త్వం అమలుచేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి ఆయన వారికి వివరిం చారు.హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దుటకు ముఖ్య మంత్రి కెసిఆర్ నాయకత్వంలోని ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని రాజమౌళి వివరించారు. తన పర్యటనలో భాగంగా శామీర్‌పేటలో జరిగిన నాల్గవ ఏసియన్ ఇండియా యూత్ సమ్మిట్‌లో ఈ బృందం పాల్గొంది. సాలార్ జంగ్‌మ్యూజియంను సందర్శించారు. భారతదేశంలోని రాజులు వినియోగించిన ఆయుధాలను, అలంకరణ, మెడిసిన్, గృహ వినియోగ నగిషీ వస్తు వులను, పేయిం టింగ్స్, శిల్పాలను వారు పరిశీలించారు. ఆనాటి చారిత్రక జ్ఞాపకాలను పదిలపర్చుటకు సాలార్‌జంగ్ చూపినచొరవనుప్రశంసించారు. కొంత మంది చార్మినార్ ను సందర్శించారు భారత్ బయోటెక్‌ను ఆసియన్ మీడియా సందర్శించింది. ఫార్మా రంగంలో హైదరాబాద్ సాధించిన ప్రగతిని, వ్యాధుల నియంత్రణకు తయారు చేస్తున్నవ్యాక్సిన్ల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రపం చ ఫార్మా కేంద్రంగా హైదరాబాద్ అభివృద్ధి చెందినట్లు అధికారులువారికి వివరించారు. ఎన్‌పిసిఐ, శిల్పారామం ను ఆసియన్ మీడియా సందర్శించి పర్యటనకు గుర్తుగా కొన్ని వస్త్రా లను, అలంకరణ వస్తువులను మీడియా ప్రతినిధులు కొనుగోలు చేశారు.

# వైద్య విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

≫వరకు బాగానే ఉండగా ఉదయం 6 గంటల సమయంలో డార్టక్స్ రూమ్‌లో అపస్మారకస్థితిలో ఉండటాన్ని గుర్తించి తోటి వైద్య విద్యార్థులు అధికారులను అప్రమత్తం చేశారు. హుటాహుటిన చికిత్స అందించారు. కార్డియాక్ అరెస్ట్, లంగ్ ఫెయిల్యూర్ వంటి సమస్యలను గుర్తించి ఎంజీఎం వైద్యుల బృందం మొత్తం ఆమెకు అత్యవసర చికిత్స అందించారు.పిజీ వైద్య విద్యార్థినిపై వేధింపుల వ్యవ హారంఘటనపై విచారణకు వరంగల్ పోలీసులు రంగంలోకి దిగారు. బాధితురాలి మొబైల్ ఫోన్ ఇతర ఆధారాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సంఘటన స్థలం ఆమె డ్యూటీ చేసిన ప్రాంతాన్ని పరిశీలించి విచారణ చేస్తున్నారు.

**పిజి వైద్యురాలి పరిస్థితి విషమం**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి22:** వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో హానికరమైన ఇంజెక్షన్ తీసుకుని ఆత్మహత్యకు యత్నించిన పీజీ వైద్యురాలు ప్రస్తుతం హైదరాబాద్‌లో నిమ్స్‌లో చికిత్స పొందుతోంది. వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి నుంచి మెరుగైన చికిత్స కోసం ఆమెను హైదరాబాద్‌లోని నిమ్స్‌కు తీసుకొచ్చారు. ఆమె పరిస్థితి ఇప్పుడే చెప్పలేమని వైద్యులు చెబుతున్నారు. దీంతో వైద్య విద్యార్థిని కుటుంబ సభ్యులు,బంధువులు ఆసుపత్రి వద్దకు చేరుకుని కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. తన బిడ్డ పరిస్థితి విషమంగా ఉందని ఆమె తండ్రి నరేంద్ర తెలిపారు. కాలేజీ యాజమాన్యం తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గతేడాది నవంబర్ నుంచి ఆమెను సీనియర్ విద్యార్థి వేధిస్తున్నాడని, ఇదే అంశంపై కెఎంసీ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. తన కుమార్తె తెల్లవారు జామున ఆత్మహత్యాయత్నానికి పాల్పడితే ఇప్పటి వరకు కాలేజీ యాజమాన్యం మాకు కనీసం ఫోన్ కూడా చేయలేదన్నారు. ర్యాగింగ్‌ను మా అమ్మాయి వ్యతిరేకించిందని,తనకు మద్దతు పలకాలని తోటి విద్యార్థులను కోరిందన్నారు. రెండు సంవత్సరాలు ఇక్కడే పనిచేయాలి కాబట్టి తమను కూడా వేధిస్తారని తోటి విద్యార్థులు వెనకడుగు వేశారన్నారు. ఆమె ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు చెబుతున్నారు. ర్యాగింగ్‌కు పాల్పడిన విద్యార్థిపై,కాలేజీ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పీజీ వైద్యురాలి తండి నరేంద్ర ఆర్పీఎఫ్ వరంగల్‌లో ఏఎస్‌ఐగా పనిచేస్తున్నారు. ఆయన కుటుంబం హైదరాబాద్‌లో నివాసం ఉంటుంది. విద్యార్థి 3 నెలల క్రితం కేఎంసీలో అనస్తీషియా విభాగంలో పీజీ మొదటి సంవత్సరంలో చేరారు. ముందు రోజు రాత్రి చివరిసారిగా ఆమె తన సోదరుడితో మాట్లాడినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# వీధి కుక్కల బెడద నివారణకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టండి

**పురపాలక శాఖ అధికారులను ఆదేశించిన ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్‌కుమార్**



బుధవారం అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న అరవింద్‌కుమార్

**హైదరాబాద్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్, నగర పరిసర మున్సిపాలిటీల పరిధిలోని వీధి కుక్కల బెడదను నివారించేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి అరవింద్‌కుమార్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. నగర ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బుధవారం మున్సిపల్, పట్టణాభిశాఖ కార్యాలయంలో జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో మున్సిపల్ శాఖ కార్యదర్శి సుదర్శన్‌రెడ్డి, జిహెచ్ఎంసి కమిషనర్ లోకేష్‌కుమార్, మున్సిపల్ పరిపాలన డైరక్టర్ సత్యనారాయణ, జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్లు, జిహెచ్ఎంసి వెటర్నరీ విభాగం అధికారులు పాల్గొన్నారు. జిహెచ్ఎంసి పరిధిలో ప్రస్తుతం ఐదున్నర లక్షల వీధికుక్కలున్నాయని, గతంలో 8.50లక్షల ఉండేవని, స్టెరిలైజేషన్ ఆపరేషన్స్ నిర్వ హించడంవల్ల వాటి సంఖ్య 5.5నలక్షలకు తగ్గిందన్నారు. వాటిని వెంటనే ఎబిసి స్టెరిలేషన్ ఆపరేషన్లు నిర్వహించాలని, ఆయా కాలనీలలోని కొన్ని వాటర్ పాయింట్స్‌ను కూడా ఏర్పాటు చేయాలన్నారు. జిహెచ్ఎంసి పరిధిలో ఉన్న హోటల్స్, రెస్టారెంట్లు, ఫంక్షన్ హాళ్లు, చికెన్, మటన్ సెంటర్లు, వ్యర్థ పదార్థాలను వీధుల్లో వేయకుండా కట్టడి చేయాలన్నారు. నగరంలో వీధి కుక్కలు వాటి మూలంగా పెరిగే అవకాశం ఉందన్నారు. వాటిని నిరోదించడానికి తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నగరంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. పాఠశాల విద్యార్థులకు పెంపుడు కుక్కల గురించి అవగాహన లేకపోవడంతో వాటిని బారిన పడుతున్నారని, దీనిని నియంత్రించడానికి విద్యార్థులకు కూడా సరైన అవగాహన పెంపొందిం చాల్సిన అవసరం ఉందన్నారు. దీనికి సంబంధించిన కరపత్రాలు, హోర్డింగ్స్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. నగర, మున్సిపాలిటీ పరిధిలో ఉన్న స్లమ్ డెవలప్‌మెంట్ ఫెడరేషన్స్, టౌన్ డెవలప్‌మెంట్ ఫెడరేషన్స్, రెసిడెంట్ కాలనీ, వెల్ఫేర్ అసోసియేషన్ సహకారంతో నియంత్రణ చర్యలు చేపట్టాలని అదికారులకు సూచించారు.

రాష్ట్రంలో ఉన్న ఇతర మున్సిపాలిటీల్లో మెప్మా స్వయం సహాయక బృందాలతో నియంత్రణ చర్యలు చేపట్టాలన్నారు. పెంపుడు జంతువుల నమోదు గురించి ఒక ప్రత్యేక మొబైల్ యాప్‌ను సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. వీటి సంబంధించిన ఫిర్యాదులను మై జిహెచ్ఎంసి యాప్, 040 21 11 11 11 ద్వారా నమోదు చేసుకో వాలన్నారు. నగర పరిధిలో, పరిసర మున్సిపాలిటీ పరిధిలో పెంపుడు కుక్కల సంఖ్యను గురించడానికి త్వరలో మొబైల్ యాప్‌ను కూడా రూపొందిస్తున్నా మన్నారు. ఆ యాప్‌లో సంబంధిత యజమానులు నమోదు చేసుకోవాలన్నారు. తద్వార ఒక గుర్తింపు కార్డును కూడా మంజూరు చేయనున్నామని పేర్కొన్నారు. ఎక్కువగా కేసులు నమోదవుతున్న ప్రాంతాలను గుర్తించి అక్కడ తక్షణమే చర్యలుచేపట్టాలన్నారు.

# నగరాలు, పట్టణాలలో గ్రీనరీ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం

**ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి**



**హైదరాబాద్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు శివారు ప్రాంతాలలో పెద్ద ఎత్తున అర్బన్ పార్కుల ఏర్పాటు, గ్రీనరీ గణనీయంగా పెరిగిందని, ఇదే మాదిరిగా రాష్ట్రంలోని అన్ని నగరాలు, పట్టణాలలోనూ చేపట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్నారు. బుధవారం బిఆర్‌కెఆర్ భవన్‌లో మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖపై సమీక్షా సమావేశం జరిగింది. పురపాలక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్‌కుమార్, జలమండలి ఎండి దానకిషోర్, జిహెచ్ఎంసి కమిషనర్ లోకేష్‌కుమార్, పురపాలక శాఖ కమిషనర్ డా.సత్యనారాయణ, మెట్రోరైల్ ఎండి ఎన్‌వియస్ రెడ్డి, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు. హెచ్ఎండిఎ, జిహెచ్ఎంసి, జలమండలి, మెట్రోరైల్, రేరా, తదితర మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖ విభాగాల ఆధ్వర్యంలో అమలువుతున్న వివిధ అభివృద్ధి పథకాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సంబంధిత అధికారులు సిఎస్ శాంతికుమారికి వివరించారు. అనంతరం సిఎస్ మాట్లాడుతూ దేశంలోనే అత్యధిక నగర జనాభా ఉన్న రాష్ట్రాల్లో తెలంగాణ నాల్గవ స్థానంలో ఉందని, రాష్ట్రంలోని నగరాలు, పట్టణాలలో తాగునీటి సరఫరా, హరితహారం, అంతర్గత రహదారుల నిర్మాణం, స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు కనీస మౌలిక సదుపాయాల కల్పన తదితర ఎన్నో కార్యక్రమాలు విజయవంతంగా అమలవుతున్నాయన్నారు. గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు శివారు ప్రాంతాల్లో 14 అర్బన్ పార్కులు ఏర్పాటు చేయడం, హరితహారం కింద పెద్ద ఎత్తున గ్రీనరీని అభివృద్ధి చేయడం పట్ల అభినందించారు. రాష్ట్రంలో హరితహారం కింద భారీ ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం కొనసాగుతుందన్నారు. పట్టణ ప్రాంతాల్లో దీనిని మరింత అధికంగా చేపట్టేందుకు తగు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలలో ఈ డిసెంబరు మాసాంతరంలోగా మల వ్యర్థాల శుద్ధీకరణ ప్లాంట్లు ఏర్పాటు పూర్తవువతాయన్నారు. దీనితో పాటు అన్ని మున్సిపాలిటీల్లో ఎఫ్ఎస్‌టిపిలు కలిగిన రెండో రాష్ట్రంగా నిలవడం పట్ల అభినందనలు తెలిపారు. అంతర్గత నిధుల సేకరణ ద్వారా మున్సిపాలిటీలో స్వయం ఆర్థిక పరిపుష్టిని కలిగి ఉండాలని సూచించారు. గతంలో వచ్చిన భారీ వర్షాల నేపథ్యంలో మే మాసాంతంలోగా హైదరాబాద్‌లో చేపట్టిన నాలా అభివృద్ధి పనులను పూర్తిచేయాలన్నారు. మున్సిపల్ శాఖకు సంబంధించిన పెండింగ్ అంశాలపై సవివరణమైన నివేదికను సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# అంబర్‌పేట కుక్కల దాడి ఘటనపై మానవహక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నేతలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** నగరంలో అంబర్‌పేటలో కుక్కల దాడిలో బాలుడి మరణంపై మానవహక్కుల కమిషన్‌కు కాంగ్రెస్‌ను నేతలు ఫిర్యాదు చేశారు. బుధవారం టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కు మార్‌గౌడ్ ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రతినిధుల బృందం హెచ్ఆర్‌సిలో ఫిర్యాదు చేశారు. షేమ్ కేటిఆర్, షేమ్ మేయర్ ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా మహేష్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ కుక్కలు స్వైర విహారం చేస్తున్న ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ఈ కార్ రేస్ మీద ఉన్న దృష్టి మున్సిపల్ శాఖలో ఏం జరుగుతుందో తెలుసుకునే తీరక మంత్రికి లేదన్నారు. ప్రభుత్వం ఇప్పటి వరకు స్పందించలేదని, మేయర్ ఏం చేస్తుందని ప్రశ్నించారు. హెచ్ఆర్‌సికి జడ్జి లేక రెండు నెలలు అవుతన్నా జడ్జిని నియమించలేదన్నారు. మాజీ మంత్రి పుష్పలీల మాట్లాడుతూ విజయలక్ష్మి మేయర్ పదవికి అనర్హురాలు అన్నారు. కెటిఆర్‌కి ఎలక్షన్ మీద ఉన్న ప్రజా సమస్యలపై లేదన్నారు. చనిపోయిన బాలుడికి రూ.30లక్షల ఆర్థిక సహాయం ప్రకటించాలన్నారు. సీనియర్ నేత ఫిరోజ్ ఖాన్ మాట్లాడుతూ హెచ్ఆర్‌సిలో ఖాళీ కుర్చిలే దర్శనం ఇస్తున్నాయన్నారు. బాలుడి మరణానికి కారణం అయిన వారిపై చర్యలు ఏవని ప్రశ్నించారు. మంత్రి కెటిఆర్‌కి గచ్చిబౌలి, కోకాపేట, చూపించి ఇదే అభివృద్ధి అంటు న్నారన్నారు.తనతో రావాలని ఎన్ని సమస్యలు ఉన్నాయనో చూపిస్తానన్నారు. మరణించిన బాలుడి కుటుంబానికి భరోసా ఏదీ కోట నీలమ అన్నారు.

# ప్రాణాపాయం ఉన్నదన్న ఎంపి సంజయ్‌రౌత్ ఆరోపణపై దర్యాప్తు జరిపిస్తాం: షిండే



**ముంబయి, ఫిబ్రవరి 22:** తనకు ప్రాణాపాయం ఉన్నదంటూ శివసేన ఉద్ధవ్ థాకరే వర్గం ఎంపి సంజయ్‌రౌత్ చేసిన ఆరోపణలపై మహారాష్ట్ర ముఖ్య మంత్రి ఏక్‌నాథ్ షిండే స్పందించారు. ఇది ఒక స్టంటా లేదా ఈ ఆరోపణలకు ఏమైనా ఆధారాలున్నాయా..? అనే దానిపై పోలీసులు దర్యాప్తు చేస్తారని షిండే అన్నారు. పౌరుల భద్రత విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని, అయితే ఇలాంటి సున్నితమైన విషయాల్లో ఆడుకోవాలని ప్రయ త్నిస్తే మాత్రం చర్యలు తప్పవని షిండే హెచ్చరించారు. పరోక్షంగా రౌత్‌ను ఉద్దేశిస్తూ షిండే ఈ వ్యాఖ్యలు చేశారన్నది గమనార్హం. తనను చంపిం చేందుకు షిండే కుమారుడు, లోక్‌సభ సభ్యుడు శ్రీకాంత్ షిండే..థానేకు చెందిన గ్యాంగ్‌స్టర్ రాజా ఠాకూర్‌కు సుపారీ ఇచ్చారని ముంబయి పోలీస్ కమిషనర్ వివేక్ ఫన్సాల్కర్‌కు రాసిన లేఖలో రౌత్ పేర్కొన్నారు. ఇదే లేఖను ఆ రాష్ట్ర హోంమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌తోపాటు థానే పోలీసులకు పంపారు. ఈ విషయంలో తనకు విశ్వసనీయ సమాచారం ఉన్నదని, బాధ్యత కలిగిన పౌరుడిగా తాను ఈ సమాచారం ఇస్తున్నానని లేఖలో పేర్కొన్నారు. మహా రాష్ట్రలో ప్రభుత్వం మారిన తర్వాత తనకు భద్రతను ఉపసం హరిం చారని ఆయన ఆరోపించారు. మహా రాష్ట్రలో శాంతి,భద్రతలు క్షీణించడం పట్ల రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని రౌత్ డిమాండ్ చేశారు. రౌత్‌కు భద్రతను పెంచే ఆలోచన ఉందా అని షిండేను ప్రశ్నించగా.. నిబంధనలకు అను గుణంగా తాము నడుచుకుం టామని, భద్రత అంశాల్ని పరిశీలించేందుకు ఓ కమిటీ ఉన్నదని ఆయన తెలిపారు. రౌత్ ఆరో పణలను ఛీప్ స్టంట్‌గా షిండే వర్గం కొట్టివేసింది. సానుభూతి కోసం రౌత్ ఇలాంటి ఆరోపణలు చేస్తారని ఔరంగాబాద్ వెస్ట్ ఎమ్మెల్యే సంజయ్ శ్రీసత్ అన్నారు.

# 9/11 బాధితులకు అఫ్గాన్ బ్యాంకు నిధులు దక్కవు: అమెరికా కోర్టు



**వాషింగ్టన్, ఫిబ్రవరి 22:** అఫ్గాన్ ప్రజల సొమ్ముకు అమెరికా కోర్టులో ఊరట లభించింది. అఫ్ఘానిస్థాన్ సెంట్రల్ బ్యాంకుకు చెందిన 3.5 బిలియన్ డాలర్ల సొమ్మును 11 సెప్టెంబర్ 2001 ఉగ్రదాడిలో బాధితుల కుటుంబాలు స్వాధీ నం చేసుకోలేవని న్యూయార్క్ ఫెడరల్ న్యాయమూర్తి తీర్పు వెలువరించారు. 2021 ఆగస్టులో తాలిబన్లు అఫ్ఘానిస్థాన్‌లో అధికారాన్ని చేజిక్కించుకొన్నారు. ఆ సమయంలో అమెరికా ఫెడరల్ రిజర్వ్‌లో ఉన్న అఫ్ఘానిస్థాన్ నిధులను స్తంభింపచేశారు. ఆ నిధులను 9/11 బాధితులకు అందచేస్తామని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ప్రకటించారు. తమ నష్టాలకు తాలిబిన్లు పరిహారం చెల్లించాలని అప్పటికే కొన్నేళ్ల క్రితం కొన్ని బాధిత కుటుంబాలు అమెరికా కోర్టులో కేసులు వేసి గెలిచాయి. వారు ఈ నిధులను స్వాధీనం చేసుకోవడానికి ముందుకొచ్చారు. ఈ నేపథ్యంలో న్యూయార్క్ సరదన్ డిస్ట్రిక్ట్ జార్జి డేనియల్స్ దీనిపై కీలకమైన రూలింగ్ ఇచ్చారు. అఫ్ఘానిస్థాన్ సెంట్రల్ బ్యాంకులో నిధులు జప్తు చేసేలా న్యాయ పరిధి ఫెడరల్ కోర్టుకు లేదన్నారు అనుకూలంగా తీర్పులు పొందినవారు తమకు అందాల్సిన మొత్తాలను తీసుకోవడానికి అర్హులు. కానీ వారు అఫ్గాన్ కేంద్ర బ్యాంకు నిధుల నుంచి వాటిని రాబట్టుకోలేరు. 9/11 దాడికి తాలిబన్లు కచ్చితంగా మూల్యం చెల్లించాలి. అంతేకానీ, గతంలోని ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ అఫ్ఘానిస్థాన్ లేదా అఫ్గాన్ ప్రజల నుంచి వసూలుచేసుకోలేరు. చివరిగా చెప్పేదేంటంటే తాలిబన్లు లేదా బాధితులు తమ చెల్లింపులు లేదా వసూళ్లకు అఫ్గాన్ ప్రభుత్వ ఖజానా నుంచి సొమ్ము వినియోగించలేరు అని పేర్కొన్నారు. అంతేకాదు రాజ్యాంగబద్ధంగా ఆ నిధులను కేటాయించే అధికారం తనకు లేదన్నారు. ఎందుకంటే ఆ నిధులను బాధితులకు ఇస్తే, తాలిబన్లను అధికారికంగా అఫ్గాన్ పాలకులుగా గుర్తించినట్లవుతుందన్నారు. ఈ మేరకు 30 పేజీల అభిప్రాయాన్ని ఆయన వెలువరించారు.

# ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారుల గుర్తింపులో ఎపి వలంటీర్ల పాత్రపై స్పష్టత

**విజయవాడ,ఫిబ్రవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారుల గుర్తింపులో వాలంటీర్ల పాత్రపై స్పష్టత ఇవ్వాలని ఏపీ ప్రభు త్వాన్ని రాష్ట్ర హైకోర్టు ఆదేశించింది.ఇందుకుగాను గ్రామీణ పేదరిక నిర్మూలన సొసైటీ(సెర్ఫ్) సీఈవో ఈనెల 28న తమ ముందు విచారణకు హాజరు కావాలని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఉత్తర్వులు జారీ చేసింది.వైఎస్ఆర్ చేయూత పథకం కింద గతంలో లబ్ధిపొందిన తమను రాజకీయ కారణా లతో అర్హుల జాబితా నుంచి తొలగించారంటూ పల్నాడు జిల్లా పెదకూరపాడు మండలం గారపాడు గ్రామానికి చెందిన వసంతలక్ష్మి, మరో 26మంది హైకోర్టును ఆశ్రయించారు.ఇందుకు సంబంధించి జరిగినవిచారణలో ఫిర్యాదు తరపు న్యాయవాది జి.అరుణ్‌శౌరి న్యాయస్థానంలో వాదన విన్పించారు. గ్రామ స్థాయి లబ్దిదారులను గతంలో పంచా యతీ కార్యదర్శి గుర్తించేవారని వివరించారు. ప్రస్తుతం వాలంటీర్లు రాజకీయ కారణా లతో అనర్హులను చేస్తున్నారని తెలిపారు.ఆయన వాదనలకు న్యాయమూర్తి బట్టు దేవానంద్ స్పందిస్తూ అసలు ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారుల గుర్తించే, అర్హతను నిర్ణయం నిర్ణయించే అధికారం వాలం టీర్లకు ఎక్కడి నుంచి వచ్చిందని ప్రశ్నించారు. ఇందుకు చట్టబద్ధత ఏమిటో కోర్టులో స్పష్టీకరించాలని కోరారు.

# మాతృభాషను విస్మరిస్తే చరిత్ర హీనులవుతాం:మండలి బుద్ధ ప్రసాద్

**విజయవాడ,ఫిబ్రవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** మాతృభాషను విస్మరిస్తే చరిత్ర హీనులవుతామని ఏపీ అధికార భాషా సంఘం పూర్వాధ్యక్షులు అన్నారు. నందిగామలో బళ్ళారి రాఘవా కళాసమితి అధ్యక్షులు బబ్బెళ్ళపాటి శ్రీగోపాలకృష్ణసాయి,రంగం ప్రజాసాంస్కృతిక సంస్థ సంయుక్త మాతృభాషా దినోత్సవం రాత్రి ఘనంగా నిర్వహించారు.తెలుగు ఆటపాట పేరిట నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండలి మాట్లాడుతే మాతృభాషను పరిరక్షించుకో వాల్సిన అవసరం ఉందన్నారు. అయ్యదేవర కాళేశ్వరరావు, మాడపాటి హనుమంతరావు, కొమర్రాజు లక్ష్మణరావు,రావూరి భరద్వజ వంటి సాహితీ మూర్తుల, స్వాతంత్రసమరయోధులకు జన్మస్థలం అన్నారు.వారిపేరటి స్థానిక ఎంఎల్‌సీ మొండితోక అరుణ్‌కుమార్ వారి విగ్రహాలను ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చిన విషయాన్ని ప్రస్తావిస్తూ ఇది చారిత్రకంశం అన్నారు. తెలుగు భాషాభ్యున్నతికి రాజకీయాలకతీతంగా భాషాభి మానులు పరిశ్రమించారు.శాసనమండలి సభ్యుడు మొండితోక అరుణ్‌కుమార్ మాట్లాడుతూ తెలుగు భాషావికాసానికి అన్ని విధాలు చర్యలు తీసుకుంటామన్నారు.భాషోద్యమకారులను వారి విగ్రహాలు ప్రతిష్టించి. కీలకరోడ్లకు వారి పేర్లు పెట్టి గౌరవిస్తా_మన్నారు. ఎపీసీ సభ్యులు,మాజీ మంత్రి డాక్టర్ తులసీరెడ్డి మాట్లాడుతూ మాతృభాషకుఅందరు ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. పాఠశాలల్లో తెలుగుకు ప్రాధాన్యత లేకుండా చేయడంసరికాదన్నారు.

# ఆకట్టుకుంటున్న 'దసరా' ప్రొఫైల్ పిక్చర్

నాచురల్ స్టార్ నాని ఇటీవల మేకోవర్‌కి అసలైన అర్ధం చెప్పారు.. ఒక నటుడు తాను పోషించే పాత్రలోయాప్ట్, రియల్‌గా కన్పించేలా తనను తాను మార్చుకోవాల్సిన అవసరం ఉందని అద్భుతంగా చూపించారు నాని.. తన తాజా పాన్‌ఇండియా మూవీ దసరా రోజువారీ కూలీగా తన పాత్ర కోసం అద్భుతమైన మేకోవర్ అయ్యారు. నాని ట్విట్టర్‌లో తన ప్రొఫైల్ చిత్రాన్ని



మార్చారు.. దసరాలోని ఈ ఫొటో అబ్బురపరచింది.. గజిబిజి జట్టు, గడ్డంతో రగ్గడ్ లుక్‌లో మీసాలు తిప్పుతూకన్పించారు. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో ఎస్ఎల్‌వి సినిమాస్‌బ్యానర్‌పై సుధాకర్‌చెరుకూరి నిర్మిస్తున్నారు. ఈసినిమాలో నాని మునుపెన్నడూ చూడని మాస్ క్యారెక్టర్‌లో కన్పించనున్నారు.. సంతోష్ నారాయణన్ సంగీతం అందించారు. ఈచిత్రంలో కీర్తి సురేష్ హీరోయిన్‌గా నటిస్తోంది. మొదటి రెండు పాటలు చార్ట్‌బస్టర్‌గా నిలిచాయి.. ఈసినిమా థియేట్రికల్ ట్రైలర్‌కు అద్భుత స్పందన వచ్చింది.. ఈచిత్రంపై భారీ అంచనాలునెలకొన్నాయి.. మార్చి 30న ఈచిత్రం ప్రేక్షకులముందుకు రాబోతోంది. త్వరలో దేశవ్యాప్తంగా ప్రమోషన్స్‌కు సన్నాహాలు చేస్తున్నారు.

# తెలుగు చిత్రపరిశ్రమ అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వ సహకారం: మంత్రి 'తలసాని'

తెలుగు చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ అన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని ప్రముఖ సాంస్కృతిక కళా సంస్థ ఆకృతి నిర్వహణలో, వెస్ట్ మారేడ్‌పల్లిలోని మంత్రి క్యాంపు కార్యాలంలో ప్రముఖ సినీ దర్శకుడు కె.విశ్వనాథ్ 93వ జయంతి సందర్భంగా సప్తపది చిత్ర కథానాయిక సబితను మంత్రి



శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందించారు. ఈసందర్భగా మంత్రి తలసాని మాట్లాడారు. కె.విశ్వనాథ్ తెలుగు చలనచిత్ర దశ దిశను మహోన్నత శిఖరాలకు చేర్చిన మహనీయుడు అని అన్నారు. ఎందరో కళాకారులు విశ్వనాథ్ చిత్రంలో ఒక్కసారైనా నటించాలని కలలు కంటారని, అలాగే ఒక్క చిత్రంలో నటించిన సప్తపది సబితకు ఆయనతోపనిచేసిన మధుర స్మృతులు ఎల్లకాలం గుర్తుండి పోతాయన్నారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన తెలంగాణ చలన చిత్ర అభివృద్ధి సంస్థ చైర్మన్ అనిల్ కూర్మాచలం మాట్లాడుతూ,స్వతహాగా మంచి నర్తకి అయిన సబిత సప్తపది చిత్రంలో తమ సహజ నటనను ప్రదర్శించారన్నారు.. శంకరాభరణం, సప్తపది, చిత్రాల తర్వాత సంప్రదాయ కళలైన నృత్యం, సంగీతాలను కళాకారులు తమ వృత్తిగా స్వీకరించి ముందుకు వెళ్తున్నారని అన్నారు. సభకు ఆకృతి సుధాకర్ స్వాగతం పలికారు.. కళాభిమానులు పలువురు పాల్గొన్నారు.

# హార్ట్ టచింగ్ సాంగ్‌గా 'నువ్వే కావాలి అమ్మ'

మానీస్ కుఆమర్ కల్ల సంగీత సారధ్యంలో సందీప్ సన్ను దర్శకత్వంలో సీనియర్ నటి ఆమని మానస్ తల్లీకొడుకులుగా చేసిన ఎమోషనల్ హార్ట్ టచింగ్‌సాంగ్ ..నువ్వేకావాలి అమ్మ'... ఈ పాటను జ్యోతి కున్నూరు నిర్మించారు. తల్లి, కొడుకులపై చిత్రీకరించిన ఈ బ్యూటిఫుల్ ఎమోషనల్ సాంగ్‌ను మా ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ శైలజ, సీనియర్ నటి ఆమని , పద్మిని నాగులపల్లి , ఈ సాంగ్ నిర్మాత జ్యోతి కున్నూరు కలిసి ఈ పాటను నివ్రితి వైబ్స్ యూట్యూబ్ ఛానల్ ద్వారా విడుదలచేశారు. వీరితోపాటు ఇంకా ఈ కార్యక్రమంలో మాదాల రవి, ఫిల్మ్‌ఛాంబర్



ప్రెసిడెంట్ బసిరెడ్డి, నిర్మాత బెక్కంవేణుగోపాల్, మ్యూజిక్ డైరెక్టర్స్ రఘు కుంచె, సుదీప్, కాసర్ల శ్యామ్ హీరోసుధాకర్, ఈసి మెంబర్ శ్రీనివాస్, కాసర్ల శ్యామ్, శ్రీని, ఇన్‌ఫ్రా శ్రీను, బిగ్‌బాస్ ఫేం హారిక, సింగర్ మధుప్రియ, హాస్యా ఖాన్ తదితరులు పాల్గొన్నారు. ఫిల్మ్ చాంబర్‌ప్రెసిడెంట్ బసిరెడ్డి మాట్లాడుతూ, నువ్వే కావాలి అమ్మ పాట.. నా హార్ట్‌కు టచ్ అవ్వటమే కాకుండా ఈ పాట వింటుంటే మా అమ్మ గుర్తుకు వచ్చిందన్నారు. గజిబిజి పాటలు వస్తున్న ఈ రోజుల్లో ప్రేక్షకులకు మంచి పాటలు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో నివృతి నుంచి నిర్మాత జ్యోతిగారు బిగ్‌రిస్క్ తీసుకుని ముందుకు వచ్చి అమ్మ మీ పాట చేయటం చాలా సంతోషంగా ఉందన్నారు. సందీప్ ఈ పాటను చక్కగా తెరకెక్కించాడని అన్నారు. ఈ పాట్ బిగ్ సక్సెస్‌కావాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. కార్యక్రమంలోప్రముఖ నిర్మాత బెక్కం వేణగోపాల్, నివృతి వైబ్స్ నిర్మాత జ్యోతి కున్నూరు, హీరో మానస్,సీనియర్ నటి ఆమని, దర్శకుడు సందీప్, లిరిసిస్ట్ రంజిత్ కుమార రిక్కీ, హీరోసుధాకర్, బిగ్‌బాస్ ఫేం హారిక తదితరులు మాట్లాడారు.



# ఆకట్టుకుంటున్న జంట ఫొటో

బాలీవుడ్ బ్యూటీ క్వీన్ కియారా అద్వానీ.. 'పగ్లి'మూవీతో బాలీవుడ్‌కు హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది.. ఆ తర్వాత సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ హీరోగా నటించిన ఎమ్మెస్ ధోని మూవీ భారీ సక్సెస్‌తో మంచి క్రేజ్ సంపాదించుకుంది. అయితే తెలుగులో సూపర్ స్టార్ మహేష్‌బాబు వరసన భరత్ అనేనేను మూవీతో మంచి సక్సెస్ అందుకుంది.. ప్రస్తుతం ఈ భామ రామ్‌చరణ్ తాజాగా చిత్రం ఆర్‌సి 15 (వర్కింగ్ టైటిల్)లో హీరోయిన్‌గా నటిస్తోంది.. ఇదిలా ఉండగా, కియారా ఇటీవల బాలీవుడ్ యంగ్ హీరో సిద్ధార్ధ మల్హోత్రాను ప్రేమించి వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే.. తాజాగా ఈ జంట ట్రెడిషినల్ దుస్తుల్లో దిగిన ఒక బ్యూటిఫుల్ పిక్‌ను అభిమానులుతో షేర్‌చేసుకున్నారు.

# పవర్‌స్టార్ గెస్ట్ అప్పిరెన్స్‌లో లేటెస్ట్ ప్రాజెక్టు

పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ తాజాగా పలుచిత్రాలు చేస్తున్నారు.. ఈ చిత్రాల్లో రీసెంట్‌గా అనౌన్స్ చేసిన సినిమాలు కాకుండా ఓక్విక్ ప్రాజెక్టు కూడ ఉంది.. అదే తమిళ సినిమా 'వినోదయ సీతం' రీమేక్ కాగా.. ఇందులో మెగా సుప్రీం హీరోసాయిధరమ్‌తేజ్ మెయిన్ లీడ్‌లో నటిస్తున్నారు. పవన్‌కల్యాణ్ ఓగెస్ట్ అప్పిరెన్స్‌లో కన్పించనున్నారు.. కొన్ని రోజుల నుంచి



ఈసినిమాకోసం పలు టాక్స్ విన్పిస్తున్నాయి. కాగా బుధవారం ఈసినిమాపై ఓ బిగ్ అప్‌డేట్ వచ్చింది.. ఈసినిమాను షురూచేస్తున్నట్టు మేకర్స్ ప్రకటించారు.. నటుడు, దర్శకుడు సముద్రఖనితో కలిసి పవన్ ,సాయి ధరమ్‌తేజ ఈ అనౌన్స్‌మెంట్‌లో పాల్గొన్నారు. అదేవిధంగా ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కూడ ఈసినిమాలో భాగం అయినట్టు కన్ఫర్మ్ అయ్యింది.. దీంతో పాటు ఈ అనౌన్స్‌మెంట్ కార్యక్రమంలో వపన్ నుంచి వచ్చిన స్టైలిష్ లుక్స్ మరింత ఆసక్తిని రేపుతున్నాయి.. ఈసినిమాపై తాజాగా సోషల్‌మీడియాలో మరింత ఎగ్జయిటింగ్ వాతావరణం సెట్టయి వైరల్‌అవుతోంది.




# యూత్, ఫ్యామిలీకి కనెక్ట్ అయ్యే 'మిస్టర్ కింగ్'

**ప్రముఖ దర్శకురాలు, గిన్నిస్‌బుక్ రికార్డు గ్రహీత దివంగత విజయనిర్మల మనుమడు శరత్‌కుమార్ హీరోగా, శశిధర్ చావలి దర్శకత్వంలో తెరకెక్కిన యూత్‌ఫుల్‌ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ మిస్టర్ కింగ్.. హన్విక క్రియేషన్ బ్యానర్ బిఎన్ రావు నిర్మించారు.. యశ్వికనిష్కల, ఊర్వీ సింగ్ హీరోయిన్లుగా నటించారు. మణివర్మ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రంలో పాటలు ఇప్పటికే సూపర్‌హిట్ అయ్యాయి.. అలాగే టీజర్‌కు ట్రెమెండస్ రెస్పాన్స్ వస్తోంది.. ఈనెల 24న మిస్టర్ కింగ్ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈనేపథ్యంలో దర్శకుడు శశిధర్ చావలి ఈచిత్రం విశేషాలను తెలిపారు.**

**మీ సినీ ప్రయాణం గురించి?**



నా ఇష్టం సినిమాతో సహాయ దర్శకుడిగా సినీ ప్రయాణం స్టార్ట్‌చేశాను.. అలాగే బాహుబలి పార్ట్1కి ఎడిటింగ్ డిపార్ట్‌మెంట్‌లోపనిచేశాను. తర్వాత విరించితో కలిసిమజ్ను సినిమాకు పనిచేశాను. తర్వాత సొంతగా ప్రయత్నాలు చేసిన మిస్టర్ కింగ్ చేశాను.. మధ్యలో కరోనా కారణంగా సినిమా మొదలు కావటానికి కొంత జాప్యం జరిగింది.. అయితే ఒక్కసారి మొదలైన తర్వాత ఎక్కడా ఆగలేదు.

**మిస్టర్ కింగ్ కథ గురించి చెప్పండి?**

మంచిక్యారెక్టర్ ఉన్న ఓ కుర్రాడి ప్రయాణం .ప్రేమకు సంబంధించిన కథ ఇది.. తనికి తప్పు చేయటం రాదు.. నమ్మిన దానిపై నిలబడతాడు.. తన ప్రేమ ఎలా ఉంటుంది.. తను పడే కష్టం ఎలా ఉంటుంది? చుట్టూ ఎలాంటి పరిస్థితులు ఉంటాయి? దీన్నిబేస చేసుకుని రాసిన కథ ఇది..

**ఇలాంటి పాత్ర నిజజీవితంలో మీకు ఎదురుపడిందా?**

ఇలాంటి పాత్రలని బయట చూడలేదు. కానీ టాగ్‌లైన్ రాయమని అడిగినపుడు, ఆకలి రాజ్యంలో కమల్‌హాసన్ క్యారెక్టర్ కానీ, అంత లౌడర్‌గా ఉండదు.. జాల్సాలో పవన్ గారి లాగా అన్నిటిని కూల్‌గా తీసుకునే క్యారెక్ట్ర్.. అలాగే డిడిఎల్జే లవ్‌స్టోరీలో ఇలాంటి క్యారెక్టర్ వుంటే ఎలా ఉంటుంది? ఇలా మిస్టర్ కింగ్ పాత్రను చెప్పొచ్చు.. అలాగే అతనికి ఒకప్రయాణం ఉంటుంది. ఏరోనాటికల్ లోకాలుష్య రహిత విమానాన్ని తయారుచేస్తాడు. అలాంటి గొప్పలక్షణాలు ఉన్న పాత్ర.. మంచి వ్యక్తిత్వం ఉన్న వాడు రాజు అదే ఈసినిమా టైటిల్ జస్టిఫికేషన్. సామాన్య ప్రేక్షకులు తనని తాను హీరోగా చూసుకునే పాత్ర ఇది.

**ప్రొడక్షన్ వాల్యూస్ రిచ్‌గా కన్పిస్తున్నాయి నిర్మాణం గురించి?**

నిర్మాత బిఎన్‌రావుగారికి కథ చాలా నచ్చింది..ఫాదర్ డాటర్ ఎమోషన్స కూడ ఉంటాయి.. క్లైమాక్స్ అందరినీ హత్తుకుంటుంది.. సినిమాకు అవసరమైన ప్రతిదీ ఎక్కడా రాజీపడకుండా సమకూర్చారు.. చిన్న సినిమానా పెద్దసినిమానా అని చూడలేదు.. ఒక మంచి సినిమా తీయాలనే ఆలోచనతో ఆ క్వాలిటీ కన్పించేలా బిఎన్‌రావుగారు ఎంతగానో హెల్ప్‌చేశారు.

**యశ్విక, ఊర్వీ పాత్ర ఎలా ఉంటుంది?**

ఊర్వీ పాత్ర ప్రాక్టికల్‌గా ఉంటుంది.యశ్విక సంప్రదాయ పాత్రలో తండ్రి చాటు బిడ్డలా ఉంటుంది. రెండు పాత్రలతో ప్రేక్షకులు కనెక్ట్ అవుతారు.

**టోటల్‌గా సినిమా గురించిచెప్పండి?**

ఈచిత్రం ఫ్యామిలీ, యూత్‌కు కనెక్ట్ అయ్యే సినిమా ఇది.. యూత్ సెకండ్ హాఫ్‌లో విజల్స్ వేసి చప్పట్లు కొట్టేసన్నివేశాలు ఉంటాయి. క్లైమాక్స్ సన్నివేశాలు ఉంటాయి.. క్లైమాక్స్ ఫ్యామిలీ ఆడియెన్స్‌ను ఆకట్టుకుంది.. వెన్నెల కిశోర్ కామెడీ హిలేరియస్‌గా ఉంటుంది.. ఇప్పటి వరకు వేసిన స్క్రీనింగ్స్ నుంచిఅద్భుతమైన స్పందన వచ్చింది..

**కొత్తప్రాజెక్టులు ఏమైనా?**

నాపై కె.విశ్వనాథ్‌గారు, మణిరత్నంగారు, త్రివిక్రమ్ గారి ప్రభావం ఉంది.. ఆ తరహాలోయూత్, మాస్ ఎలిమెంట్స్‌తోకొన్ని కథలు ఉన్నాయి. మిస్టర్ కింగ్ విడుదల తర్వాత కొత్తసినిమా గురించిచెబుతా.

# కొత్తగా డైరెక్షన్ చేయాలని వచ్చేవారికి ధైర్యాన్ని ఇవ్వాలనే తీశా: బన్నీ వాసు

మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ జీఏ2 పిక్చర్స్ బ్యానర్‌పై తెరకెక్కిన సినిమా వినరో భాగ్యము విష్ణు కథ.. సక్సెస్‌ఫుల్ ప్రొడ్యూసర్ బన్నీవాసు నిర్మాతగా తెరకెక్కిన ఈ మూవీ ఫిబ్రవరి 18న విడుదలైంది.. కిరణ్ అబ్బవరం హీరోగా, కశ్మీర పర్దేశి హీరోయిన్‌గా జీఏ2 పిక్చర్స్ బ్యానర్‌లో వచ్చిన ఈ చిత్రం సక్సెస్ అందుకుంది.. ఈసందర్భంగా యూనిట్ మీడియాతో మాట్లాడింది.నిర్మాత బన్నీవాసు మాట్లాడుతూ, నిర్మాతగా నేను ఈసినిమా పట్ల హ్యాపీగా ఉన్నానని అన్నారు.. నేను తీసిన అన్ని సినిమాల్లోకెల్లా త్వరగా బ్రేక్ ఈవెన్ అయ్యిందన్నారు. కొత్తవారి మీద చాలా ఎక్కువగా ఖర్చు పెట్టారా? అని అంతా అడుగుతున్నారని, అరవింద్‌గారి వద్ద ఉన్న క్రమశిక్షణ వల్లే ఖర్చు హద్దుల్లోనే ఉండగలిగిందన్నారు. అదే మా టీం



సక్సెస్ సీక్రెట్ అన్నారు. కిరణ్ అబ్బవరం ఎంతో సహకరించారని, కశ్మీర చాలా బిజీగా ఉన్నా కూడ మాకు ఎంతో టైం కేటాయించారన్నారు. నిర్మాత ఎస్‌కెఎన్ మాట్లాడుతూ, ఈసినిమాచాలా కొత్తగా ఉందన్నారు. ఓటిటిలో డబ్బింగ్ వెర్షన్ సినిమాలు వచ్చాయని, అద్భుతంగా ఉంది చూశారనా అని అనేవాళ్లకు ఈ సినిమాను వచ్చినపుడు బుక్ మై షోలో బుక్ చేసుకుని చూడండి అన్నారు. అన్ని రకాల ఎలిమెంట్స్ ఉన్నాయన్నారు. కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ, సక్సెస్‌మీట్‌లు పెట్టినపుడు ఏం మాట్లాడాలోఅర్థం కాదు అని సినిమా ఆడకపోతే నేను బయటకు కన్పించను ..ఆడియెన్స్ ఇచ్చే రిజల్ట్‌ను నేను గౌరవిస్తానను అన్నారు. ఇప్పటి వరకు నేను ఐదు సినిమాలు చేశానని, ఏ సినిమా గురించి కూడ ఇలా మీడియాకు వచ్చి మాట్లాడలేదన్నారు. ఇండస్ట్రీలోప్రముఖులందరూ వచ్చి చూసి సినిమాను మెచ్చుకుంటున్నారని అన్నారు. హీరోయిన్ కశ్మీర పర్దేశీ మాట్లాడుతూ, ఈసినిమాను ఇంత పెద్ద హిట్ చేసినందుకు ప్రేక్షకులకు థాంక్స్ అన్నారు. ఇలాంటి మంచి సినిమాలో అవకాశం ఇచ్చినందుకుమేకర్స్‌కు కృతజ్ఞతలు అని అన్నారు. కార్యక్రమంలో సంగీత దర్శకుడు చేతన్ భరద్వాజ్, దర్శకుడు మురళీ కిశోర్ అబ్బూరు తదితరులు మాట్లాడారు.

# అల్లరి నరేష్ 'ఉగ్రం' టీజర్ లాంచ్

అల్లరి నరేష్ హీరోగా విజయ్ కనకమేడల దర్శకత్వంలో రూపొందుతునన చిత్రం ఉగ్రం.. నాంది వంటి హిట్ తర్వాత ఈ ఇద్దరి కాంబినేషన్‌లో వస్తున్నరెండో చిత్రమిది. షైన్‌స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి, హరీష్ పెద్ది నిర్మిస్తున్నారు.. సమ్మర్‌లో సినిమాను విడుదల చేయటానికి సన్నాహాలుచేస్తున్నారు.. కాగా మేకర్స్ తాజాగా టీజర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ హీరో అక్కినేని నాగచైతన్య విచ్చేశారు.. ఈసందర్భంగా ఆయన టీజర్‌ను విడుదల చేశారు. నరేష్ ఇందులో పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా నటించారు. అడవిలో చట్టాన్ని ఉల్లంఘించేవారిని కొట్టటం, వంటి ఆసక్తికరమైన సన్నివేశాలతో టీజర్‌ప్రారంభమవుతుది.. ఒంటిమీద



యూనిఫామ్ ఉందనేగా ఈ పొగరు..ఈ రోజు నీదే.. నాకూ ఓ రోజు వస్తుంది అని విలన్ చెప్పగా, నాది కాని రోజు కూడ .నేను ఇలాగే నిలబడతా.. అర్థమైందా? అని నరేష్ బదులివ్వటం నరేష్ పాత్ర ఉగ్రంలో ఎంత ఫెరోషియస్‌గా ఉంటుందో తెలియజేస్తోంది. అనంతరం నాగచైతన్య మాట్లాడారు. ఉగ్రం టీజర్ చూసిన వెంటనే అదిరిపోయిందన్పించిందన్నారు. నరేష్‌గారిని చూసి స్టన్ అయ్యానని, నాంది తర్వాత నరేష్‌మళ్లీ అలాంటి ఇంటెన్స్ రోల్ చేయటం చాలా ఆనందంగా ఉందన్నారు. అల్లరితో మొదలుపెట్టి ఇవాళ ఉగ్రంతో వస్తున్నారని అన్నారు. ఇదొక అద్భుతమైన ప్రయాణం అని,నరేష్‌కు అభినందనలు అని పేర్కొన్నారు. అన్ని శాఖలు అద్భుతంగా పనిచేశాయన్నారు. టీం అందరికీ ఆల్‌దిబెస్ట్ అని పేర్కొన్నారు. నరేష్ మాట్లాడుతూ, చైతు నాకు ఇష్టమైన వ్యక్తి అన్నారు .ఆయన చేతులమీదుగా టీజర్‌విడుదల కావటం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో విజయ్ కనకమేడల, అబ్బూరి రవి, మిర్నా తదితరులు మాట్లాడారు.

# 'పులి మేక' ఎంటర్‌టైన్ చేస్తుంది

ఇండియాలోనే వన్‌ఆఫ్‌ది బెస్ట్ ఓటిటిల్లో ఒకటైన జీ5 తమ ఆడియెన్స్ కోసం తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ, మరాఠీ, గుజరాతీ, బెంగాలీ సహా ఇతర భాషల్లో అపరిమితమైన , కొత్తదైన వైవిధ్యమైన కంటెంట్‌ను అందిస్తోందనానరు. ఈ ఓటిటి లైబ్రరీలో ఫిబ్రవరి 24న మరో బెస్ట్ ఒరిజినల్ జాయిన్ కావటానికి సిద్ధమవుతోంది. పులి మేక ఈ ఒరిజినల్ కోసం జీ5 కోన ఫిల్మ్‌కార్పొరేషన్‌తోజాయిన్ అయ్యింది.. లావణ్య త్రిపాఠి, ఆది సాయికుమార్, సిరి హన్మంత్



ప్రధానపాత్రల్లో నటిస్తున్నారు. తాజాగా ఈ ఒరిజినల్ ట్రైలర్‌ను డైరెక్టర్ బాబీ, హీరో సిద్ధు జొన్నలగడ్డ రిలీజ్ చేశారు. ఈసందర్భంగా హైదరాబాద్‌లో మీడియాలో మాట్లాడారు. డైరెక్టర్ బాబీ మాట్లాడుతూ, కోన గారి గురించి కొత్తగా చెప్పాల్సిన పనిలేదన్నారు. ప్రతి ఎపిసోడ్‌ను రిచ్‌గా, ఎగ్జయిటింగ్‌గా డిజైన చేసుకుంటూ వచ్చారన్నారు.. కోనగారు ఈపాయింట్ అనుకున్నపుడు డైరెక్టర్ చక్రి పేరుని చెప్పాడని, తను ఒప్పుకుంటాడో లేదోనని అనుకున్నానని అన్నారు. కానీ తను దీన్నిమంచి విజన్‌తో అడాప్ట్ చేసుకుని తెరకెక్కించారని అన్నారు. జీ5 వారు అడిగినవన్నీ సమకూర్చారన్నారు. కోన, చక్రవర్తి గార్లు టీంకు కావాల్సింత ఫ్రీడమ్ ఇచ్చారన్నారు. ఈచిత్రం మంచి సక్సెస్ అందుకోవాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో సిద్ధు జొన్నలగడ్డ, రైటర్ నిర్మాత కోన వెంకట్, కిరణ్ ప్రభ, డైరెక్టర్ చక్రవర్తి, లావణ్యత్రిపాఠి, జీ5 ఒరిజినల్ కంటెంట్ హెడ్ సాయితేజ్, సిరి హన్మంత్, ముక్కు అవినాష్, రాజా చెంబోలు, మాణిక్యరెడ్డి, వాసు, మయాంక్, ధరణి, సాయిశ్రీనివాస్, ఎడిటర్ చోటాకె.ప్రసాద్ తదితరులు మాట్లాడారు.

# గర్భధారణ సమస్యలకు పరిష్కారం..



ఈ రోజుల్లో చాలా అంకుర సంస్థలు వివిధ సమస్యలకు పరిష్కారంగా పుట్టుకొస్తున్నాయి. ఒడిశాకు చెందిన సుమోన కర్జీ మిశ్రా కూడా గర్భధారణ సమయంలో తనకెదురైన సమస్యకు పరిష్కారం కనుక్కోవడం కోసం ఓ అంకుర సంస్థను నెలకొల్పారు. ఆమె గర్భం ధరించిన 25 వారాల వరకు సాధారణంగానే ఉన్నా మూడు రోజుల్లోనే పరిస్థితులు మారాయి నెలలు నిండక ముందే బిడ్డకు జన్మనిచ్చారు. ఆపసికందు దాదాపు 45 రోజుల పాటు ఎన్ఐసియూలో ఉంది. ఆ సమయంలో తల్లీబిడ్డలిద్దరూ నరకయాతన అనుభవించారు. కానీ దేవుడి దయవల్ల ప్రాణాలతో బయటపడిన ఆమె ప్రెగ్నెన్సీలో వచ్చే ప్రీఎక్లాంప్సియానే తన పరిస్థితికి కారణమని గుర్తించారు. ఈ సమస్యకు పరిష్కారంగా 'ప్రాంతేయి' అనే అంకుర సంస్థను నెలకొల్పి ప్రీఎరాక్లాంప్సియాతో పాటు వివిధ ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించే వివిధ వైద్య పరికరాలను తయారు చేస్తున్నారు. ఈ క్రమంలో 2022కి గాను కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన నేషనల్ స్టార్టప్ అవార్డ్స్'లో ఆమె సంస్థ స్థానం సంపాదించుకుంది.

**మూడు రోజులు నరకయాతన...!** ఒడిశాకు చెందిన సుమోన కర్జీ మిశ్రా మైక్రో బయాలజీలో గ్రాడ్యుయేషన్, మాస్టర్స్ చేశారు. ఆ తర్వాత ఆర్ఎన్ఎ వైరస్‌లపై పిహెచ్‌డి చేసి డాక్టరేట్ పొందారు. ఆ తర్వాత నుంచి వివిధ రకాల వైరస్‌లు, అవి మానవ రోగనిరోధక శక్తిపై ఎలాంటి ప్రభావం చూపిస్తాయి. వంటి వివరాలపై అధ్యయనం చేశారు. ఆమె సార్స్ వైరస్‌పై కూడా పలు పరిశోధనలు చేశారు. వాటికి సంబంధించిన పత్రాలు అంతర్జాతీయజర్నల్స్ లో ప్రచురితమయ్యాయి. మిశ్రా తన పిహెచ్‌డి క్లాస్‌మేట్‌ను పెళ్లి చేసుకున్నారు. ఈ క్రమంలో గర్భం దాల్చారు. అప్పటి వరకు ఆమె వృత్తిగత, వ్యక్తిగత జీవితం సాఫీగా సాగుతోన్న సమయంలో అనుకోని ప్రమాదం ఎదురైంది. గర్భం ధరించిన ఏడు నెలల వరకు ఆరోగ్యంగా ఉన్న ఆమె ఒకరోజు విపరీతమైన తలనొప్పి, శరీరమంతా వాపు లక్షణాలతో ఇబ్బంది పడ్డారు. దాంతో వెంటనే హాస్పిటల్‌కు వెళ్లడంతో డాక్టర్లు బిపి ఎక్కువగా ఉందని, యూరిన్‌లో ప్రొటీన్లు అధికంగా ఉన్నాయని చెప్పారు. ఆ తర్వాత మూడు రోజులు నరకయాతన అనుభవించిన మిశ్రాకు సిజేరియన్ చేసిపాపను బయటకు తీశారు. పాప పుట్టినప్పుడు కేవలం 960 గ్రాములు మాత్రమే ఉంది. దాంతో 45 రోజుల పాటు ఎన్ఐసియులో ఉంచాల్సి వచ్చింది. అలా తల్లీబిడ్డలిద్దరూ మృత్యువుతో పోరాడి విజయం సాధించారు. అయితే వృత్తిరీత్యా మైక్రోబయాలజిస్ట్ అయిన మిశ్రా ప్రెగ్నెన్సీ సమయంలో వచ్చే ప్రీఎక్లాంప్సియానే తన పరిస్థితికి కారణమని తెలుసుకున్నారు మనదేశంలో ప్రతి ఏటా చాలామంది గర్భిణులు ఈ సమస్యను ఎదుర్కొంటున్నారని తెలుసుకున్నారు. దాంతో ఇందుకు ఒక పరిష్కారం కనుగొనాలని భావించారు.

**'ప్రాంతేయి'తో పరికరాలు...** మిశ్రా తన ఆలోచనను ఆచరణలో పెట్టడం కోసం 'ప్రాంతేయి' అనే అంకుర సంస్థను 2015లో నెలకొల్పారు. దీని ద్వారా గర్భిణులకు ఎదురయ్యే ప్రీఎక్లాంప్సియా వంటి సమస్యలను ముందుగానే గుర్తించే పరికరాన్ని రూపొందించాలనుకున్నారు. ఇందుకోసం ఎంతో మంది మహిళలు, గైనకాలజిస్టులను సంప్రదించి సంబంధిత వివరాలను సేకరించారు. అలాగే ఆన్‌లైన్‌లో కూడా శోధించారు. ఈ క్రమంలో యూరిన్‌లో ప్రొటీన్లు పెరగడం వల్ల ప్రీఎక్లాంప్సియా సమస్య వస్తుందని గుర్తించారు. అయితే ఈ సమస్యను ముందుగానే గుర్తించడానికి ప్రో ఫూలో-యు అనే పరికరాన్ని అభివృద్ధి చేసి తన లక్ష్యాన్ని చేరుకున్నారు. ఈ పరికరం ద్వారా కేవలం ప్రీఎక్లాంప్సియాని మాత్రమే కాకుండా కిడ్నీకి సంబంధించిన పలు సమస్యలను సైతం ప్రారంభ దశలోనే గుర్తించవచ్చు. తద్వారా తగిన నివారణ చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది.

**కొవిడ్‌కు సంబంధించి...** మిశ్రా 'ప్రాంతేయి' ద్వారా కేవలం ఫ్యూఫూల్ యు మాత్రమే కాకుండా నానోసెన్సార్లను ఉపయోగించి ఐరా, ఐరా సెన్స్ అనే పరికరాలను కూడా అభివృద్ధి చేశారు. వీటి ద్వారా పలు ఆరోగ్య సమస్యలను గుర్తించవచ్చు. ఇవే కాకుండా కరోనా సమయంలో వైరస్‌ను గుర్తించేందుకు ఎంబార్గో అనే కిట్‌ను కూడా రూపొందించారు. అంతేకాకుండా ఈ పరికరాలకు పేటెంట్ హక్కులను కూడా పొందారు. ఈ క్రమంలో తన ఆలోచనలకు మద్దతునిచ్చి ఈ పరికరాలను రూపొందించడానికి పలు సంస్థలు ఫండింగ్ చేశాయని అంటున్నా మిశ్రా. అయితే అప్పటివరకు ఒక విద్యావేత్తగా రాణించాలనుకున్న తనకు జీవితంలో ఎదురైన కొన్ని అనుభవాలు తన లక్ష్యాన్ని, ఆలోచనను మార్చేశాయని, ఆంత్రప్రెన్యూర్‌గా ఎదగడానికి దోహదం చేశాయని చెబుతారు మిశ్రా. ఈ క్రమంలో ఆమె పలు అవార్డులు కూడా సొంతం చేసుకున్నారు. ❑

# టీనేజీలో విలువలు నేర్పాలి..



**పిల్లలకు 14 ఏళ్లు వచ్చేసరికి స్వతంత్ర భావాలు వస్తాయి. స్వేచ్ఛగా ఆలోచించాలనుకుంటారు. అలాగని వాళ్లను తమ ఇష్టానికి వదిలేస్తే భవిష్యత్తు పాడయ్యే అవకాశం ఉంది. ఈ వయసులో పిల్లలు తప్పుదారి పట్టడానికి ఆస్కారం ఎక్కువ. అందుకే టీనేజ్‌లో వాళ్లనో కంట కనిపెడుతూ జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు నిపుణులు..**

**స్మార్ట్‌ఫోన్‌లతో....** ఈ కాలంలో చదువుకోవాలన్నా, కొత్త విషయాలు నేర్చుకోవాలన్నా స్మార్ట్‌ఫోన్ చాలా అవసరం. కానీ దానితో ఎన్ని ఉపయోగాలు ఉంటాయో అన్ని అనర్థాలూ ఉన్నాయి. అందువల్ల ఫోన్ ఏ ఉద్దేశంతో ఇచ్చాం, వాళ్లేం చేస్తున్నారన్నది గమనించాలి. పిల్లలు ఒంటరిగా కూర్చుని ఫోను చూస్తుంటే వారి మనోభావాలు, ప్రవర్తన ఎలా ఉందో కనిపెడుతుండాలి. ఈ వయసులో తాము ఎలాంటివారితో స్నేహం చేయాలో స్పష్టత ఉండదు. కనుక మంచి పిల్లలతోనే సన్నిహితంగా ఉండాలని, లేదంటే అవతలివారి అవలక్షణాలు అలవాటవుతాయని దగ్గర కూర్చోబెట్టుకుని లాలనగా వివరించాలి.

**తేడాలొద్దు..** అమ్మాయిలైతే ఈ పని చెప్పాలి, ఇవి అబ్బాయిలకు చెప్ప కూడదు అనే భావన రానీయొద్దు. ఇద్దరినీ సమానంగా చూడండి. అమ్మాయిలు బయటకి వెళ్లినప్పుడు ఎంత జాగ్రత్తగా ఉండాలో పరిస్థితులకు తగ్గట్టు ఎలా నడుచుకోవాలో చెప్పండి. అలాగే మగపిల్లలకు అమ్మాయిలతో గౌరవంగా ఎలా మెలగాలో నేర్పించండి. ఆడ, మగ తేడా చూపించక పోవడమే కాదు, ఇద్దరికీ విలువలు నేర్పించండి.

**స్వేచ్ఛగా..** పిల్లలకు స్వేచ్ఛనిస్తూనే హద్దుల్లో పెట్టాలి. అడిగిన ప్రతిదీ కొనివ్వకూడదు. ముందు దాని అవసరం ఉందో లేదో వారితో చర్చించండి. స్నేహితులతో కలిసి ట్రిప్‌లు.పార్టీలకి వెళ్తామంటే వెంటనే సరే అనేయకండి. వారు ఎక్కడికి ప్లాన్ చేశారు. ఎవరెవరు వెళ్తున్నారు. వారి స్నేహితులతో మాట్లాడి చూడండి. అంతా సురక్షితమే అనిపించినప్పుడు మాత్రమే పంపించండి.

**వారితో మాట్లాడండి...** మీ పిల్లల ప్రవర్తన ఎలా ఉందో, ఎలా చదువుతున్నారో వారి క్లాస్‌టీచర్‌తో తరచూ మాట్లాడి తెలుసుకోండి. తోటి విద్యార్థులతో వారి ప్రవర్తన ఎలా ఉందనేది కనిపెట్టడం కూడా చాలా ముఖ్యం. అలాగే పిల్లలతో మనసు విప్పి మాట్లాడండి. దిగులుగా ఉన్నప్పుడు వారికేమైనా సమస్యలు ఉన్నాయేమో అడగండి. ఖాళీ లేదు అనుకోకుండా వారికోసం తప్పకుండా సమయం కేటాయించండి. వారు చేసిన ఏ తప్పు గురించైనా వారితో వాదించకుండా నెమ్మదిగా మాట్లాడి పరిష్కరించండి. దండించడం వలన ఉపయోగమేమీ లేదని గుర్తుంచుకోవాలి. ❑

# పూల డిజైన్ల జీన్స్

నీలిరంగు జీన్స్‌ని చూసిచూసి బోర్‌కొట్టిందా? వాటిలో కాస్త భిన్నత్వాన్ని కోరుకుంటున్నారా? అయితే ఈ పెద్ద పెద్ద పూల డిజైన్లున్న ఈ జీన్స్‌ని ఓసారి చూసేయండి. టాప్ కన్నా జీన్స్ అదిరిపోయింది అని స్నేహితురాళ్లు అనకపోతే చూడండి.











# బీట్‌రూట్‌తో ముడతలు మాయం!

చర్మం కళ తప్పడం.. ముడతలు, మొటిమలు.. కళ్ల కింద నల్ల వలయాలు, ముడతలు,, ఇలా ఒక్కొక్కరిదీ ఒక్కో సమస్య! అన్నింటికీ బీట్‌రూట్‌తో చెక్ పెట్టేయొచ్చు అంటున్నారు నిపుణులు.

- క్యారెట్, బీట్‌రూట్ సమపాళ్లలో తీసుకోవాలి. వాటిని మిక్సీ పట్టి, ఐస్‌ట్రేలో పెట్టి ఫ్రీజ్ చేయండి. ఒక క్యూబ్‌తో రోజూ ఉదయాన్నే 5-10 నిమిషాలు ముఖంపై రుద్ది, గోరువెచ్చని నీటితో కడిగేయాలి ఆపై మాయిశ్చరైజర్ రాస్తే సరి.
- పావుకప్పు బీట్‌రూట్ తురుముకి రెండు స్పూన్ల పెరుగు, కొన్ని చుక్కల బాదం నూనె కలిపి ముఖం,మెడకు పట్టించి కొద్దిసేపు మర్దనా చేయాలి. పావుగంట వదిలేసి, కడిగేసేయాలి.
- ఒక టేబుల్ స్పూను బీట్‌రూట్ రసానికి మూడు స్పూన్ల పెరుగు కలిపి ముఖానికి పూతలా వేయాలి పావుగంట అలాగే ఉంచి, ఆపై గోరువెచ్చని నీటితో కడిగేయాలి.

**లాభాలేంటి...**

- కొలాజెన్ ఉత్పత్తికి బీట్‌రూట్ సాయపడుతుంది. దీనిలోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు చర్మ సమస్యలను దూరం చేస్తుంది.
- దీనిలోని పొటాషియం, ఐరన్, మాంగనీస్, ఫోలేట్, బి,సి విటమిన్లు చర్మానికి కావాల్సిన పోషణతోపాటు తేమనీ అందిస్తాయి. కళ్లకింది వలయాలను అరికడతాయి.



- బీట్‌రూట్‌లోని లైకోపిన్ చర్మంలోని సాగేగుణాన్ని మెరుగుపరుస్తుంది. ముడతలు, గీతలు రాకుండా చూస్తుంది. ❑

**చెలి చిట్కా**



రాగి, ఇత్తడి పాత్రలను ఉప్పులో ముంచిన నిమ్మ చెక్కతో రుద్ది ఆ తర్వాత మామూలుగా కడిగితే మెరుస్తాయి.

# దహీ తడ్కా



**కావలసినవి :** పెరుగు-మూడు కప్పులు, ఉల్లిపాయలు- రెండు, టొమాటో-ఒకటి, అల్లంవెల్లుల్లి పేస్టు-రెండు టీస్పూన్లు, ఆవాలు-ఒక టీస్పూన్, కారం ఒక టీస్పూన్, పసుపు - అర టీస్పూన్, కరివేపాకు-కొద్దిగా, కొత్తిమీర-కొద్దిగా, పచ్చిమిర్చి-రెండు, ధనియాలు- ఒక టీస్పూన్, మిరియాలు-ఒక టీస్పూన్, ఎండుమిర్చి- రెండు, ఉప్పు-తగినంత, పుదీనా పొడి-కొద్దిగా.

**తయారీ :** పెరుగులో సన్నని క్లాత్‌తో వడబోసి పక్కన పెట్టుకోవాలి.

- పసుపు, ఉప్పు, కారం, గరంమసాల, పుదీనాపౌడర్ వేసి నిమిషం పాటు వేగనివ్వాలి.
- తరువాత ఉల్లిపాయలు, టొమాటో, పచ్చిమిర్చి వేయాలి. -మసాల చిక్కగా అయ్యే వరకు వేగించాలి.
- చివరగా పెరుగు వేసి కలుపుకోవాలి.
- ఎండుమిర్చిని దంచి చల్లాలి. కరివేపాకు కొత్తిమీరతో గార్నిష్ చేసి, అన్నం లేదా చపాతీతో తింటే రుచిగా ఉంటుంది. ❑

# అవగాహనతో కాదు అర్హతతో కౌన్సెలింగ్



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు

**ప్రశ్న:** నేనొక వర్కింగ్ ఉమెన్ హాస్టల్ నిర్వహిస్తున్నాను. పాతికేళ్ళ వయసు నుంచి అరవై ఏళ్ళ వయసుగల మహిళలు పలువురు మా హాస్టల్లో ఉన్నారు. వీరిలో కొందరు వయసుతో పనిలేకుండా నిరుత్సాహం, నీరసం, ప్రతికూల భావాలతో సతమతమవుతున్నారు. కొందరికి మంచి జీతం వస్తున్నటికీ జీవితంపట్ల విరక్తి ప్రదర్శిస్తుంటారు. వారిముఖంలో చిరునవ్వు వెదికినా కనిపించదు. కొందరు తమంతకు తమ జీవితాన్ని పాడు చేసుకుని బాధలు మోస్తూ బ్రతుకు సాగిస్తున్నారు. నేను నర్సింగ్ చదివి కొన్నాళ్లు ప్రైవేటు ఆసుపత్రిలో పనిచేశాను. నాకున్న అనుభవంతో ఎవరికైె ఒంట్లో నలతగా ఉంటే గమనించి సలహాలు ఇస్తుంటాను. ఏ డాక్టరును కలవాలి, మందులు ఎలా వాడాలి అన్నది చెబుతుంటాను. అవసరమైన వారికి ఇంజక్షన్ కూడా వేస్తుంటాను. సీజనల్‌లో వచ్చే జ్వరాలు, దగ్గు, జలుబు ఇతర వైరల్ జబ్బులకు మంచి సలహాలు ఇస్తుంటాను. అయితే మానసికంగా బాధపడుతున్న వారిని గుర్తించి సరైన సలహాలు ఇవ్వలేక పోతున్నాను. ఎవరితో మాట్లాడినా వారి వ్యక్తిత్వం, ప్రవర్తన మనకు కొంతమేరకు అర్థం అవుతుంది. అయితే మానసిక సమస్యలను అర్థం చేసుకోవడం కష్టంగా ఉంది. మానసిక సమస్యలను అర్థం చేసుకోవాలంటే సైకాలజి లేదా సైకియాట్రి చదవాల్సిoచేనా? మంచి పుస్తకాలు చదివితే ప్రాథమిక జ్ఞానం వస్తుందా అన్న విషయాలు తెలుపగలరు.

- ఒక సోదరి, అనంతపురం



**జవాబు:** అమ్మా, మన సమాజంలో ఒక నానుడి ఉంది. ప్రతివ్యక్తి పావు శాతం డాక్టర్ అని. అలాగే కొత్త డాక్టర్ కంటే పాత రోగిమేలని అంటారు. అంటే దీని అర్థం ప్రతి వ్యక్తికి అన్ని అంశాలపై అంతో ఇంతో అవగాహన ఉంటుంది అని చెప్పవచ్చు. ఒళ్ళు వెచ్చగా ఉంటే జ్వరం వచ్చిందని ఎవరైనా చెప్పవచ్చు. అయితే ఆ జ్వరానికి కారణం, ఆ జ్వరం రకం, చికిత్స డాక్టర్లు మాత్రమే చెప్పగలరు. ఒక్కొసారి కొన్ని పరీక్షలు చేస్తే తప్ప ఖచ్చితంగా చెప్పలేరు. అలాగే మానసిక సమస్యను సులభంగా గుర్తించవచ్చు. ఒక వ్యక్తి ప్రవర్తనలో వచ్చే మార్పులు, మాటతీరు, వ్యవహారశైలిని గమనిస్తే వారు ఏదో మానసిక సమస్యతో బాధపడుతున్నట్టు అర్థం చేసుకోవచ్చు. అంటే ఎప్పుడో ఒకసారి ప్రదర్శించే తీరును చూసి మానసిక సమస్య అని చెప్పడానికి వీలులేదు. కనీసం ఒకటి, రెండు వారాలు గమనించి తరువాత నిర్ణయించుకోవాలి. ఉదాహరణకు ఏదో ఒక రోజు నిద్రపట్టకపోతేనో, ఎదో ఒక సంఘటన వల్ల దుఃఖిస్తేనో లేదా కోపం, ఆవేశం ప్రదర్శిస్తేనో వారిని మానసిక సమస్యలు ఆవహించాయని చెప్పలేం. తరచు సమస్యలు ఎదురవుతుంటే మాత్రంవారి మనసును ఏదో సమస్య బాధిస్తోందని భావించాలి. మానసిక రుగ్మతలను అర్థం చేసుకోవడానికి కొన్ని ప్రాథమిక సూత్రాను తెలుసుకోవాలి. దీనికోసం సాధారణ మానసిక శాస్త్రం (జనరల్ సైకాలజి) అసాధారణ మానసిక శాస్త్రం (అబ్ నార్మల్ సైకాలజీ) లాంటి చదివితే చాలు. అలాగే పత్రికల్లో వచ్చే వ్యాసాలు ప్రముఖుల వీడియోలు చదవడం మంచిది. అయితే ఇవి చదివేసి, లేదా వినేసి ప్రవీణులు కావడం అసాధ్యం. యూనివర్శిటీల్లో, మెడికల్ కాలేజీల్లో చదివి అనుభవం గడించిన వారు మాత్రమే కౌన్సెలింగ్, చికిత్స చేయడానికి అర్హులు. అవగాహన ఉన్నంత మాత్రాన పరిపూర్ణత రాదు. అయితే జ్ఞానం, అవగాహన పెంచుకుంటే ఎవరిని కలవాలి? ఎలాంటి చికిత్సలు మంచిది అన్న సలహాలు ఇవ్వడానికి పనికి వస్తాం. చాల సందర్భాలలో మిడిమిడి జ్ఞానంతో ఇచ్చే సలహాలు వికటించే ప్రమాదం ఉంది. సాధారణంగా మానసికంగా ఆరోగ్యంగా ఉన్నవారు సానుకూల దృక్పథం, ఆలోచనలు కలిగి ఉంటారు. శరీరం చురుగ్గా మనసు ఉల్లాసంగా ఉంటుంది. ఆకలి, నిద్ర సక్రమంగా ఉంటుంది. కృతజ్ఞత, క్షమాగుణం కలిగి ఉంటారు. నలుగురిలో కలిసి పోవడం, సంతోషంగా గడపడంలో ఇబ్బంది పడరు. బాధ, కోపం, ఆవేశం కలిగినపుడు నియంత్రణ పాటిస్తారు. మానసిక సమస్యలతో బాధపడేవారి ప్రవర్తనలో మార్పు కనిపిస్తుంది. 2019లో ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రచురించిన ఒక కథనంలో ప్రతి ఎనిమిది మందిలో ఒకరు మానసిక రుగ్మతతో బాధపడుతున్నట్టు వెల్లడించింది. అయితే తీవ్రమైన రుగ్మతలతో బాధపడుతున్నవారు మాత్రం ఐదు శాతం కంటే తక్కువ ఉన్నారని నిపుణులు భావిస్తున్నారు. కాబట్టి మనమధ్య ఉన్నవారిలో మానసిక సమస్యలతో ఉన్న వారిని వెంటనే గుర్తించలేం. కొన్ని సమస్యలు చూసినపుడు వారి స్వభావం, వ్యక్తిత్వం, ప్రవర్తన అంతే అనుకుని వదిలి వేస్తాం. అలా కాకుండా కొంత పరిశీలిస్తే వారి సమస్య అర్థమవుతుంది. ఉదాహరణకు ఎవరైనా కొంచెం ఎక్కువ సేపు అన్నం తిన్నా, స్నానం, పూజలు చేసినా పట్టించుకోవడం అనవసరం. అలా కాకుండా గంట, అర్ధగంట చేస్తుంటే మాత్రం అబ్సెసివ్ కంపల్సివ్ డిజార్డర్ (ఒసిడి)గా గుర్తించి కౌన్సెలింగ్ లేదా చికిత్స చేయించాలి. అలాగే నిద్ర, ఆహారం, వ్యవహారా లలో అతిగా ప్రవర్తిస్తుంటే సమస్యగానే గుర్తించాలి. అలాగే వారి శరీరంలో వచ్చే మార్పులను బట్టి గుర్తించవచ్చు. ఒత్తిడి, ఆందోళన, భయం ఉన్నప్పుడు గుండె వేగంగా కొట్టుకుంటుంది. చెమట ఎక్కువగా పడుతుంది. నోరు తడారిపోతుంది. శ్వాస లోపం ఏర్పడుతుంది. అలాగే డిప్రెషన్ ఉన్నప్పుడు ఒంటరిగా ఉండటం, వేదాంతం మాట్లాడటం, ఆత్మాహత్య భావాలు కలిగి ఉండడం, అలాగే భయాలు, భ్రాంతులు, విపరీత ధోరణి, హింసాత్మక చర్యలు తదితరాలను మానసిక సమస్యలుగా గుర్తించి, సైకాలజిస్టు లేదా సైకియాట్రిస్టుకు చూపడం మంచిది. ❑

వ్యథ

# గంగ పాదాల చెంత



అది ఏ సంవత్సరమో తెలియదు గాని సామాన్యంగా ఫిబ్రవరి నెల చివరలో వచ్చే మహా శివరాత్రికి షిరిడీకి మూడు మైళ్ల దూరంలో ఉన్న సంగం వద్ద గంగా స్నానం చేయాలని సంకల్పించుకున్న దాసగణును సాయి అనుమతించలేదు. 'గంగ ఇక్కడే నా పాదాల చెంత ఉంది. వెళ్లకు! అన్నాడు సాయి. సాయిబాబా నారాయణుడని, ఆయన పాదముల చెంత గంగ ప్రవహిస్తుందని దాసగణుకు తెలుసు. అయితే గంగా స్నానంవల్ల కలిగే అనుభూతి కావాలనుకున్నాడు దాసగణు. అతని మనస్తత్వం ఎరిగిన సాయి తన పాదాల చెంతకు రమ్మని పిలిచి చేయి పట్టమన్నారు. సాయిబాబా రెండు పాదాల నుండి సన్నటి ధార దాసగణు చేతిలోనికి ప్రవహించింది. చేతులు నిండాయి. మనసు ఉప్పొంగింది.

'గంగా యమున సాయి గోళ్లనుండి పొగె
పొగె దాసగణుని పెదవి నుండి రాగ తాళ యుక్త రమనీయ గీతమై పొంగిపొరల భక్తి అంటారు శ్రీ పోరూరి వెంకట నారాయణగారు నీ పదము దాకి గంగ పునీతమయ్యే నీ పదాబ్జమె ముక్తికి నిలయమయ్యే అని వ్రాశారు శ్రీమతి స్వర్ణ లక్ష్మీకాంతమ్మగారు శ్రీ సాయిబాబా పవిత్ర చరణాలను వదిలి గంగ లేదా గోదావరి యాత్ర చేయనవసం లేదు. భక్తి భావంతో మహనీయుల స్తోత్రం, సాయి మధుర చరిత్రను వింటే చాలును అంటారు హేమాడ్‌పంత్ గారు. శ్రీవిస్సాప్రగడ సోమరాజు గారు ఆ స్తోత్రమే కాదు, ఆ దృశ్యం కూడా ఫలదమే అంటారు. ఇలా చేసిన పాపము గంగలో కలప దలచిన జనులు నీ దరినే బోటన వ్రేలిలో పావన గంగను కని తరియించే ఆ దృశ్యం తలచిన కొలది చమురును దేహం సర్వం సాయి నీ శక్తి జయ జయహే సకలాగమ సన్నుత సద్గురునాథా సాయీశా! సాయి కరుణను దోచుకున్నది దాసగణు మాత్రమేనా? నీ లీలలు పాడినందుకు దాసగణుకేమిచ్చినావో మాకు కూడ అట్టి ఫలితము నీయవయ్యా సాయిదేవా! అంటారు మోపర్తి గోపాలరావు గారు. ఎందుకంటే అందరూ దాసగణులుగా ఆడి పాడ లేరు కదా స్మరణకు మహా శివరాత్రియే కానక్కరలేదు. ప్రతి క్షణము పవిత్రమే సాయి చరణస్మరణ.

- యం.పి.సాయినాథ్

ఆధ్యాత్మికం

# ఐసిసి ర్యాంకింగ్స్‌లో జడేజా టాప్

## టెస్టు ర్యాంకిగ్స్‌లో భారత్ క్రికెటర్లదే హవా



**ముంబయి:** ఐసిసి టెస్టు ర్యాంకింగ్స్‌లో భారత క్రికెటర్లు దుమ్మురేపారు. ఆస్ట్రేలియాతోప్రస్తుతం జరుగుతున్న బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో సత్తా చాటుతున్న రవీంద్రజడేజా రవిచంద్రన్ అశ్విన్ ఐసిసి ర్యాంకింగ్స్‌లో పైపైకి పాకారు. అంతర్జాతీయ క్రికెట్‌మండలి బుధవారం విడుదలచేసిన టెస్టు ర్యాంకింగ్స్‌లో ఆల్‌రౌండర్ల జాబితాలో రవీంద్రజడేజా 460 పాయింట్లతో టాప్‌లో నిలిచాడు. అశ్విన్ 376 పాయింట్లతో రెండోస్థానంలో నిలిచాడు. మరో ఆల్‌రౌండర్ అక్షర్‌పటేల్‌కూడా 283 పాయింట్లతోఐదోస్థానంలో నిలిచాడు. బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో ఆస్ట్రేలియా బ్యాటర్ మార్కస్ లబుషేన్ 912 పాయింట్లతో టాప్‌లో ఉంటే ఆతని తర్వాత స్టీవ్‌స్మిత్ 875 పాయింట్లతో సెకండ్‌ప్లేస్‌లో ఉన్నాడు. యాక్సిడెంట్ కారణంగా కొన్నిరోజులుగా భారత జట్టుకి దూరంగా ఉంటున్న రిషబ్‌పంత్ 781 పాయింట్లతో ఆరోస్థానంలో ఉఆన్నడు. అలాగే కెప్టెన్ రోహిత్‌శర్మ ఇటీవల నాగ్‌పూర్‌టెస్టులో శతకం సాధించడంద్వారా 777 పాయింట్లతో ఏడోస్థానంలో నిలిచాడు. ఇక విరాట్‌కోహ్లి 665 పాయింట్లతో 16వ స్థానంలో ఉన్నాడు. ఇక బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో ఆస్ట్రేలియా ఫాస్ట్‌బౌలర్ జేమ్స్ ఆండర్సన్ 866 పాయింట్లతో టాప్‌లో నిలవగా 864 పాయింట్లతోఅశ్విన్‌రెండోస్థానానికి ఎగబాకాడు. దాంతో పాట్ కమిన్స్ 858 పాయింట్లతోమూడోస్థానంలోకి వచ్చాడు. గాయంతో ఐదునెలలుగా ఆటకు దూరంగా ఉన్న జస్‌ప్రీత్‌బుమ్రా 795 పాయింట్లతో ఐదోస్థానంలో నిలిచాడు. అలాగే జడేజా కూడా తొమ్మిదోస్థానంలో బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో ఉన్నాడు. ఆస్ట్రేలియాతో ఢిల్లీ వేదికగా గత ఆదివారంముగిసిన రెండో టెస్టులో రెండు ఇన్నింగ్స్‌లోకలిపి పది వికెట్లు తీసిన జడేజా 2019 తర్వాత తొలిసారి బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో టాప్10లో చోటుదక్కించుకున్నాడు. భారత్ ఆస్ట్రేలియా మధ్య ఇండోర్ వేదికగా మార్చి ఒకటినుంచి మూడో టెస్టుప్రారంభం కానుంది. ఈమ్యాచ్‌లో అశ్విన్ సత్తాచాటితే ఆతను బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో టాప్‌లోకి దూసుకెళ్లే అవకావం ఉంది. జేమ్స్ ఆండర్సన్ అశ్విన్‌మధ్య పాయింట్ల వ్యత్సాయం కేవలం రెండే.

# సెమీస్‌కు చేరిన భారత ఉమన్ టి20 టీమ్!



**జోహాన్స్‌బర్గ్:** ఎనిమిదవ మహిళల టీ20 ప్రపంచకప్ చివరదశకు చేరింది. గ్రూప్‌వన్‌నుంచి ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, గ్రూప్2నుంచి ఇంగ్లండ్ భారత్ జట్లు సెమీఫైనల్‌కు చేరాయి. ఈనెల 23న జరిగే తొలతిసెమీఫైనల్‌లో గ్రూప్వన్ టాపర్ ఆస్ట్రేలియా, గ్రూప్2లో రెండోస్థానంలో నిలిచిన టీమిండియాతో తలపడనుండగా ఫిబ్రవరి 24న జరిగే రెండో సెమీస్‌లోగ్రూప్2 టాపర్ ఇంగ్లండ్ గ్రూప్వన్‌లో రెండోస్థానంలో నిలిచిన దక్షిణాఫ్రికాను ఢీకొట్టనుంది. ఈ రెండు మ్యాచ్‌ల్లో వజిఏతలు ఫిబ్రవరి 26న కేప్‌టౌన్‌లో జరిగే టైటిల్‌పోరులో అమీతుమీ తేల్చుకుంటారు. ఇదిలా ఉంటే ప్రస్తుత ప్రపంచకప్‌లో హాట్‌ఫేవరేట్లలో ఒకటైన టీమిండియా టోర్నీలో ఇప్పటివరకూ ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లో ఒకే ఒక్క ఓటమిని మూటగట్టుకుంది. ఫిబ్రవరి 18న ఇంగ్లండ్‌తోజరిగిన మ్యాచ్‌లో టీమిండియా 11పరుగుల తేడాతో ఓటమి పాలయింది. టోర్నీలో ఆడిన తొలిమ్యాచ్‌లో పాక్‌ను ఏడు వికెట్ల తేడాతో మట్టికరిపించిన భారత అమ్మాయిలు తర్వాత విండీస్ ఐర్లాండ్ జట్లను ఓడించాడు. మిగిలిన జట్ల విషయానికొస్తే సెమీస్‌లో భారత ప్రత్యర్థి ఆసీస్ టోర్నీలో ఇప్పటివరకూ ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లో విజయం సాధించగా గ్రూపవ2 టాపర్ ఇంగ్లండ్‌కూడా నాలుగు మ్యాచ్‌ల్లో గెలిచి అజేయ విజేతగా నిలుస్తోంది.

దక్షిణాఫ్రికా పరంగాచూస్తే సఫారీ టీమ్ టోర్నీలో ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లో రెండు విజయాలుసాధించి రెండు అపజయాలు నమోదుచేసింది. మహిళల టి20 ప్రపంచకప్‌చరిత్రనుపరిశీలిస్తే మెగా టోర్నీలో ప్రస్తుతం ఎనిమిదవ ఎడిషన్‌కొనసాగుతోంది. 2009లో జరిగిన తొలిఎడిషన్‌లో ఇంగ్లండ్ విజేతగా నిలిచింది. 2010, 2012, 2014, ఎడిషన్లలో ఆసీస్‌విజేతగానిలిచి హ్యాట్రిక్ సాధించింది. మధ్యలో 2016లో వెస్టిండీస్ జగజ్జేతగా నిలిచింది. తర్వాత 2018, 2020 ఎడిషన్లలో ఆసీస్ వరుసగా రెండుసార్లు ఛాంపియన్లగ నిలిచింది. ఈ వరల్డ్‌కప్‌లో విజయం సాధిస్తే ఆసీస్ డబుల్ హ్యాట్రిక్ నమోదుచేస్తుంది. 2020ఎడిషన్‌లో భారత్‌ఫైనల్‌కు చేరి ఆసీస్‌చేతిలో ఓటమి పాలయింది.



# పట్టాలెక్కుతున్న గంగూలీ బయోపిక్

**న్యూఢిల్లీ:** క్రికెట్ అభిమానులు ఎదురుచూస్తున్న టీమిండియా మాజీకెప్టెన్, బిసిసి మాజీ చీఫ్ సౌరబ్‌గంగూలీ బయోపిక్ తెరకెక్కుతోంది. బయోపిక్‌లో దాదాపాత్రలో బాలివుడ్ స్టార్ చాక్లెట్ బాయ్ రణ్‌బీర్‌కపూర్ నటించనున్నట్లు తెలుస్తోంది. గంగూలీకి అత్యంత సన్నిహితుడు ఒక వ్యక్తి ఈ సమాచారం రివీల్‌చేసినట్లుక్రికెట్ వర్గాల్లో టాక్ నడుస్తోంది. గతంలోనూ చాలా సందర్భాల్లో ఈప్రచారం జరిగినప్పటికీ గంగూలీ, రణ్‌బీర్‌లకు సంబంధించి ఎవ్వరూ నోరుమెదపలేదు. తాజాగా గంగూలీకి అతిదగ్గరగా ఉండే ఓ వ్యక్తి ఈ సమాచారం ధృవీకరించాడు. దాదా బయోపిక్‌కు సంబంధించి గతంలో ఇరువర్గాలు చాలాసార్లు సిట్టింగ్ వేసినా రణ్‌బీర్ డేట్స్‌కుదరక ఒప్పందం జరగలేదు. ప్రస్తుతం రణ్‌బీర్ డేట్స్ కుదరడంతో డీల్ ఓకే అయిందని, గంగూలీ గురించి లోతైన సమాచారం తెలిపేందుకు మరో ముఖ్యమైన వ్యక్తితో కలిసి రణ్‌బీర్‌త్వరలోనే కోల్‌కత్తాకువెళతాడని ఆయన మీడియాకు తెలిపాడు. దర్శకుడు ఎవరన్న అంశాన్ని నిరాకరించాడు. కోల్‌కత్తాపర్యటనలో రణ్‌బీర్, ఈడెన్ గార్డెన్స్‌మైదానం, క్యాబ్ ఆఫీస్‌తోపాటు గంగూలీ ఇంటిని కూడా సందర్శించనున్నట్లు సమాచారం. రణ్‌బీర్ మాత్రం తూఝూటీ మైమక్కర్ అనే చిత్రం విడుదలకోసం ఎదురుచూస్తున్నాడు. తన బయోపిక్‌లో నటించేందుకు హృతిక్‌రోషన్; సిద్ధార్థ మల్హోత్రాలను గంగూలీ గతంలో సంప్రదించినట్లు టాక్‌నడిచింది.

# సిఎస్కేకు బెన్‌స్టోక్స్ షాక్



**చెన్నై:** ఐపిఎల్ 2023లో చెన్నై సూపర్‌కింగ్స్‌కి ఇంగ్లండ్ స్టార్ ఆల్‌రౌండర్ షాకిచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. మార్చి 31నుంచి భారత్ వేదికగా ఐపిఎల్ 2023 మ్యాచ్‌లు ప్రారంబం అవుతుండ గా సిఎస్‌కె సూపర్‌కింగ్స్ టీమ్ టోర్నీ తొలిమ్యాచ్‌లోనే డిఫెండింగ్ ఛాంపియన్ గుజరాత్ టైటాన్స్‌తో అహ్మదాబాద్ వేదికగా ఢీ కొడుతోంది. ఐపిఎల్ 2022లో కనీసం ప్లే ఆఫ్స్‌కి కూడా చేరలేకపోయిన చెన్నై టీమ్ ఈ ఏడాది పట్టుదలతో బరిలోకి దిగబోతోంది. ఈమేరకు ఐపిఎల్ 2023 ఆటగాళ్ల వేలంలో సీనియర్లతోపాటు కుర్ర హిట్టర్లని కూడా టీమ్‌లోకి తీసుకుంది. ఐపిఎల్ 2023 వేలంలో రెండు కోట్ల కనీస ధరతో వేలంలోకి వచ్చిన బెన్‌స్టోక్స్ మిగిలిన ఫ్రాంచైజీలతోపోటీపడి మరీ 16.25 కోట్లకి చెన్నై సూపర్‌కింగ్స్ ఫ్రాంచైజీ కొనుగోలుచేసింది. చేతివేలి గాయం కారణంగా ఐపిఎల్ 2022 మొత్తానికి దూరంగా ఉండిపోయిన బెన్‌స్టోక్స్ చివరిగా ఐపిఎల్ 2021 సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ తరపున మ్యాచ్‌లు ఆడాడు. ఆ టోర్నీలోకూడా గాయం కారణంగా టోర్నీ మధ్యలోనే జట్టునుంచి తప్పుకున్నాడు. అయినప్పటికీ బెన్‌స్టోక్స్ బౌలింగ్, బ్యాటింగ్, పీల్డింగ్ సామర్థ్యాన్ని నమ్మిన చెన్నై సూపర్‌కింగ్స్‌వేలంలో పెద్ద మొత్తం ఆతనికోసం వెచ్చింది. ఇప్పటివరకూ 43 ఐపిఎల్ మ్యాచ్‌లాడిన బెన్‌స్టోక్స్ 902 పరుగులుచేసాడు. అలాగే 28 వికెట్లు తీసాడు. ఫీల్డింగ్‌లోనూ బెన్‌స్టోక్స్ మైదానంలో బెస్ట్ ఇస్తుంటాడు. ఓవరాల్‌గా టి20 కెరీర్‌లో 157 మ్యాచ్‌లాడిన స్టోక్స్ 3008 పరుగులు, 93 వికెట్లు తీసాడు. దాంతో బెన్‌స్టోక్స్ చేరికతో చెన్నై సూపర్‌ఇంగ్స్ టీమ్ మరింత సతమతూకంగా కనిపిస్తోంది. కానీ బెన్‌స్టోక్స్ మాత్రం ఐపిఎల్ 2023 సీజన్‌చివరి మ్యాచ్‌లను ఆడలేనంటూ కొత్తగా బాంబు పేల్చాడు. దానికి కారణం యాసెస్ సిరీస్ అని ఈ ఆల్‌రౌండర్ చెపుతున్నాడు. ఐపిఎల్‌షెడ్యూలు ఇప్పటికే బిసిసిఐ విడుదలచేసింది. మే 28 వరకూ మ్యాచ్‌లు జరుగుతాయి. ఫైనల్‌ముగిసిన నాలుగురోజులకే లార్డ్స్‌వేదికగా ఐర్లాండ్‌తో ఇంగ్లండ్ టీమ్ టెస్టుమ్యాచ్‌ని ఆడనుంది. ఈ మ్యాచ్‌లో ఆడటం ద్వారా ఇంగ్లండ్ ఆస్ట్రేలియా మధ్య జూన్ 16నుంచి ప్రారంభం కానున్న ప్రతిష్టాత్మక యాషెస్ టెస్టుసిరీస్‌కి ప్రిపేర్‌కావాలని బెన్‌స్టోక్స్ ఆశిస్తున్నాడు. దాంతో ఐపిఎల్ 2023 సీజన్ లాస్ట్ మ్యాచ్‌లకు దూరంగా ఉండాలని యోచిస్తున్నట్లు బెన్‌స్టోక్స్ వెల్లడించాడు. వాస్తవానికి యాషెస్ సిరీస్‌లో ఆడే చాలామంది ఇంగ్లండ్‌ప్లేయర్లు ఐపిఎల్ 2023లో ఆడుతున్నారు. అందులో జోఫ్రా ఆర్చర్, మార్క్‌వుడ్, హారిబ్రూక్, జానీ బెయిర్‌స్టో, జోరూట్ తదితరలున్నారు. బెన్‌స్టోక్స్‌ప్రతిపాదనకు చెన్నై సూపర్‌కింగ్ అంగీకరిస్తుందోలేదో చూడాలి.

## ఉమన్ ప్రీమియర్‌లీగ్‌కు టైటిల్ స్పాన్సర్ 'టాటాగ్రూప్'!

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ వుమన్‌ప్రీమియర్‌లీగ్‌కు కూడా టాటాగ్రూప్ టైటిల్‌స్పాన్సర్ హక్కుల్ని సాధించింది. ఐపిఎల్‌కు కూడా టైటిల్ స్పాన్సర్‌గా ఉంటున్న టాటాగ్రూపవ తాజాగా వుమన్‌ప్రీమియర్ లీగ్‌కు కూడా టైటిల్ స్పాన్సర్‌గా వ్యవహరిస్తోంది. బిసిసిఐ టాటా గ్రూప్‌మధ్య ఒప్పందంజరిగినట్లు తెలిసింది. ఈ స్పాన్సర్ హక్కుల విలువమాత్రం ఇంకా వెలుగులోకిరాలేదు. మార్చి 4 నుంచి మార్చి 26వరకూ డబ్ల్యుపిఎల్ 2023సీజన్ మ్యాచ్‌లు జరగనున్నాయి. టోర్నీలో మొత్తం ఐదు జట్లు పోటీ పడుతుండగా ఈమ్యాచ్‌లని వయాకామ్ 18 ప్రసారంచేస్తోంది. ఈమేరకు ఇప్పటికే బిసిసిఐ ఆ హక్కుల్ని అమ్మేసింది. టోర్నీలో పోటీపడే ఐదు ఫ్రాంచైజీలను టాప్ బిజినెసవ హౌస్‌కి అమ్మడంద్వారా బిసిసిఐ ఇప్పటికే 4670 కోట్లను ఆర్జించిన సంగతి తెలిసిందే. ఇటీవలే డబ్ల్యుపిఎల్ వేలంకూడా ముగిసింది.

## వైస్‌కెప్టెన్సీ రేసులో ముగ్గురు క్రికెటర్లు




**న్యూఢిల్లీ:** బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీ 2023లో ఆసీస్‌ను ఇండియా వెనక్కినెట్టింది. నాలుగు మ్యాచ్‌ల సిరీస్‌లో 2:0తో ఆధిక్యంలో ఉన్న జట్టులో వైస్‌కెప్టెన్‌గా కెఎల్‌రాహుల్ ఆటతీరు తీవ్ర నిరాశకు గురిచేస్తోంది. అశ్విన్ ఝడేజా షమీలు ఆకట్టుకున్నారు. సిరాజ్ తన ఛాన్స్ పూర్తిగా వినియోగించుకోలేదు. బ్యాటింగ్‌లో రాహుల్ ఫాం ఇపుడు పూర్తి కలవరానికి గురిచేస్తోంది. మొదటిరెండు మ్యాచ్‌లకు వైస్‌కెప్టెన్‌గా బిసిసిఐ ప్రకటించింది. ఆ తర్వాతమూడు నాలుగు టెస్ట్‌లు ఆడుతున్న టీమ్‌నుప్రకటించినపుడు రాహుల్‌ను వైస్‌గా పేర్కొనలేదు. ఆతనికి జట్టులోస్థానం ఇచ్చింది. సెలక్టర్లు ఇపుడు టెస్ట్‌క్రికెట్‌టీమ్‌కు కొత్త వైస్‌కోసం కసరత్తులుచేస్తున్నారు. ఇక హార్థిక్‌పాండ్యా చాలాకాలంగా టెస్ట్‌జట్టులో ప్లేస్‌లేదు. కాబట్టి ఆతనికి ఇచ్చే ఛాన్స్‌లేదు. మాజీ వైస్ అజింక్య రహనే ఫామ్‌లేమితో ఇబ్బందులు పడుతున్నాడు. రిషబ్‌పంత్ బెస్ట్ ఆప్షన్ అయినా ఆతడు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్నాడు. ఇక ఛతేశ్వర్‌పుజారా పేరు వినిపిస్తోంది. టెస్ట్‌ల్లో మంచి అనుభవం ఉంది. క్రీజులో ప్రశాంతంగా కనిపిస్తాడు. గత ఏడాది బంగ్లాలోజరిగిన ఐసిసి వరల్డ్‌టెస్ట్ ఛాంపియన్‌సిరీస్‌కి వైస్‌గా ప్రకటించింది కూడా. దేశవాళీ క్రికెట్‌లో సౌరాష్ట్ర కెప్టెన్‌గా ఉన్న జయదేవ్ ఉనద్కత్ మంచి ఫామ్ చూపించాడు. అయితే టీమ్‌లో ప్లేస్‌రావాలి. రవిచంద్రన్ అశ్విన్ అత్యంత తెలివైనవాడు, వ్యూహరచనలో దిట్టగా పేరుంది. ఇక జస్‌ప్రీత్‌బుమ్రా కూడా మ్యాచ్‌విన్నర్లలో ఒకడు. 2021/22లో ఆడే టెస్ట్‌సిరీస్‌లో మంచి ప్రదర్శనచేసాడు. ఐదో టెస్ట్‌మ్యాచ్‌కు బుమ్రా కెప్టెన్‌గా వ్యవహరించాడు. బిసిసిఐ ఆతడిని దక్షిణాఫ్రికాతోజరిగిన సిరీస్‌కు వైస్‌గా పేరొనంకది. బుమ్రా లీడర్‌షిప్ లక్షణాలు కొత్తగా సెలక్టర్లు గుర్తించారు. వైస్‌గా ఆతని పేరుకూడా పరిశీలనచేసే అవకాశం ఉంది.

# వాణిజ్యం

# 3.50 లక్షల కోట్లు ఇన్వెస్టర్ల సంపద ఆవిరి

## భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఫిబ్రవరి 22:** దేశీయ స్టాక్ మార్కెట్లలో బుధవారం భారీ నష్టాలు కనిపించాయి. ఉదయం నష్టాల్లో ప్రారంభమైన సూచీలు అదే ధోరణిని కొనసాగించడంతో ఇన్వెస్టర్లు లక్షల కోట్ల పెట్టుబడుల విలువను కోల్పోయారు. మార్కెట్లు పూర్తిగా బేర్ల చేతిలోకి జారుకున్నాయి. స్టాక్ మార్కెట్లు ముగిసే సమయానికి బెంచ్ మార్క్ సూచి సెన్సెక్స్ 927 పాయింట్లు క్షీణించింది. అదేవిధంగా నిఫ్టీ కూడా 272 పాయింట్ల మేర నష్టపోయింది. ఇదే క్రమంలో నిఫ్టీ బ్యాంకు 677 పాయింట్లు, నిఫ్టీ మిడ్‌క్యాప్ 345 పాయింట్ల మేర పతనమైంది. గత నాలుగు ట్రేడింగ్ సెషన్‌లో దేశీయ స్టాక్‌మార్కెట్ల సంపద దాదాపు రూ.7 లక్షల కోట్లు ఆవిరైంది. అయితే బుధవారం ఒక్కరోజు రూ.3.50 లక్షల కోట్లను ఇన్వెస్టర్లు కోల్పోయారు. మారకంలో రూపాయి విలువ రూ.82.85 వద్ద నిలిచింది. ఒక్క ఐటిసి 0.41 శాతం మాత్రమే లాభపడింది. బజాజ్ ఫైనాన్స్, ఎంఅండ్ఎం, బజాజ్ ఫిన్‌సర్వ్, రిలయన్స్, హెచ్‌డిఎఫ్‌సి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు,



విప్రో, ఐసిఐసిఐ బ్యాంకు, టాటా స్టీల్, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఎల్‌అండ్‌టి, ఎన్‌టిపిసి వంటి షేర్లు నష్టపోయాయి. అమెరికా మార్కెట్లు 2023లో అతిపెద్ద ఒక రోజు నష్టాలను మంగళవారం నమోదు చేశ్శాయి. ఫిబ్రవరిలో వ్యాపార కార్యకలాపాలు ఎనిమిది నెలల గరిష్టస్థాయికి చేరాయన్న గణాంకాల నేపథ్యంలో అక్కడి మార్కెట్లు భారీ నష్టాలను మూటగట్టుకున్నాయి. అదేవిధంగా ఆసియా-పసిఫిక్, ఐరోపా మార్కెట్లు కూడా అదే బాటలో పయనించాయి. సెన్సెక్స్ ఓ దశలో 950 పాయింట్లకుపైగా నష్టపోయింది. బజాజ్ జంట షేర్లు, రిలయన్స్, ఎస్‌బిఐ, టాటా మోటార్స్, విప్రో, ఎన్‌టిపిసి, ఏసియన్ పెయింట్స్, హెచ్‌యుఎల్ వంటి దిగ్గజ కంపెనీల షేర్లు దాదాపు 2శాతం మేర నష్టపోవడం సూచీలను కిందకు లాగాయి.

## టాప్ కంపెనీల జాబితా నుంచి అదానీ స్టాక్స్ ఔట్..

**ముంబై, ఫిబ్రవరి 22:** అంచెలంచెలుగా ఎదిగిన అదానీ గ్రూప్ ఒక్క నివేదికతో అగాధంలోకి జారుకుంటోంది. అదానీ సామ్రాజ్యం ఎదగడానికి యేళ్ల సమయం పట్టినప్పటికీ, కుప్పకూలటానికి మాత్రం రోజుల సమయం మాత్రమే పట్టిందని చెప్పుకోవాలి. తాజాగా పతనం విషయంలో అదానీ గ్రూప్ కంపెనీలు మరో చెత్త రికార్డును సృష్టించాయి. దీంతో ఇన్వెస్టర్లు ఆందోళన చెందుతున్నారు. తాజాగా అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీ టోటల్ గ్యాస్, అదానీ పవర్ షేర్లు అత్యంత విలువైన జాబితా నుంచి నిష్క్రమించాయి. దీంతో అదానీ గ్రూప్ మొత్తం మార్కెట్ క్యాప్ హెచ్‌డిఎఫ్‌సిబ్యాంకు మార్కెట్



విలువ కంటే తక్కువగా పడిపోయింది. దాదాపు 10 కంపెనీలు కలిగి ఉన్న గౌతమ్ అదానీ మార్కెట్ విలువ ఏకంగా ఒక్క బ్యాంకు కంటే తక్కువ స్థాయికి చేరుకుంది. 96,657 కోట్ల మార్కెట్ విలువతో అదానీ టోటల్ గ్యాస్ 49వ స్థానంలో నిలిచింది. అదానీ ట్రాన్స్ మిషన్ రూ.92,613.78 కోట్ల విలువతో 53వ స్థానానికి, అదానీ గ్రీన్ రూ.89,917.60 కోట్ల విలువతో 54వ స్థానంలో నిలిచింది రూ.1,78,798 కోట్ల మార్కెట్ విలువతో అదానీ ఎంటర్‌ప్రైజెస్ బిఎస్ఇలో 27వ అత్యంత విలువైన స్టాక్‌గా నిలిచింది. అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ రూ.1,26,001కోట్లతో 37వ స్థానంలో ఉంది. దీంతో మొత్తంగా అదానీ కంపెనీల పతనం వల్ల దాదాపు 62 శాతం మార్కెట్ విలువను కోల్పోయాయి. అదానీ కంపెనీల విషయంలో పారదర్శకంగా దర్యాప్తు జరిపి అసలు ఏం జరుగుతుందనే వాస్తవాలను దేశ ప్రజల ముందు ఉంచాలని రాజకీయ ఒత్తిళ్లు బిజెపి ప్రభుత్వంపై పెరుగుతున్న విషయం విదితమే. ఈ క్రమంలో స్పీడ్ పెంచిన మార్కెట్ రెగ్యులేటరీ సంస్థ సెబి తాజాగా అదానీ కంపెనీల రుణాలు, సెక్యూరిటీల రేటింగ్ వివరాలు అందించాలని కోరింది.

## కార్మిక శాఖకు విప్రో వ్యవహారం


**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:** ప్రముఖ ఐటి సంస్థ విప్రో ఇటీవల తీసుకున్న నిర్ణయంపై ఐటి ఉద్యోగుల సంఘం మండిపడింది. ఒక ప్రోగ్రామ్ కింద ఆన్‌బోర్డింగ్ కోసం ఎదురు చూస్తున్న ఫ్రెషర్స్‌కు జీతాల ఆఫర్‌లను దాదాపు 50శాతం తగ్గించే విప్రో చర్య అన్యాయం, అంగీకార యోగ్యం కాదని ఐటి ఉద్యోగ సంఘం నాసెంట్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎంప్లాయీస్ సెనెట్ పేర్కొంది. కంపెనీ తన నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని డిమాండ్ చేసింది. అంతేకాకుండా ఈ మేరకు విప్రోపై కార్మిక మంత్రిత్వ శాఖకు బుధవారం ఫిర్యాదు చేసింది. విప్రో ఫ్రెషర్ల జీతాన్ని అనైతికంగా తగ్గిస్తోంది. ఇది ఆఫర్ లెటర్ నిబంధనలను స్పష్టంగా ఉల్లంఘన అని ఫిర్యాదు చేసింది. దీన్ని ఆమోదిస్తే ఇతర కంపెనీలు కూడా దీనిని అనుసరిస్తాయనే ఆందోళన వ్యక్తం చేసింది. ఇది ఉద్యోగుల దోపిడీకి ఉద్యోగభద్రత లోపానికి దారి తీస్తుందని నైట్స్ ఫిర్యాదులో పేర్కొంది. కాగా విప్రో రూ.6.5 లక్షల ఆఫర్‌తో ఫ్రెషర్లను ఉద్యోగాల్లోకి తీసుకుంది. అయితే ప్రపంచ ఆర్థిక అనిశ్చితి, కాస్ట్ కటింగ్ లాంటి సాకులతో వార్షిక వేతనం సగానికి కోత విధించేందుకు నిర్ణయించింది. 3.5లక్షలకు పనిచేస్తారా అని ఇ-మెయిల్ ద్వారా వారిని కోరడం వివాదానికి దారి తీసింది. ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో తమ వ్యాపార అవసరాలకు తగినట్లుగా నియామకాల్లో సర్దుబాట్లు చేసుకుంటున్నట్లు ఆ మెయిల్‌లో విప్రోపేర్కొంది. ఈ ఆఫర్‌కు అంగీకరించి వెంటనే విధుల్లో చేరాలని ఆదేశించింది. అయితే దీనిపై ఐటి రంగ ఉద్యోగుల సంఘం నైట్స్ స్పందించింది. ఇది అన్యాయమని, ఆమోదించదగ్గ చర్య కాదంటూ తప్పుబట్టింది. ఆన్‌బోర్డ్ కోసం వేచి ఉన్న ఫ్రెషర్లకున్యాయం చేయాలని డిమాండ్ చేసింది. తన నిర్ణయాన్ని పునరాలోచించుకోవాలని, పరస్పర ప్రయోజనకరమైన పరిష్కారానికి యూనియన్‌తో అర్థవంతమైన చర్చలు జరపాలని డిమాండ్ చేసింది.




## హాట్‌కేక్‌ల్లా లాంబోర్గిని కార్ల సేల్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:** ఇటాలియన్ సూపర్ కార్-మేకర్ లాంబోర్గిని ఇండియాలో రికార్డు సేల్స్ నమోదు చేసింది. ప్రపంచ వ్యాప్తంగా ఖరీదైన కార్లను విక్రయిస్తున్న సంస్థ అద్భుతమైన వృద్ధిని సాధించింది. ఇండియాలో తమ టార్గెట్ రీచ్ అయిందని కంపెనీ ప్రకటించింది. 2023లో భారతదేశంలో 100 కార్లను విక్రయించాలనేది అసలు ప్లాన్. అయితే ఇంకా ఫిబ్రవరి కూడా పూర్తికాకుండానే వీటిలో 90 కార్లను ఇప్పటికే ఆర్డర్స్‌ను అల్ట్రాహై నెట్ వర్త వ్యక్తులు హాట్‌కేకులా కొనుగోలు చేస్తున్నారని లాంబోర్గిని ఆసియా-పసిఫిక్ డైరెక్టర్ ఫ్రాన్సిస్కో స్కార్డోని తెలిపారు. లాంబోర్గిని ఉరుస్ లగ్జరీ ఎస్‌యువి, అవెంటడోర్, హురాకాన్ వంటి లగ్జరీ కార్లను ఇండియాలో విక్రయిస్తోంది. భారతదేశంలో దాని అన్ని కార్ల ధరలు రూ.4 కోట్లకు పైమాటే. అయినప్పటికీ, సెలబ్రిటీలు, వ్యాపారవేత్తలు ఈ కార్లను ఎగరేసుకుపోవడం విశేషం. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న లాంబోర్గిని మార్కెట్‌లలో ఇండియా ఒకటి. వార్షిక ప్రాతిపదికన 30శాతం అమ్మకాలను సాధిస్తోంది. 2022లో దేశంలో 90 కార్లు విక్రయించగా, చైనాలో 1000 కార్లను విక్రయించింది. మహమ్మారి కరోనా తర్వాత డిమాండ్ లాంబోర్గిని ఉత్పత్తులకు ప్రపంచవ్యాప్తంగా విపరీతంగా పెరిగింది. గ్లోబల్ ట్రెండ్‌ల గురించి మాట్లాడుతూ 2023 యేడాదికి సంబంధించిన ఆర్డర్లు ముగిసాయి. 2024 ఆర్డర్లను తీసుకుంటున్నాం. రోజువారీ ఆర్డర్‌బుక్ ఇంత ఎక్కువగా ఉండడం ఆశ్చర్యంగా ఉందని స్కార్డోని సంతోషం వ్యక్తం చేశారు.

## రెండు వేల మంది మెకిన్సీ ఉద్యోగులకు షాక్




**వాషింగ్టన్, ఫిబ్రవరి 22:** కంపెనీలకు ఉద్యోగుల తొలగింపు ప్రణాళికను అందించే ప్రముఖ కన్సల్టెన్సీ సంస్థ మెకిన్సీ అండ్ కంపెనీ కూడా స్వయంగా తమ సిబ్బందిని తగ్గించుకునే యోచనలో ఉంది. దాదాపు 2వేల మందిని తొలగించేందుకు ప్లాన్ సిద్ధం చేస్తున్నట్లు కంపెనీ వర్గాలు తెలిపాయి. తమ క్లయింట్లతో నేరుగా సంబంధం ఉండని సహాయక సిబ్బందిని తొలగించే యోచరలో మెకిన్సీ ఉందని ఈ వ్యవహారంతో సంబం ధం ఉన్న ఉన్నతోద్యోగులు తెలిపారు. గత దశాబ్దకాలంలో కంపెనీలో ఉద్యోగుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఆర్థికంగా అనిశ్చితి కొనసాగుతున్న నేపథ్యంలో సిబ్బందిని పునర్వ్యవస్థీకరించాలని యోచిస్తోంది. వచ్చే 2-3 వారాల్లో తొలగింపుల ప్రణాళికను అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. 2012లో మెకిన్సీలో 17వేల మంది ఉద్యోగులు ఉండే వారు. ఐదేళ్ల క్రితం నాటికి ఆ సంఖ్య 28వేలకు చేరింది. ఇప్పుడు అది 45వేలుగా ఉన్నట్లు కంపెనీ వర్గాలు తెలిపాయి. అయితే క్లయింట్లతో నేరుగా పనిచేసే నిపుణుల నియామక ప్రక్రియ మాత్రం ఆగబోదని కంపెనీలోని ఓ ఉన్నతోద్యోగి తెలిపారు. 2021లో కంపెనీ ఆదాయం 15 బిలియన్ డాలర్లుగా నమోదైంది. 2022 ఫలితాలు ఇంకా ప్రకటించాల్సి ఉంది. ఫైనాన్స్ నుంచి టెక్నాలజీ, రిటైల్ వరకు అన్ని రంగాల్లోని కంపెనీలు ఉద్యోగుల సంఖ్యను క్రమంగా తగ్గించుకుంటున్నాయి. ఆర్థిక మాంద్యం భయాల నేపథ్యంలో వ్యయ నియంత్రణలో భాగంగా ఈ చర్యలు చేపడుతున్నాయి. అయితే టెక్ రంగంలో తొలగింపులు అత్యధికంగా ఉన్నాయి.

## అదానీ రుణాలపై సెబి కన్ను


### ఒక్కరోజే ఇన్వెస్టర్లకు మరో 51వేల కోట్ల షాక్

**ముంబై, ఫిబ్రవరి 22:** సెబి అదానీ సంస్థల రుణాల రేటింగ్‌లపై సమాచారాన్ని కోరిందన్న ఎకనామిక్ టైమ్స్ నివేదించిన నేపథ్యంలో ఇన్వెస్టర్ల సెంటిమెంట్ దెబ్బతింది. తీవ్ర అమ్మకాల్లో ఇన్వెస్టర్లు సంపద ఏకంగా రూ.51వేల కోట్లు నష్టపోయారు. బుధవారం నాటి నష్టాలమార్కెట్లో అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేరు 9.55శాతం క్షీణించగా, అదానీపోర్ట్స్ షేరు 4.66 శాతం కుప్పకూలాయి. దాని గ్రీన్, అదానీ పవర్, అదానీ ట్రాన్స్‌మిషన్ వంటి షేర్లు ఒక్కొక్కటి 5శాతం పడిపోయాయి. రెండువారాల్లో అత్యంత దారుణ పతనాన్ని బుధవారం చవిచూశాయి. అదానీ గ్రూప్ సంస్థలు మ్యూచువల్ ఫండ్స్‌కు ముందస్తు చెల్లింపులు చేస్తున్నప్పటికీ స్టాక్ పతనం కొనసాగుతోంది. గత రెండు రోజులుగా కమర్షియల్ పేపర్‌లకు సంబంధించిన ఫిబ్రవరి బకాయిల కోసం ఎస్‌బిఐఎంఎఫ్, హెచ్‌డిఎఫ్‌సి ఎంఎఫ్ అండ్ ఎబిఎస్ఎల్ ఎంఎఫ్‌లకు ముందస్తు చెల్లింపులు జరిగాయి. ఇది మార్చి బకాయిలకు ముందస్తు చెల్లింపును కూడా ప్రకటించింది. అదానీ ట్రాన్స్‌మిషన్, అదానీ గ్రీన్ ఎనర్జీ బాండ్ హోల్డర్‌లకు కొన్ని వారాల్లో రుణ రీఫైనాన్సింగ్ ప్లాన్‌లను ప్రకటిస్తామని అదానీ ప్రకటించింది. పలు అదానీ కంపెనీల స్టాక్ ధరలు భారీగా పతనం కావడం వల్ల లిక్విడిటీ పొజిషన్లు, రుణాలు తీసుకున్న కంపెనీల రుణ చెల్లింపు సామర్థ్యంపై ఏమైనా ప్రభావం ఉంటుందా లేదా అని నిర్ధారించడానికి సెబి ప్రయత్నిస్తోంది.



## ఏసీ కంపెనీలకు సమ్మర్ బూస్ట్

**ముంబై, ఫిబ్రవరి 22:** రూమ్ ఎయిర్ కండీషనర్ల మార్కెట్ వేడెక్కింది. వేసవి ముందే రావడం ఇందుకు కారణం. భానుడి ప్రతాపంతో కస్టమర్లు ఏసీలు, రిఫ్రిజిరేటర్ల కోసం ఎలక్ట్రానిక్స్ షాపులకు క్యూ కడుతున్నారు. ఒకప్పుడు లగ్జరీగా భావించిన ఈ ఉపకరణాలు ఇప్పుడు తప్పనిసరి జాబితాలోకి వచ్చి చేరాయని కంపెనీలు అంటున్నాయి. అధిక ఉష్ణోగ్రత కారణంగా 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఏసీలు, రిఫ్రిజిరేటర్ల విపణి కొత్త రికార్డులు నమోదు చేయడం ఖాయమని తయారీ సంస్థలు ధీమాగా ఉన్నాయి. దేశంలో రూమ్ ఏసి మార్కెట్ విస్తృత 5-7 శాతం మాత్రమే. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 80లక్షల యూనిట్లు అమ్ముడవుతాయన్న అంచనాలు ఉన్నాయి. 2023 -24లో పరిశ్రమ ఏకంగా ఒక కోటి యూనిట్ల మార్కును చేరుకుంటుందని బ్లూ స్టార్ చెబుతోంది. ఇదే జరిగితే భారత రూమ్ ఏసీ మార్కెట్ ఆల్‌టైమ్ హై రికార్డులు నమోదు చేసినట్లు అవుతుంది. 2029 నాటికి పరిశ్రమ 4 కోట్ల యూనిట్ల ను తాకుతుందని డైకిన్ వెల్లడించింది.



గతేడాదితో పోలిస్తే కంపెనీలు ఈ సీజన్‌లో విక్రేతల వద్ద 25శాతం అధికంగా సరుకు నిల్వ చేశాయి. అంతేకాకుండా తయారీ సామర్థ్యమూ అమ్మకాల తగ్గట్టుగా పెంచుకున్నాయి. భారీగా డిమాండ్ ఉంటుందన్న అంచనాల నేపథ్యంలో ప్రకటనల బడ్జెట్లనూ అధికం చేశాయని తెలి పారు. కంపెనీలు ఈ సీజన్‌లో భారీ అంచనాలతో రెడీ అవుతున్నాయి. 2023 శ్రేణి మోడళ్లతో కస్టమర్లను ఆకట్టుకోవడానికి కసరత్తు చేస్తున్నాయి. బ్లూ స్టార్ ఏకంగా 75 మోడళ్లను రంగంలోకి దింపింది. రూమ్ ఏసీ రంగంలో విలువ పరంగా కంపెనీకి ప్రస్తుతం 13.5 శాతం వాటా ఉంది. 2025 మార్చి నాటికి దీనిని 15 శాతానికి చేర్చాలని లక్ష్యంగా చేసుకుంది. శామ్‌సంగ్ ఈ సీజన్ కోసం విండ్ ఫ్రీ సిరీస్‌తో పాటు మరో 38 మోడళ్లను ప్రవేశపెట్టింది. ఈ యేడాది వేసవి తీవ్రంగా, మరింత ఎక్కువ కాలం ఉంటుంది. ఈ నేపథ్యంలో ఏసీ మార్కెట్ బలమైన డిమాండ్‌తో 30శాతం వృద్ధి చెందవచ్చని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.